

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 127 పేజీలు: 12 వెల: 8.00



మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కన్నుమూత 3లో

మహారాష్ట్రలో ప్రజాస్వామ్య రిగ్గింగ్: రాహుల్ 5లో


## ఆర్టీసికి మరో 600 విద్యుత్ బస్సులు!



**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎస్ఆర్టీసీ మరో 600 విద్యుత్తు బస్సులు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. వీటిని వివిధ నగరాల పరిధిలో, వాటి చుట్టుపక్కల ప్రాంతాలకు నడపాలని చూస్తోంది. 2 నెలల్లో బస్సులు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలను ఆర్టీసీ సిద్ధం చేసింది. ప్రధానమంత్రి ఈ బస్ సేవా పథకం కింద కేంద్రం దేశవ్యాప్తంగా 14 వేల విద్యుత్తు బస్సులను వివిధ రాష్ట్రాల ఆర్టీసీలకు కేటాయిస్తోంది. ఇప్పటికే ఏపీలోని 11 నగరాలకు 750 బస్సులు కేటాయించింది. ఆర్టీసీ అదనంగా కేంద్రాన్ని కోరుతున్న వాటిలో 15 ఏళ్లు దాటినవి తుక్కుగా మార్చివేస్తే వాటి బదులు 300, కొత్తగా మరో 300 బస్సులు ఉన్నాయి. ఇక వీటిలో అమరావతికి కేటాయించిన బస్సులను మంగళగిరి డిపోకు, విజయవాడ, విద్యాధరపురం, తిరుపతివి మంగళం డిపోలకు అందిస్తారు. విశాఖ విద్యుత్తు బస్సులు గాజువాక డిపోతోపాటు కొత్తగా ఏర్పాటుచేసే సింహపురి డిపోకు ఇవ్వనున్నారు. ఇందుకు సింహాచలం నుంచి వేపగుంట వెళ్లే మార్గంలో సింహపురి కాలనీ వద్ద 4ఎకరాల స్థలంలో డిపో నిర్మించనున్నారు. డిపోల్లో విద్యుత్ బస్సుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. హెచ్‌టీ లైన్ కోసం విద్యుత్తుశాఖకు ఆర్టీసీ అధికారులు దరఖాస్తు చేశారు. విద్యుత్తు లైన్ ఖర్చంతా కేంద్రమే భరించనుంది. ఇప్పటికే కేటాయించిన బస్సుల్లో విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు నగరాల్లో వంద చొప్పున, అమరావతి, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, రాజమహేంద్రవరం, కాకినాడల్లో 50 చొప్పున నడపనున్నారు. వీటిని పుణెకు చెందిన పినాకిల్ మొబిలిటీ సొల్యూషన్ సంస్థ గ్రాస్ కాస్ట్‌కాంట్రాక్ట్ (జీసీసీ) విధానంలో నడపనుంది. మొత్తం 750 బస్సులు ఉండగా 9మీటర్ల పొడవు ఉండేవి 124 >>2

# 'వన్‌టైమ్ ఎమ్మెల్యేలు' కావొద్దు

## ప్రతి 6నెలలకోసారి ఎంపిలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు

### పని చేస్తే ప్రోత్సహిస్తా, లేకుంటే వదులుకుంటా

### 14లోపునే 'తల్లికి వందనం'

### త్వరలో ప్రతి ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు

### టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలం లో స్పష్టమైన మార్పు చూపించినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మంత్రులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటామన్నారు. మొదటిసారి గెలిచిన ఎంఎల్‌ఏలు మరింత భాధ్యతగా పనిచేయాలని, ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఓ ప్రజాప్రతినిధి ఒక్కసారికే ఎంఎల్‌ఏలుగా కనుమరుగు కాకూడదనే నా ఆలోచన అని ప్రజలు అన్నీ గమనిస్తారని జాగ్రత్తగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎంఎల్‌ఏల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తాం, తప్పు చేస్తే దూరం పెడతా త్వరలోనే ఒక్కో ఎంఎల్‌ఏతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా, ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెలలోనే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తామని చంద్రబాబు తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజక వర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదేరోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్ళలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.

ఈ నెల 12 లేదా 14వ తేదీలోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 5లక్షల కోట్ల పెట్టుబడులకు పాలనా అనుమతులు ఇచ్చామని, తద్వారా 4.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరినదిపై కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టునూ తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించలేదని చంద్రబాబు గుర్తు చేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధానంపై కొందరు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ యోగా డే నిర్వహణలో పార్టీ శ్రేణులు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పని చేయాలని, ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని >>2

## స్కూళ్లకు ల్యాబ్ పరికరాలు, ఆట వస్తువులు

### మంత్రి లోకేష్



**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక, విజ్ఞాన అంశాలపై విద్యార్థులకు అవగాహన పెరగాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు, ఆట వస్తువులను అందిస్తామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో సమగ్ర శిక్షా అభియాన్ తరఫున వాటిని ప్రదర్శించారు. మంత్రి నారా లోకేష్ పరిశీలించారు వీటి పరిశీలించారు. రాష్ట్రం లోని 222 పిఎంశ్రీ పాఠశాలలకు స్టెమ్ ల్యాబ్ కిట్లు అందించనున్నారు. ఒక్కో స్టెమ్ ల్యాబ్ కిట్‌లో 335 వస్తువులు ఉండనున్నాయి. రీసెర్చ్, కాన్సెప్ట్ ఓరియంటెడ్‌గా వీటిని రూపొందించారు. విద్యార్థులకు సైన్సు, టెక్నాలజీ, గణితం అంశాల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, నైపుణ్యాల >>2

# బందరుకు ఇక పూర్వ వైభవం

### నవాబుల కాలం నుంచి వెలుగొందిన గడ్డ ఇది

### టూరిజం అభివృద్ధికి మరిన్ని చర్యలు

### మసులా బీచ్ ఉత్సవాలలో మంత్రి కొల్లు రవీంద్ర



శనివార మసులా బీచ్ ఫెస్టివల్‌లో సాంస్కృతిక వేదికపై నుంచి ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ నవాబుల కాలం నుంచి కొన్ని శతాబ్దాలుగా వెలుగొందినటువంటి గడ్డ ఈ బందరు గడ్డ, ఇక్కడ పుట్టడం మనందరి అదృష్టం అని అందుకు ఒకసారి గట్టిగా భగవంతుడికి ధన్యవాదాలు తెలియజేద్దామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మసులా బీచ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ రోజు ఒకమంచి ఆలోచనతో మన ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేవిధంగా యువనాయకులు నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి టూరిజం రంగంను ప్రమోట్ చేస్తున్నారన్నారు. అతి తక్కువ ఖర్చుతో అతి ఎక్కువ ఉద్యోగావకాశాలు ఈ రంగంలో సృష్టించ వచ్చన్నారు. అధిక జీడీపీని కూడా పెంచుకునే రంగం టూరిజమన్నారు. ఇవాళ ప్రపంచంలో కొన్ని దేశాలు టూరిజం మీద బతుకుతున్నాయి అంటే మనం టూరిజం రంగాన్ని చాలా నిర్లక్ష్యం చేసుకున్నామని, దానికోసమే మసులా ఫెస్ట్-2025ని మూడో రోజు చేసుకుంటున్నామన్నారు. ఈ ఉత్సవాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ నటించిన హిస్టారికల్ సినిమాకి డైరెక్ట్ చేసి మన ముందుకు వచ్చినటువంటి జ్యోతి కృష్ణకి హృదయపూర్వక అభినందనలు తెలియజేద్దామన్నారు. ఆ సినిమాలో నటించిన హీరోయిన్ నిధి అగర్వాల్‌కు అభినందనలు తెలియజేద్దామన్నారు. అదేవిధంగా జబర్దస్త్ టీమ్ బుల్లెట్ భాస్కర్ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రదర్శనలు ఇవ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. నేను 2014లో మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు ఈ బీచ్ 10కోట్లతో అభివృద్ధి చేసామన్నారు. కానీ తర్వాత గవర్నమెంట్ మారిపోవడం మళ్లీ ఈ బీచ్‌ను మూసేశారన్నారు. ముఖ్యమంత్రి ఆశీర్వచనంతో రాజధాని అమరావతిలో నిర్మించే ఐకానిక్ టవర్ ఫ్లాగ్‌ను మనం మచిలీపట్నంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇండియన్ ఫ్లాగ్‌ని 100 ఫీట్ హైట్‌లో ఫస్ట్ టైం మన మచిలీపట్నంలో నిర్మించుకున్నామన్నారు. కృష్ణాజిల్లాలో మనం మచిలీపట్నం నేషనల్ కాలేజీలో గాంధీకి మొదటిసారి ఇండియన్ ఫ్లాగ్‌ను అందించిన వ్యక్తి పింగళి వెంకయ మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనం గర్వించదగ్గ విషయమన్నారు. నేషనల్ బీచ్ కబడ్డీకి 29 రాష్ట్రాల నుంచి మసులా ఫెస్ట్ కువచ్చారన్నారు. 20 రాష్ట్రాల నుంచి సీ కయాకింగ్ పోటీలకు మహిళల, పురుషులకు చెందిన టీమ్స్ వచ్చాయి. విజయవాడ మొత్తం బందరుకు కదిలి వచ్చినట్లు ఉందన్నారు. హరిహార వీర మల్లు ఒక మల్ల యోధుడు కథ అని ఆయన ఇక్కడే మనరాష్ట్రంలో, మన ప్రాంతంలోనే తిరిగారనే కథ ఉందన్నారు. అలాంటి నేపథ్యం కలిగిన సినిమాను విజయవంతం చేద్దామన్నారు. పోర్టు కోసం 100రోజులు దీక్ష చేసి, >>2



శనివారం కేరళలో కంపెనీ ప్రతినిధులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సవిత

# పెట్టుబడులకు ఏపి అనుకూలం

### త్వరలో రాష్ట్రానికి కేరళ కిటెక్స్ గార్మెంట్స్

### 10 నెలల్లో రూ.9.70 లక్షలకోట్ల పెట్టుబడులు

### రాక: మంత్రి సవిత వెల్లడి

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** టెక్స్‌టైల్స్ రంగంలో ప్రపంచ శ్రేణి దిగ్గజ కంపెనీ కిటెక్స్ గార్మెంట్స్ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ యాజమాన్యం భేటీ కానుందని వెల్లడించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సవిత శనివారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న దుస్తులను పరిశీలించి, ఉద్యోగులతోనూ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిటెక్ గార్మెంట్స్ చైర్మన్ సాబు జాకబ్‌తో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గంగా మారిందన్నారు. కేవలం పదినెలల కాలంలో రూ.9.70 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఏపీకి తరలొచ్చాయన్నారు. పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలిస్తోందన్నారు. >>2

## 10వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

### సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన "ఎక్స్"లో పోస్టు చేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ సంస్థ మద్దతుతో నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. తద్వారా వారిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు ఏపీ నుండి 500 ఏఐ స్టార్టప్‌లు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యం నుండి పరిశోధన, ఆవిష్కరణ వరకు ఏపీ పునాది వేస్తోందని చంద్రబాబు వివరించారు. ప్రతిరంగంలోను >>2

## ఎన్‌కౌంటర్: మరో 5గురు మావోయిస్టుల హతం

### మృతుల్లో ఇద్దరు మహిళలు

**చర్ల, జూన్ 7, ప్రభాతవార్త:** ఆపరేషన్ నేషనల్ అటవిప్రాంతంలో మూడురోజులు జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ లో గురు, శుక్రవారంలో కేంద్రకమిటి సభ్యుడు సుధాకర్ రాష్ట్ర కమిటి సభ్యుడు భాస్కర్ లు మృతిచెందగా తాజా శనివారం ఐదుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు చత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. మృతిచెందిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారని తెలిపారు. మృతుల గుర్తింపు పక్రియ కొనసాగుతుందని. నేషనల్ పార్క్ ఏరియాలో సెర్చ్ ఆపరేషన్‌ను మరింత ఉధృతం చేసామన్నారు. దట్టమైన అటవి ప్రాంతం కావడంతో భద్రతా బలగాలకు కొంత సవాల్‌గా మారిందని కొందరు విషపూరిత క్రిమీకిటకాలు పాముకాటుకు గురైయ్యారని అనారోగ్య సమస్యలతో కొంత ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం వారందరూ అరోగ్య పరిస్థితి మెరుగుపడిందని చత్తస్ ఘడ్ పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

ఆపరేషన్ కగార్ అంతిమ దశకు చేరిందా అంటే అవుననే సమాదానం వస్తుంది కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాల నుండి ఇప్పటికే బస్తర్ ప్రాంతాన్ని మావోయిస్టు రహిత జిల్లా ప్రకటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శనివారం ఆపరేషన్ పర్య వేక్షిస్తున్న అధికారులను అభినందించారు. ఇప్పటికే కర్రిగుట్టలు మాఢ్ ఏరియాలలో మావోల ఉనికి లేకుండా చేసిన భద్రతా బలగాలు ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియాలోని దట్టమైన అటవి ప్రాంతంలోకి మావోయిస్టు అగ్రనేతలు తలదాచుకున్నట్లు నిఘా వర్గాల సమాచారం మేరకు ఆపరేషన్ నేషనల్ పార్క్‌ను >>2

# 'శాతవాహన' కూల్చివేత ఉద్రిక్తం

### స్థల యాజమాన్య వివాదం

### యువత,విద్యార్థి సంఘాల ఆందోళన

### నిరసనకు వామపక్ష పార్టీల మద్దతు



కళాశాల గేటు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్త బ్యూరో:** స్థానిక శాతవాహన కళాశాల భవనాలు కూల్చివేత వివాదం, విజయవాడ నగరంలో శనివారం తీవ్ర ఉద్రికత్తకు దారి తీసింది. ఈ కళాశాల శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి సొసైటీ ఆధ్వర్యంలో గత 55 ఏళ్ల క్రితం స్థాపితమైంది. ఈ కళాశాల స్థలానికి సంబంధించి యాజమాన్య వివాదం అనేక ఏళ్లుగా ఇరువార్గల మధ్య కొనసాగుతూ వస్తోంది. స్వయంగా తమకు తాము కళాశాల కమిటీలుగా ప్రకటించుకున్న ఇరు వర్గాల మధ్య, గత కొంత కాలంగా అన్నీ దశలు దాటి సుప్రీం కోర్టు పరిధి వరకూ కొనసాగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీనివాస్‌ను ఇటీవల కొందరు కిడ్నాప్ చేశారు. ఆ వివాదం సద్దుమణగ ముందే కళాశాల స్థలం తమదిగా పేర్కొంటూ, ఇతరుల ప్రవేశాన్ని నిషేధించే బోర్డును ఒక కమిటీకి చెందిన కొందరు కళాశాల మెయిన్ గేట్‌కు తగిలించారు. ఈ చర్య >>2

## 6వేలకు చేరువలో కరోనా కేసులు

### వివిధ రాష్ట్రాల్లో మృతులు- 59



**న్యూఢిల్లీ, జూన్ 7:** దేశంలో కరోనా కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. శనివారం ఉదయానికి దేశంలో మొత్తం 5755 కేసులు నమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఒక్కరోజులోనే 391 కేసులుపెరిగాయి. అలాగే ఒక్కరోజులోనే నలుగురు మృతిచెందారు. మొత్తం మరణాలు 59గా నమోదయ్యాయి. ప్రస్తుతం ఆందోళన అవసరం లేదని, వైరస్ సోకినట్లు అనుమానం వచ్చినవెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తం చేసింది. దేశంలో రాష్ట్రాలవారీగా కేసులను చూస్తే కేరళలో అత్యధికంగా ఉన్నాయి. మొత్తం 1806 మందికి వైరస్‌సోకినట్లు తేలింది. ఆ తర్వాత స్థానంలో గుజరాత్717 కేసులు నమోదయ్యాయి.

## 143 ఎకరాల్లో 'గూగుల్'

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి ప్రపంచ దిగ్గజసంస్థ గూగుల్ రానుంది. రాష్ట్రప్రభుత్వంతో ఉన్నతస్థాయిలో గూగుల్ ప్రతినిధులు చర్చిస్తున్నారు. ఇందుకుగాను అనంతవరం, నెక్కల్లు మధ్య సమీపంలోని ఈ8 రోడ్డు పక్కన సర్వేనంబర్లు 10, 12, 13, 15, 16లో సుమారు 143ఎకరాల భూమి ఉంది. దాన్ని గూగుల్‌కు కేటాయించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. గూగుల్‌సంస్థ ప్రారంభించబోయే ప్రతిష్ఠాత్మకప్రాజెక్టుకు అమరావతిలో అంకురార్పణ చేయనున్నారని తెలిసింది. ఆ సంస్థ ప్రతినిధులు, సీఆర్డీఏ అధికారులతో కలసి రోజున నెక్కల్లులో స్థలంపరిశీలించారు. ఇక్కడికి సమీపంలో విమానాశ్రయం, రైల్వేస్టేషన్ కూడా రానుండడంతో సంస్థ ప్రతినిధులు స్థలంపై ఆసక్తిచూపినట్లు కథనం. గూగుల్ సంస్థను ఇక్కడ నెల కొల్పితే పారిశ్రామికంగా ఈప్రాంతంఅభివృద్ధిచెందుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మళ్లీ పెరిగిన ఎండలు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** అంచనాలకు భిన్నంగా ఏపీలో వాతావరణ పరిస్థితులున్నాయి. శనివారం రాష్ట్రమంతటా ఉక్కపోతతో కూడిన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో గరిష్ఠంగా 42 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు నమోదయినట్లు ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో ఎండల తీవ్రత ఇంకా అధికంగానే ఉంది. జంగమహేశ్వరపురంలో అత్యధికంగా 41, కావలిలో 40.6, నెల్లూరు 40.4, బాపట్లలో 40డిగ్రీల ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి.

ఉత్తర కోస్తాలో అక్కడక్కడ శుక్రవారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షాలు కురిసాయి.



నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న అధికారులను శనివారం అభినందిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# పేదరికం తగ్గుతోంది

## పదేళ్లలో 27.1శాతం నుంచి 5.3కు తగ్గుదల

## 26.9 కోట్లమందికి పేదరికం నుంచి విముక్తి

## ప్రపంచ బ్యాంకు నివేదిక

**న్యూఢిల్లీ, జూన్ 7:** భారత్‌లో గడచిన దశాబ్దకాలంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచ బ్యాంకు విశ్లేషించింది. 2011-12 సంవత్సరంలో 27.1శాతం ఉన్న పేదరికం 2022-23 సంవత్సరాంతానికిగాను 5.3శాతానికి తగ్గిందని బ్యాంకు వెల్లడించింది. సుమారు 75.24 మిలియన్ల మందిప్రజలు దుర్భరదారిద్రంలోఉన్నట్లు తేల్చింది. అదే దశాబ్దం క్రితం గణాంకాలనుచూస్తే ఆనాడు 344.47 మిలియన్ల జనాభా కడు పేదరికంలో జీవించినట్లు నివేదికలు వెల్లడించింది. దీన్నిబట్టిచూస్తే మొత్తం 26.9 కోట్లమంది ప్రజలు పేదరికంనుంచి విముక్తిపొందినట్లు తేలింది. 11 ఏళ్లలోనే భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిందని ప్రపంచ బ్యాంకు ఈసందర్భంగా వెల్లడించింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు 2011-12 మధ్యకాలంలో దేశంలోని మొత్తం నిరుపేదల్లో 65శాతం మంది ఈరాష్ట్రాల్లోనే ఉన్నట్లు తేల్చింది. ఈ దశాబ్దకాలంలో 344.47 మిలియన్లనుంచి కేవలం 75.24 మిలియన్లకు తగ్గారని, దీన్నిబట్టిచూస్తే పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంకు ప్రకటించడం భారత్‌కు శుభసూచకం. రోజుకు 3 డాలర్ల దినసరి వేతనం వస్తున్నట్లయితే గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర విముక్తికి ఆస్కారం ఉంటుందని తేల్చింది. 2017 ధరలప్రకారంచూస్తే రోజుకు 2.15 డాలర్ల వ్యయం అవసరం అవుతోంది. దుర్భరదారిద్ర్యంలో ఉన్న ప్రజానీకం జనాభాలో 2.3వాతం వరకూ ఉన్నట్లు తేలింది. అదే దశాబ్దం క్రితంచూస్తే 16.2శాతం వరకూ ఉన్నట్లు ప్రపంచబ్యాంకు చూపించింది. ఇక మల్టీడైమన్షనల్ పావర్టీ సూచీని బట్టిచూస్తే 2005-06లో 53.8శాతం ఉన్న పేదరికం 2019-21 నాటికల్లా 16.4శాతానికి దిగివచ్చిందని, రానురాను 2022-23నాటికి 15.5శాతంగా వచ్చిందన్నారు. బిజెపి ఆధ్వర్యంలోనిఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో 11ఏళ్ల పాలన పూర్తిచేసుకుంది. ఈ పదకొండేళ్ల కాలంలోనే పేదరికాన్ని గణనీయంగా తగ్గించేందుకు కృషిచేసింది. పిఎం ఆవాస్‌యోజన, పిఎం ఉజ్వల యోజన,జన్‌ధన్‌యోజన, ఆయుష్మాన్‌భారత్ వంటిపథకాలు గ్రామీణ భారతావనికి ఎంతోమేలు చేసినట్లు తెలుస్తోంది. నేరుగా లబ్దిబదిలీ (డిబిటి) ద్వారా నేరుగా ప్రభుత్వప్రయోజనాలు లబ్దిదారుల ఖాతాల్లోనే జమ అవుతున్నట్లు తేలింది. వీటన్నింటి దృష్ట్యానే 25 కోట్లమంది ఇప్పటికే పేదరికంనుంచి విముక్తిగా ఈసంఖ్య మరింతగాపెరుగుతుండటం శుభపరిణామం అని ఎన్డీయే నేతలు చెపుతున్నారు.

# భవిష్యత్ 'గ్రీన్ పవర్ దే'

## 2030 నాటికి 20,000 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యం

## ఇప్పటికే లక్షకోట్ల పెట్టుబడికి ఎంఒయులు

## కర్నూలులో పిన్నాపురం గ్రామాన్ని సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** భవిష్యత్తు అంతా గ్రీన్ పవర్ దే, ఆ మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యరంగంగా గుర్తించి, ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామంలో గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఏపీలోని కర్నూలు జిల్లాలో నిర్మితమవుతోన్న పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిలా నిలిచిందని, దీనికి ఏపీని అభినందిస్తున్నానని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి సంబంధించి లక్ష కోట్ల రూపాయలు విలువైన ఎంఒయు లు జరిగాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2025 న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది, 2029-30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో 2000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు వీడియో గాని దృష్టిలో పెట్టుకొని వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలను అన్వేషిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిగులు విద్యుత్ దిశగా ముందుకు పోతుందని తెలిపారు. ఈ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అవసరం, ఉత్పత్తి పెరగాలంటే విద్యుత్తు సరఫరా పుష్కలంగా ఉండాలి, ఉత్పత్తులు పెరిగితే ఉపాధితో పాటు రాష్ట్ర జీడీపీ పెరుగుతుంది ఇదంతా ఒక చక్రంలా తిరుగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది కేవలం బొగ్గు ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఖర్చు పెరగడంతో పాటు, కాలుష్యం పెరిగి వాతావరణ సవాతుల్యం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని దేశాలు సోలార్‌తో పాటు విండ్, థర్మల్, అప్పుడు స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్, హైడ్రోజన్ పవర్ వంటి మార్గాల ద్వారా విద్యుత్పత్తిని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నాయని తెలిపారు. పగలు సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టోరేజీ చేసుకొని, రాత్రివేళ పంపుడు స్టోరేజ్ ద్వారా పీక్ అవర్స్ లో విద్యుత్తు ఉత్పత్తి చేయడం విదేశాలకు సరఫరా చేస్తున్న గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును కంపెనీ యాజమాన్యం ఆహ్వానం మేరకు గ్రీన్ పవర్ ఉత్పత్తి పరిశీలనకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామానికి వచ్చినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రీన్ కో పవర్ కంపెనీ అనుకున్న సమయానికి విద్యుత్తు ఉత్పత్తిని



ప్రారంభించడం అభినందించదగిన విషయం అన్నారు. వారు 4వేల ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట సోలార్, విండ్, పంపుడ్ స్టోరేజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రపంచంలోనే మొదటిసారి అని తెలిపారు. గ్రీన్ కో కంపెనీ సోలార్ ద్వారా నాలుగు వేల మెగావాట్లు, విండ్ పవర్ ద్వారా వేయి మెగావాట్లు, పంపుడు స్టోరేజీ ద్వారా 1,680 మెగావాట్లు మొత్తంగా ఒకే చోట 6,680 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి అభినందించదగిన విషయం అన్నారు. దేశంలో భవిష్యత్తులో గ్రీన్ కో వంటి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రావాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రీన్ కో పవర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా భాగంగా డిప్యూటీ సీఎం ప్రాజెక్ట్ సైట్‌పై హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. క్లోజ్డ్‌లూప్ పంప్డ్ స్టోరేజ్ సిస్టమ్‌కు సంబంధించిన ఎగువన మరియు కింది రిజర్వాయర్లు, పవర్‌హౌస్ కాంప్లెక్స్, ఆధునిక సబ్ స్టేషన్ వంటి కీలక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. గ్రీన్‌కో సంస్థకు చెందిన ఇంజినీర్లు మరియు నిర్వహణ బృందంతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి, ఈ ప్రాజెక్టులో సోలార్ పవర్, విండ్ పవర్ మరియు రోజుకు రెండు సార్లు నాలుగు గంటల నిల్వ సామర్థ్యంతో కూడిన 1,680 మెగావాట్ల హైడ్రో పవర్ నిల్వ వ్యవస్థ కలిపి నిర్వహిస్తున్న విధానాన్ని డిప్యూటీ సీఎం తన అధికార బృందంతో కలిసి పర్యటించారు. డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్ కో సిఎండి హరీశ్, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'వన్‌టైమ్ ఎమ్మెల్యేలు' కావొద్దు

>> పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాం కదా అని ఎవరైనా ఓవర్ కాన్ఫిడెన్స్‌కు పోతే వారికే ఎక్కువ నష్టం జరుగుతుందని తేల్చి చెప్పారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు అనేది తన ఆలోచన అని అధినేత వెల్లడించారు. శాశ్వతంగా ప్రజలు మనతో ఉండేలా చూసుకుంటూ మరింత నమ్మకాన్ని కలిగించాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. మంచి చేస్తే అభినందించి ప్రోత్సహిస్తానని, అవకాశాలు కల్పిస్తానని, తప్పు చేస్తే మాత్రం దూరం పెడతానని ఇందులో రాజీ లేదనే విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలని తేల్చిచెప్పారు. ఏ ఒక్కరి చర్యల వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతుంది అంటే అంగీక రించేది లేదని వెల్లడించారు. ఒకరిద్దరి వల్ల అక్కడక్కడా నష్టం కూడా జరుగుతోందని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్‌లో తప్పుల వల్ల, అధికారుల తీరు వల్ల కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. మంత్రులు ఈ విషయంలో మరింత బాధ్యతగా ఉండాలని సూచించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని హెచ్చరించారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానన్నారు. అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుందని ధ్వజమెత్తారు. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారని గుర్తు చేశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారని మండిపడ్డారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని అసమర్థ పాలనతో పాతాళానికి తొక్కేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయన్న చంద్రబాబు, గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా ఓట్లువేసి గెలిపించారని స్పష్టం చేశారు.

# బందరుకు ఇక పూర్వ వైభవం

>> ఎన్నో పోరాటాల ద్వారా తెచ్చుకున్నామన్నారు. 2026 జూన్ లేదా జూలైలోగాని పోర్టు ప్రారంభం అవుతుందన్నారు. దీనివల్ల మన యువతకు వేల ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. మనం స్వదేశీ దర్శన కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఒక రూ. 120 కోట్లతో డిపిఆర్ తయారుచేసి పంపించడం జరిగిందన్నారు. ఇప్పటికే చాలామంది మేము వచ్చి ఇక్కడ రిసార్ట్స్ కడతామని చాలామంది ముందుకు వస్తున్నారన్నారు. షిప్ యార్డు కు 3 కంపెనీలు వస్తున్నాయన్నారు. షిప్ బిల్డింగ్ బీచ్ వద్ద తయారు అవుతుందన్నారు. ఇవన్నీ వస్తే మచిలీపట్టణం అభివృద్ధికి తిరుగు ఉండదన్నారు. మసులా ఫెస్ట్‌కు 300 మంది వివిధ రకాల క్రీడాకారులు మచిలీపట్టణంకు వచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, కలెక్టర్ డీ.కె. బాలాజీ, తదితర జిల్లా అధికారులు, సినిమా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగరతీరంలో సాంస్కృతి ఉత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో గాయని గీతా మాధురి సంగీత విభావరి, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, జబర్దస్త్ టీమ్ హాస్య భరిత నాటికలు, మిమిక్రీతో ప్రేక్షకులకు ఆద్యాంతం వినోదాన్ని పంచారు. కార్యక్రమానికి రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ కృష్ణయ్య, కార్యక్రమ నోడల్ అధికారి మెప్మా పీడి సాయి బాబు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోపు సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు ఎపి అనుకూలం

>> పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీటి సౌకర్యం సహా అన్ని మౌలిక వసతులు కల్పనకు తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా ఏపీలో టెక్స్ టైల్ రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేరళలలో పెట్టుబడుదారులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కిటెక్స్ యాజమాన్యంతో భేటీ అయినట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సమీపంలో బెంగుళూరు విమానాశ్రయంతో పాటు కృష్ణపట్నం పోర్టు, రైల్వే కనెక్టవిటీ కూడా ఉందని, దీనివల్ల ఉత్పత్తుల ఎగుమతులు ఎంతో అవకాశముందన్నారు. కర్నూల్ లో పత్తి ఎక్కువగా ఉత్పత్తవుతోందని, కిటెక్స్ గార్మెంట్స్ కావాల్సిన రా మెటీరియల్ అక్కడి నుంచే సరఫరా చేయొచ్చునని మంత్రి సవిత వెల్లడించారు. కిటెక్స్ నిర్వహణ భేష్‌కిటెక్స్ గార్మెంట్ నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. లాభార్జనతో కాకుండా నైతిక విలువలతో వ్యాపార నిర్వహణ చేస్తోందన్నారు. 15 వేల మంది ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా గౌరవిస్తుండడంపై కిటెక్స్ యాజమాన్యాన్ని కొనియడారు. టెక్స్ టైల్స్ రంగంలో కేరళలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. దుస్తుల తయారీలో ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థగా కిటెక్స్ గుర్తింపు పొందిందన్నారు. ఇటీవలే తెలంగాణాలో కిటెక్స్ రూ.3,600 కోట్లు పెట్టుబడులు పెట్టిందని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో కిటెక్స్ పెట్టుబడులపై హర్షంఏపీలోనూ కిటెక్స్ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు మంత్రి సవిత కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆమెతో పాటు ఆ సంస్థ ఎండీ సాబు జాకబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# స్కూళ్లకు ల్యాబ్ పరికరాలు, ఆట వస్తువులు

>> అభివృద్ధి కి ఇవి ఉపయోగపడనున్నాయి. మంత్రి వీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా రామవరప్పాడు ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న మస్తాన్‌రావు, విజయవాడ పటమట బడిలో రెండో తరగతి చదువుతున్న నీహారిక గీసిన చిత్రాలను సిబ్బంది మంత్రి లోకేష్‌కు బహూకరించారు.

# ఎన్‌కౌంటర్: మరో 5గురు మావోయిస్టుల హతం

>> ఆపరేషన్ కగార్ అంతిమ దశకు చేరిందా అంటే అవుననే సమాదానం వస్తుంది కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాల నుండి ఇప్పటికే బస్తర్ ప్రాంతాన్ని మావోయిస్టు రహిత జిల్లా ప్రకటించారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శనివారం ఆపరేషన్ పర్యవేక్షిస్తున్న అధికారులను అభినందించారు.ఇప్పటికే కర్రిగుట్టలు మాఢ్ ఏరియాలలో మావోల ఉణికి లేకుండా చేసిన భద్రతా బలగాలు ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియాలోని దట్టమైన అటవి ప్రాంతంలోకి మావోయిస్టు అగ్రనేతలు తలదాచుకున్నట్లు నిఘా వర్గాల సమాచారం మేరకు ఆపరేషన్ నేషనల్ పార్క్‌ను ప్రారంభించాయి.గడిచిన మూడురోజుల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ బాస్కర్ తోపాటు ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు.అగ్రనేతలు అందరూ ఆ ప్రాంతంలో ఉన్నారన్న సమాచారం మేరకు విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.

**హిడ్మా తాజా చిత్రం వెలుగులోకి**

కేంద్ర చత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాల మోస్టు వాంటెడ్ నాయకుడు మాడ్వి హిడ్మా ఆలియాస్ సంతోష్ తాజా చిత్రం వెలుగులోకి వచ్చింది.ఇప్పటి వరకు హిడ్మా 25 సంవత్సరాల క్రితం ఫోటో నే ఇన్నాళ్లు అందుబాటులో ఉంది. ఆపరేషన్ అంతిమ దశకు చేరుకుంటున్న క్రమంలో హిడ్మా 51 ఏళ్ల నాటికి చిత్రం బహిర్గతం కావడం తీవ్ర చర్చీయనాంశం అయ్యింది. అయితే తాజా చిత్రమా లేక గతంలో తీసిందా అన్న అనుమానాలు ఉన్నాయి.ఇన్నాళ్లు భద్రతా బలగాల దగ్గర లేన హిడ్మా ఫొటో ఇప్పుడు బహిర్గతం కావడంలో ఆయన కనుసన్నల్లో నడిచే పిఎల్ జి ఏ బలగాలు లొంగిపోయిన క్రమంలో పోలీసు అధికారుల చెంతకు చేరినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఇక మస్క్ కొత్తపార్టీ!

## అధ్యక్షునితో వార్ సీరియస్

## అన్ని కాంట్రాక్టులు, రాయితీలు రద్దు చేస్తామన్న ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 7:** రిపబ్లికన్ నేత అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆయన అనుంగు మిత్రుడుగా మెలిగిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌లమధ్య ఇపుడు పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుతున్నారు. ట్రంప్ చేపట్టిన సుంకాల కార్యాచరణలో కొన్నింటిని తీవ్రంగా వ్యతిరేకించిన మస్క్, తాజాగా రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన రిపబ్లికన్ ట్యాక్స్‌ను కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా కూడా ట్రంప్ తన మొండిపట్టుదలను వీడకుండా వీటిని అమలుచేసేందుకుఉద్యుక్తులు అవుతున్నారు. పైగా మస్క్‌ను తీవ్రంగా విభేదించిన అధ్యక్షుడు ఏకంగా టెస్లా అధినేతకు ప్రభుత్వపరంగా ఇచ్చినరాయితీలు, సుంకాల మినహాయింపుతోపాటు స్పేస్‌ఎక్స్ ప్రాజెక్టుకు ఇచ్చిన కాంట్రాక్టులను కూడా రద్దుచేస్తామని ప్రకటించడంతో నాసాకు స్పేస్‌ఎక్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌సరఫరాచేసే కాంట్రాక్టునుంచి వైదొలుగుతున్నట్లు మస్క్ ప్రకటించారు. ఎన్నికల్లో తనవల్లనే ట్రంప్ గెలిచారని చెపుతున్న మస్క్ ఆయన గెలుపుకోసం 30 కోట్ల డాలర్లు ఖర్చుచేసినట్లు చెపుతున్నారు. ఇపుడు తాజాగా ఏకంగా ట్రంప్‌పై అభిశంసన తీర్మానంప్రవేశపెడితే తాను మద్దతిస్తానని ప్రకటించి మరో అడుగు ముందుకేసారు. అక్కడితో ఆగకుండా 'ది అమెరికా పార్టీ' పేరిట ప్రత్యేక సొంతపార్టీకూడా పెట్టేందుకు కసరత్తులు చేస్తున్నారు. ఇందుకుగాను తన సోషల్‌మీడియా 'ఎక్స్'లో నిర్వహించిన అభిప్రాయసేకరణలో తనకు 80శాతంమంది అమెరికా ప్రజలు మద్దతుపలికారని, అందువల్ల ఇపుడు అమెరికాలో కొత్తపార్టీ పెట్టే తరుణం వచ్చినట్లుగా కనిపిస్తోందంటూ మస్క్ తన ఎక్స్ హ్యాండిల్‌పై చేసిన వ్యాఖ్యలు ట్రంప్‌నకు కాకపుట్టిస్తున్నాయి. అక్కడితో ఆగకుండా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ లైంగికవేధింపుల కేసుల్లో నిందితుడయిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సన్నిహితంగా కొనసాగారని, ఆయనకు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లలో ట్రంప్ పేరుకూడా ఉందని ఆరోపించారు.



శనివారం పోలీసు విచారణకు హాజరైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

# రెండో రోజు పోలీస్ విచారణలో కాకాణి

**నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త:** అక్రమ మైనింగ్ కేసులో ఏ4గా నిందితుడుగా ఉన్న మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి 14 రోజుల రిమాండ్ అనంతరం పోలీస్ కస్టడీకి అప్పగించారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్లో విచారణ కొనసాగు తుంది. మొదటిరోజు రెండున్నర గంట పాటు జరిగిన విచారణలో డిఎస్‌పి శ్రీనివాసరావు 22 ప్రశ్నలు అడగగా వాటిలో 2 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇచ్చినట్టు సమాచారం. వాటిలో ఒకటి పోలీసులు నోటీసులు ఇచ్చిన ఎందుకు తీసుకోలేదు అన్న ప్రశ్నకి సమాధానంగా గోవర్ధన్ రెడ్డి హైదరాబాదులో కుటుంబానికి సంబంధించిన శుభకార్యంలో ఉన్నట్లు జవాబు ఇచ్చారు. రెండవ ప్రశ్న అక్రమంగా మైనింగ్ తరలించిన విషయంలో మీకు సంబంధం ఉందా అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం నాకు ఏమీ తెలియదు అని మాత్రమే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. రెండవ రోజు ఉదయం 10 గంటలకు ఒంటిగంటకు భోజన విరామం తిరిగి రెండుకు మొదలైన పోలీసు విచారణలో ఎలాంటి సమాధానాలు చెప్పారన్న విషయం తెలియదు.

# 'శాతవాహన' కూల్చివేత ఉద్రిక్తం

>> ఇరువర్గాల మధ్య తీవ్ర వివాదానికి దారితీయండంతో స్థానిక పోలీసులు సర్దిచెప్పి శాంతింపచేశారు. ఇరు వర్గాల వివాదం కొలిక్కి రాకముందే, శుక్రవారం తెల్లారుజామున బోయపాటి శ్రీనివాస్ మద్దతు దారులుగా భావిస్తున్న కొందరు రహస్యంగా కళాశాలలో జేసీబీలు,ట్రాక్టర్లతో ప్రవేశించి తరగతి గదులను కూల్చివేశారు. ఆ సమయంలో కరెంటు సరఫరాను నిలిపివేసి, కాపాలదారుని తమ స్వాధీనంలోకి తీసుకొని కూల్చివేతలు కొనసాగించినట్లు మరో వర్గం ఆరోపిస్తుంది. ఉదయాని కల్లా సమాచారం బయటికి పొక్కడంతో సూర్యారావుపేట పోలీసులు హుటాహుటిన కళాశాల వద్దకు చేరుకొని జేసీబీ, ట్రాక్టర్లను స్వాధీన పర్చుకున్నారు. కూల్చివేతకు పాల్పడిన వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి వాగ్మూలం నమోదు చేశారు. మరుసటి రోజు శనివారం నాటికి కళాశాల భవనాల కూల్చివేత ఉందంతం నగరమంతటా పాకి తీవ్ర ఉద్రిక్తతకు కారణమైంది. సమాచారం అందుకున్న ఆ కళాశాల పూర్వ విద్యార్థులు, పలు విద్యార్థి సంఘాల నేతలు కళాశాలకు చేరుకొని పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. 55 ఏళ్లకు పైబడి చరిత్ర కల్గి ఉన్న విద్యాసంస్థను.. అర్థరాత్రి గుట్టుచప్పుడు కాకుండా కూల్చివేయడంపై సీపీఐ,సీపీఎం పార్టీలతో పాటు పూర్వ విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో ఖండించాయి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,నగర కార్యదర్శి వి.కోటేశ్వరరావు, సీపీఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సీ.హెచ్.బాబూరావు,సీపీఎం కార్మిక నేత దోనెపూడి కాశీనాథ్, యువజన సంఘాల నేతలు విష్ణువర్ధన్,అరుణకుమార్‌లతో పాటు పలువురు విద్యార్థి యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున కళాశాలకు చేరుకొని నిరసన,ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తన్న వారికి తమవంతు మద్దతు ప్రకటించారు. కోర్టు తీర్పుల సాకుగా రూ. 200 కోట్లు విలువ చేసే కళాశాల స్థలాన్ని యథేచ్ఛగా ఆక్రమించారని వామపక్ష పార్టీల నేతలు కె.రామకృష్ణ,సీ.హెచ్‌బాబూరావులు ఆరోపించారు. కళాశాల కొత్త,పాత కమిటీ వ్యవహార శైలిలో అనేక మతలబులు ఉన్నాయని,కళాశాల స్థలాన్ని కాపాడే విషయమంలో నిజాయితీ లోపించిందని ఆరోపించారు. ఈ విషయమై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. కూల్చివేత ఆక్రమణల వ్యవహారమై వచ్చిన పలు ఫిర్యాదుల మేరకు సూర్యారావుపేట పోలీసులు అందుకు కారణమైన బోయపాటి శ్రీకృష్ణ, వంకాయలపాటి శ్రీనివాస్‌తో పాటు రమాసత్యనారాయణపై పలు కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కళాశాల పరిసరాల్లో శాంతి భద్రతల పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు సంబంధిత పరిధి పోలీసులు కళాశాల వద్ద పికెట్ ఏర్పాటు చేశారు. కళాశాల భవనాల కూల్చివేత విషయమై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్న దశలో.. కళాశాలకు సంబంధించి వాస్తవాలు, పూర్వపరాలు తేలితే కాని ఈ వివాదం ఓ కొలిక్కి వచ్చే అవకాశం కానరావడం లేదు.

## ఎపి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**విజయవాడ,జూన్7ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. మే 12 నుండి 20 వరకు ఈ పరీక్షలు జరిగాయి.ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 1,35,826 మంది,రెండో ఏడాది పరీక్షలకు 97,963 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# విద్యుత్ బస్సులు!

>> కాగా, మిగిలినవన్నీ 12 మీటర్ల పొడవు ఉన్నవే కావడం గమనార్హం. 12 ఏళ్ల వరకు గానీ, 10 లక్షల కి.మీ. వరకు గానీ బస్సులు నడిపేందుకు ఆర్టీసీ, గుత్తేదారు సంస్థ మధ్య ఒప్పందం జరిగింది. 12 మీటర్ల బస్సుకు కి.మీ.కు రూ.72.55 చొప్పన, అదే 9 మీటర్ల బస్సుకు కి.మీ.కు రూ.62.12 చొప్పున కేంద్రం బస్సులకు ధరలను నిర్ణయించింది. ఇందులో కి.మీ.కు రూ.24 చొప్పున కేంద్రం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని ఆర్టీసీ చెల్లించవలసి ఉంటుంది. గుత్తేదారు సంస్థ 2 నెలల తర్వాత నుంచి ఈ బస్సులను దశల వారీగా పలు నగరాల్లో ప్రవేశపెట్టనుంది.

# 10వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

>> విద్యార్థులకు వారి,వారి కోర్సులతో పాటు సాంకేతికత,నైపుణ్యతను మెరుగుపరు స్తామన్నారు. ప్రతి విద్యార్థిలో స్కిల్స్ ఉంటాయి. వాటికి కొద్దిగా మనం అండగా ఉంటే గొప్ప సృజనాత్మక ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. అమ రావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దాలనే తమ లక్ష్యం వెనుక స్పష్టమైన విజన్ ఉందన్నారు.ఏపీ ఏడాది పాలనపై ప్రజలనుంచి నేరుగా అభిప్రాయాలను కోరుతున్నామన్నారు. ఇందుకు మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలపై సంతృపత లేని వారిని పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. మళ్ళీ ప్రజాభిప్రాయం తీసుకునే సరికి వారు మెచ్చుకునే దిశలో ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-06-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి ఉ.7.18
స్వాతి మ.12.40
వర్జ్యం సా.6.56-8.43
దు.సా.4.51-5.43
శుభసమయం : ఉ.8.30-9.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకమైన కాలం.

**వృషభం :** శాస్త్ర సాంకేతిక విషయంలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**మిథునం:** ఆరోగ్యం మెరుగు పడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం:** సంఘంలో గౌరవం పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతారు.

**సింహం:** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖులనుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కన్య :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. సమీప బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. రాజకీయ రంగాలవారికి పదవియోగం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. విద్యార్థులు యత్నాలలో ఆటంకాలు ఎదురై సన్నిహితుల సాయం అందుకొంటారు.

**మీనం :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు తుంది. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# తిరుమల లడ్డూ పేరుతో ఆన్‌లైన్ వ్యాపారం

## - నాలుగుసంస్థలకు టిటిడి నోటీసులు - 2009లోనే టిటిడి లడ్డూ పేటెంట్

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలశ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రత ఉన్న లడ్డూప్రసాదాన్ని దేశంలో మరెవరూ తయారుచేయకుండా 2009సంవత్సరంలోనే టిటిడి పేటెంట్(హక్కు)ను పొందింది. అయితే ఇటీవల కొందరు ప్రైవేట్ వ్యాపారులు, స్వీట్లు తయారీ సంస్థలు ఆన్‌లైన్ వ్యాపారం పేరుతో ఈ కామర్స్ లో తిరుమలలడ్డూపేరుతో అనధికారికంగా వినియోగించుకుంటున్న అంశాన్ని టిటిడిగుర్తించింది. వారిపై కఠిన చర్యలకు సిద్దమైంది. పుష్‌మైకార్ట్ ఈ కామర్స్ సంస్థ సహా మరో నాలుగుసంస్థలు ట్రాన్సాక్ట్‌పుడ్స్, ఇండియా స్వీట్స్ హౌస్ వంటిసంస్థలకు టిటిడి నోటీసులు పంపింది. ఆన్‌లైన్‌లో లడ్డూఫోటోలను తొలగించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని టిటిడి పేర్కొంది. తిరుమల లడ్డూబ్రాండ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ వాడుకపై కఠిన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. అయితే కొన్నిగంటల్లోనే పుష్‌మైకార్ట్ వెంటనే స్పందించి లడ్డూప్రసాదం పేరును తొలగించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తిరుమల శ్రీవారి భక్తులు అత్యంత పవిత్రంగా లడ్డూప్రసాదాన్ని భావిస్తారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జిఐ) హక్కులను ఉల్లంఘిస్తూ స్వామి లడ్డుపేరుతో తమ ఉత్పత్తులను విక్రయిస్తున్న ,ప్రచారం చేసినా నేరంగా పరిగణించింది. ఈ లడ్డూప్రసాదాలపై టిటిడి అధికారులు అప్రమత్తమయ్యారు. టిటిడి ఇఒ శ్యామలరావు ఆదేశాలతో టిటిడి న్యాయవిభాగం అధికారులు ఢిల్లీకి చెందిన సహదేవ లా ఛాంబర్స్‌ద్వారా నోటీసులు జారీ చేయడంతో వెలుగుచూసింది.

# ప్రార్ధనాలయాన్ని స్వర్గధామం చేస్తా..

## ఎమ్మెల్యే వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పలు చోట్ల శనివారం బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్ని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తినయిం సాహెబ్ ఈదుల్ అజహా ప్రార్థనలను,ప్రాధాన్యతను వివరించారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు. రాబోవు రోజుల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈద్‌గాహ్ వద్ద ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసామని రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో చక్కటి పార్కుతో పాటు నిర్మాణంలో ఉన్న మసీదును పూర్తి చేసుకుందామని మైనారిటి ముస్లింలకు అవసరమైన సామాజిక అవసరాలను తనకు నివేదిక అందిస్తే అన్ని పూర్తి చేసుకుందామని సుధీర్‌రెడ్డి వివరించారు. మహానీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందేశం అని ఈదుల్ ఆజ్‌హా ప్రార్ధనల్లో మత గురువులు వివరించారు. ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముఫ్తీనయిం సాహెబ్ ప్రవక్తల సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాల్లో చిరస్థాయిగా నిలవటమే కాకుండా మార్గదర్శకమయ్యా న్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్ధంగా వివరించారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్ధకమన్నారు. 'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహానీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని శ్రీఈదుల్ అజ్‌హా సందర్భంగా మత గురువులు బోధించారు. అలాంటి మహానీయుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మపరిశీలన చేసుకొవాలని సూచించారు. ఇస్లాం పుట్టినప్పటి నుంచి ఎందరో ప్రవక్తలు జన్మించారని వారిలో చివరి ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం అని వివరించారు. ఆయన కుటుంబీకులు ఇబ్రహీం ఖలీలుల్లా, ఇస్మాయిల్ జబీఉల్లాలు తండ్రి కొడుకులని వివరించారు. ఇబ్రహీం ఖలీలుల్లాకు వృద్ధాప్యంలో ఇస్మాయిల్ జబీఉల్లా జన్మించా రన్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా జీవితాంతం అల్లాహ్ ఎన్నో దైవభక్తి పరీక్షలు నిర్వహించి భావి తరాలకు మార్గదర్శకం చేశారన్నారు.



ఈద్‌గాహ్ వద్ద నమాజు సందర్బంగా ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఆయన ఇస్లాం మత వ్యాప్తికి విగ్రహారాధనను వ్యతిరేకించినందుకు అగ్గిపరీక్షను ఎదుర్కొన్నారని తరువాత దైవాజ్ఞను ఆచరించటానికి తన భార్యా బిడ్డల్ని మంచినీరు సైతం లేని కారడవుల్లో వదలిపెట్టిన ఆయన మరో పరీక్షలో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి సిద్దపడ్డారని వివరించారు. అంటే ఏదైనా దైవాజ్ఞతోనే జరుగుతుందన్నది వాస్తవమన్నారు. అలాంటి బలిదానాల సంతతి నేడు ఏం చేస్తుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకో వాలన్నారు. ఆర్థిక స్థోమత కల్గిన వారు 'హజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరి స్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.



# భక్తజన సంద్రంగా కాణిపాకం ఆలయం

## - కిక్కిరిసిన ఆలయ మాడవీధులు

**కాణిపాకం, జూన్ 7 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయ దర్శనార్థం అశేషంగా తరలివచ్చిన భక్తులతో శనివారం కాణిపాకం ఆలయం భక్త జనసంద్రంగా మారింది. గత కొద్ది రోజులుగా వేసవి సెలవుల కారణంగా ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ కొనసాగుతోంది. ఈనేపథ్యంలో శని, ఆదివారాలు,వరుస సెలవు రోజులు,వారంతపు రోజులు కావడంతో పాటు విద్యాసంస్థలు,పాఠశాలలకు వేసవి సెలవులు మరో రెండు మూడు రోజుల్లో ముగుస్తుండడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. శని, ఆదివారాల్లో ఆలయంలో రద్దీ కొనసాగుతోంది. రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. అలాగే ఆలయ మాడీ వీధులు, పరిసరాలన్ని కిక్కిరిసిపోయాయి. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు నాలుగు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. దీనితో భక్తులకు త్వరితగతిన స్వామిదర్శనం కల్పించేందుకు

# 20న అన్నదాతా సుఖీభవ - పిఎం కిసాన్!

**విజయవాడ జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అన్నదాతా సుఖీభవ -పీఎం కిసాన్ పథకంఅమలుకు రంగం సిద్ధమైంది. ఈ పథకానికి సంబంధించి 45.71 లక్షల రైతు కుటుంబాల అర్హులుగా గుర్తించారు. వీరికి ఏడాదికి రూ.20 వేల చొప్పున మూడు విడతల్లో లబ్ది చేకూరనుంది.పీఎం కిసాన్ కింద ఈ నెల 20న ఒక్కో రైతు కుటుంబానికి రూ.2 వేల చొప్పున విడుదల చేసే అవకాశం ఉందని రాష్ట్రానికి సమాచారం అందింది. అదేరోజు రాష్ట్రప్రభుత్వం కూడా రూ.5 వేల చొప్పున జమ చేయనుంది. అంటే తొలి విడతలో రైతులకు రూ.7వేలు అందుతాయి. నిధుల విడుదల తేదీలో కేంద్రం మార్పు చేస్తే రాష్ట్రం కూడా అందుకు అనుగుణంగానే ఇస్తుంది. రెండోవిడతగా అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కేంద్రం రూ.2 వేలు మూడో విడతగా వచ్చే ఏడాది జనవరిలో రాష్ట్రం రూ.4 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి రూ.6 వేలు పంపిణీచేస్తాయి. కమతాల వారీగా చూస్తే రాష్ట్రంలో 93 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరిలో ప్రజాప్రతినిధులు ఆదాయ పన్ను చెల్లించేవారు, వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగించేవారు తదితర విభాగాల వారిని మినహాయించారు. మొత్తం 79 లక్షల మంది రైతులు అన్నదాతా సుఖీభవ పరిధిలోకి వస్తారని రైతు సేవాకేంద్రాల పరిశీలనలో తేలింది. కుటుంబ యూనిట్‌గా ఈపథకాన్ని అమలు చేయనున్నారు. ఆరెంచల వడపోత తరువాత 45.71 లక్షల కుటుంబాలను అన్నదాతా సుఖీభవకు అర్హులుగా తేల్చారు. ఈకేవైసీ పూర్తిచేసిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. అటవీ భూముల పట్టాలు పొందిన రైతులకు కూడా సాయం అందజేస్తారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. వీరికి కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. పంటకాలం మొదలయ్యాక వారిని గుర్తించి జాబితాలు తయారు చేస్తారు. తరువాత వారికి అన్నదాతా సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు చొప్పున ఇవ్వనుంది.

# అమరావతిలో వరద సెన్సార్లు ఏర్పాటుకు సిఆర్‌డిఎ కసరత్తు

## విపత్తుల ముందస్తు హెచ్చరికను అనుసరించి ప్రణాళిక

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో వరద నిర్వహణకు అవసరమైన ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. గతంలో ఈ ప్రాంతం కొండవీటివాగు ముంపునకు గురయిన పరిస్థితుల నేపథ్యంలో వరద నివారణకు నూతన ప్రణాళిక కోసం అధ్యయనం చేయనున్నారు. కొండవీటివాగు, కృష్ణానది వరదల నుండి ఇబ్బంది లేకుండా చూడటంతోపాటు ఇతర విపత్తుల నిర్వహణ చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించేందుకు కార్యాచరణకు సిఆర్‌డిఎ సిద్ధమైంది. అమరావతి పరిధిలో గత 100 సంవత్సరాల్లో వచ్చిన వర్షపాతం (24 గంటలు) వరదలను ప్రామాణికంగా తీసుకుని కొత్త ప్రతిపాదనలు రూపొందించనున్నారు. ఇప్పటి వరకూ వరద ముంపు లేదని చెబుతూ వచ్చిన ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్‌ఎఫ్‌పి)లో నిరంతరం ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో వరద ప్రమాద హెచ్చరిక సెన్సార్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. దీనికోసం కృష్ణానది జలాల భౌగోళిక స్వరూపం మార్పుపైనా అధ్యయనం చేయనున్నారు. కొండవీటివాగు ముంపునూ, పాలవాగు ప్రవాహాన్ని ఉదహరించారు. 2050 నాటికి 35 లక్షల మంది జనాభా ఇక్కడకు చేరతారనే అంచనాకు తగిన విధంగా విపత్తు నిర్వహణ ప్లాను రూపొందించనున్నారు. ముఖ్యంగా కృష్ణానది కరకట్టలతోపాటు నూతనంగా నిర్మించబోయే కాలువలు, జలాశయాల వెంట కూడా సెన్సార్లు బిగించనున్నారు. అమరావతి నగరం భూకంప జోన్ 3 (ప్రమాద తీవ్రత తక్కువగా ఉండే ప్రాంతం)లో ఉండటంతో దానికి తగిన విధంగా రక్షణ చర్యలు తీసుకోనున్నారు. వీటన్నిటి నిర్వహణ కోసం డిజాస్టర్ రిస్క్ మేనేజ్‌మెంట్ యూనిట్ (డిఆర్ఎంయు)ను ఏర్పాటు చేయనున్నారు. వరదలను అంచనా వేయడంతోపాటు నిర్వహణ వ్యవస్థలను బలోపేతం వంటి పనులను డిఆర్ఎంయు చేయనుంది.



గతంలో కొండవీటి వాగు ముంపుకు గురైన రాజధాని ప్రాంతం(ఫైల్)

దీంతోపాటు వరదలు లేదా మరే ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రమాద తీవ్రత తగ్గింపునకు అవసరమైన నివారణ చర్యల కోసం ముందస్తు ప్రమాద హెచ్చరికల వ్యవస్థ (డిజాస్టర్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ - డిఇడబ్ల్యుఎస్) ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు అమరావతిలో ఉష్ణోగ్రత నిర్వహణ, నిర్మిస్తున్న భవనాల నిర్మాణంలో అవలంబించాల్సిన వ్యూహాలను తయారు చేయనున్నారు.

# విజయవాడ శాతవాహన కాలేజీ కబ్జాకోరులను అరెస్ట్ చేయాలి : సిపిఎం



విజయవాడ శాతవాహన కాలేజీ కూల్చివేతకు నిరసనగా ఆందోళన చేస్తున్న సిపిఎం

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శాతవాహన కాలేజీ కబ్జాకోరులను అరెస్ట్ చేయాలని, కాలేజీని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని సిపిఎం డిమాండ్ చేసింది. విజయవాడలోని శాతవాహన కళాశాలను కూల్చివేసిన ఘటనకు నిరసనగా .. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన, ధర్నా కార్యక్రమం జరిగింది. మహిళలు, విద్యార్థులు, యువత ఈ ధర్నాలో పాల్గొని శాతవాహన కళాశాలను, భూములను కాపాడాలని పెద్ద ఎత్తున నినాదించారు. అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్‌తో కళాశాలను కూల్చివేశారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్ళిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. లోపలికి ప్రవేశం లేదని వాదించారు. సిపిఎం నాయకులకు, పోలీసులకు వాగ్వాదం, తోపులాట జరిగాయి. గేటు ఎక్కి, ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన బ్యానర్‌లు చింపివేసి ఆందోళన చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గేటు వద్దనే ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ మాట్లాడుతూ.. అర్ధరాత్రి శాతవాహన కళాశాలను కూల్చివేయడం దుర్మార్గమన్నారు. విజయవాడలో గతంలో ఎన్నడూ బుల్డోజర్ సంస్కృతి లేదని చెప్పారు. కబ్జాలకు గురవుతున్న శాతవాహన కళాశాలను, భూములను ప్రభుత్వం రక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాలను ప్రభుత్వమే స్వాధీనపరచుకుని ప్రభుత్వ కళాశాలగా నడపాలని కోరారు. రాష్ట్రం నడిబడ్డున ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ కార్యాలయాలున్న విజయవాడ నగరంలో అర్ధరాత్రి బుల్డోజరులు వచ్చి కాలేజి భవనాలను కుప్ప కూల్చేయడం విజయవాడ చరిత్రలో ఏనాడు చూడలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దాదాపుగా 55 యేళ్ళ చరిత్ర కలిగిన శాతవాహన కాలేజి, వేలాది మంది విద్యను అభ్యసించిన ఈ కాలేజిని ప్రభుత్వ అండతో కబ్జాదారులు కోర్టు తీర్పుల పేరుతో అడ్డగోలుగా కబ్జా చేస్తుంటే ప్రభుత్వం కళ్ళు మూసుకుని కూర్చుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పెద్దల అండతోనే కబ్జాకోరులు ఈ విధంగా రెచ్చిపోయారని నిప్పులుచెరిగారు. 200 కోట్ల రూపాయల విలువైన ఈ కళాశాల ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పారు. మొదట తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.సి రాజేంద్రప్రసాద్ మీద ఆరోపణ వచ్చిందని, ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు మూసుకుని కూర్చుందని.. ఇప్పుడు మరొకరు అర్ధరాత్రి కాలేజిని కూల్చివేశారని అన్నారు. కళాశాలను కూల్చివేస్తే విద్యార్ధుల భవిష్యత్ ఏమిటి ? అని ప్రశ్నించారు. ఇందులో పనిచేసే అధ్యాపకుల భవిష్యత్ ఏంటి ? అని అడిగారు. విజయవాడలో ఇకపై ఏ విద్యాసంస్థను, ఏ ప్రభుత్వ స్థలాన్ని కాపాడే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేకుండా పోయిందని.. వీరే కోర్టులలో కేసులు వేస్తున్నారు, వీరే ఫిర్యాదులు చేస్తున్నారు, అందరూ కుమ్మక్కైపోయారని అన్నారు. దీనిలో అధికార పార్టీ ఎం.ఎల్.సి భాగస్వామ్యులయ్యారనీ, తెరవెనుక ఎంతమంది ఉన్నారో తెలియదు అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ చీమచిటుక్కుమన్నా సోషల్ మీడియాలో స్పందిస్తారు అంటున్నారు.. ఇప్పటి వరకు ఎందుకు ఈ విషయమై స్పందించలేదు ఇక్కడికి ఎందుకు రాలేదు.. అర్ధరాత్రి పూట కాలేజి భవనాలు కూల్చివేయాలని సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చిందా ? అర్ధరాత్రి నుండి తెల్లవారే వరకు ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి, యంత్రాంగానికి కనపడటం లేదా ? కళ్ళు మూసుకుని ఉన్నారా ? అని ప్రశ్నించారు. ఈ కాలేజి మాత్రమే కాదు ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల భూములను కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.

# అనుమతులు లేని ప్రాజెక్టుకు టెండర్లా..

## పోలవరం, బనకచర్ల.. విఫల ప్రయోగం

### పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం ఏది?: రాజ్యసభ మాజీ సభ్యుడు తులసిరెడ్డి



**విజయవాడ, జూన్ 7,ప్రభాతవార్త బ్యూరో:** సాగునీటి ప్రాజెక్టుల విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం స్వార్థ పూరితంగా వ్యవహరిస్తుం దని, కమిషన్ల కోసం టెండర్ల పేరుతో కక్కురి విధానాలు అవలంభిస్తుందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్.ఎన్ తులసిరెడ్డి శనివారం మీడియా సమావేశంలో విరుచుకుపడ్డారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ మరమ్మత్తులకు రు.300 కోట్లు విడుదల చేయని కారణంగా శ్రీశైలం డ్యాం ప్రమాదపు అంచుల్లో వుందన్నారు. రెండేళ్ల కాలపరిమితో రు 15,000 కోట్లు ఖర్చు పెడితే పెండింగ్ లో ఉన్న వెలిగొండ, తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, అన్నమయ్య, ఫించా, ఝరికోన లాంటి ప్రాజెక్టులన్నీ పూర్తి అయి రాష్ట్రం సస్య శ్యామలం మయ్యేదన్నారు. నిధులు లేమి ప్రాజెక్టులకు శాపంగా మారిందని, ఆ కారణంగా అనేకం పూర్తి కాలేదని, మరికొన్ని నత్తనడకన సాగుతున్నాయన్నారు. తాజాగా పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు కోసం..రు 81900 కోట్లతో టెండర్లు పిలవాలని చంద్రబాబు ప్రభుత్వం తహతహ లాడడం విడ్డూరమన్నారు.

ఈప్రాజెక్టుల్లో10 లిఫ్టులు, 3 టన్నెల్లు ఉంటాయని, ఒక్కో టన్నెల్ పొడవు38.01 కిలోమీటర్లుగాఉండి..వీటి పూర్తికి 4000 మెగా వాట్ల విద్యుత్ అవసరం ఉంటుందనే అంచనాలో కూటమి ప్రభ్వుత్వం ఉందన్నారు.

ఈ ప్రాజెక్టుల నిమిత్తం 47,900 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇందులో 17000 ఎకరాలు అటవీ భూమి మూడు దశల్లో చేపట్టేందుకు ప్రభుత్వం యోచిస్తుందన్నారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న ముద్రగడ పద్మనాభం!

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం క్యాన్సర్‌తో బాధపడుతున్నారా ! అనే అంశం రాజకీయంగా చర్చంశంగా మారింది. 'నాన్న ముద్రగడ పద్మనాభం తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్నారు.ఆయన క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్నారు.నా సోదరుడు గిరి ఆయనకు ఉద్దేశ్యపూర్వకంగా సరియైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.' అని పద్మనాభం కుమార్తె బి.క్రాంతి ఎక్స్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి వద్దకు తనను తీసుకెళ్ళేందుకు వైకాంగ్రెస్ పా మాజీ ఎంఎల్‌ఏ ఒకరు ప్రయత్నిస్తే సోదరుడు గిరి,అతని మామ అడ్డుకున్నారని ఆరోపించారు. తన తండ్రి ఆరోగ్య సమాచారం గురించి దగ్గరి బంధువులు,ఆయన ప్రధాన అనుచరులకు సైతం తెలియడం లేదన్నారు.ఈ ట్వీట్ విస్తృతంగా ట్రెండ్ అవుతుంది. అయితే పద్మనాథం ఆరోగ్యపరిస్దితిపైగాని, క్రాంతి ట్వీట్‌పై ముద్రగడ స్పందించలేదు.

# సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఉమ్మడి కృష్ణాజిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీమంత్రి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబానాయుడును మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వెలగపూడి సచివాలయంలో కలుసుకున్న రఘురామ్ తనకు ఈ విధంగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలుపుతూ పుష్పగుచ్ఛం, దుశ్వాలువతో చంద్రబాబును సత్కరించి తన విధేయతను ప్రదర్శించారు.

## విజయవాడ,పున్నమితోటలో తిరుచ్చి ఉత్సవం

విజయవాడ.జూన్ 7,ప్రభాతవార్తవిజయవాడ,పున్నమితోట లోని టిటిడి దేవస్థానంలో విగ్రహాల ప్రతిష్ట జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయ్యి 16వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా తిరుచ్చి ఉత్సవాన్ని నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఊరేగింపు జరిపారు.కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మల్లిఖార్జునరావు, లలితా రమాదేవి,ఆలయ అర్చకులు మురళి, శశి,ఆనంద్,భక్తులు వేణు,విజయకుమార్,న్యాయవాదులు పడవల ఏడుకొండలు, ప్రసాద్, నారాయణరావు, లోకేశ్వరరావు,రాజు, సుశీల,శాంతి,తులసి,రాజశ్రీ,శివశ్రీలతో పాటు ఆలయ సిబ్బంది ఉన్నారు.

# రేపటి నుంచి పిజి సెట్ పరీక్షలు

## - రాష్ట్ర వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలు

## - మీడియాతో విసి, సెట్ చైర్మన్ అప్పారావు

**తిరుపతి విద్య జూన్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 యూవర్సిటీలలో పలు పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ఏపీ పీజీసెట్2025 పరీక్షలు సోమవారం నుం ప్రారంభం కానున్నట్లు వీసీ, పీజీసెట్ చైర్మన్ ప్రొఫెసర్ అప్పారావు తెలిపారు. శనివారం ఎస్వీయూలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఈ ఏడాది ఏపీ పీజీ సెట్ ను ఎస్వీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.పీజీ సెట్ 2025ను రాష్ట్ర వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.31 సబ్జెక్టులలో పీజీ ప్రవేశాల కోసం జరగున్న ఈ సెట్లో 25,688మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు.అత్యధికంగా 67శాతం మంది ఉత్తరాంధ్ర నుం ధరఖాస్తు చేసుకోవడం విశేషమన్నారు.దాదాపు గత ఏడాది కంటే 6వేల దరఖాస్తులు తగ్గాయన్నారు.ఈనెల 12వరకు జరగనున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.కాగా డీఎస్సీ పరీక్ష నేపథ్యంలో 9వ తేదీన జరగనున్న ఫికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు 10వతేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు.పీజీసెట్ ఫలితాలను ఈనెల 25న విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కన్నుమూత

## - సంతాపం తెలిపిన సిఎం చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, హోం మినిస్టర్ అనిత - నేడు గాజువాకలో అంత్యక్రియలు



**గాజువాక, జూన్ 7, ప్రభాతవార్త** విశాఖ2 మాజీ ఎమ్మెల్యే, కార్మికనేత పల్లా సింహాచలం (93) అనారోగ్యంతో కన్నుమూశారు. ప్రస్తుత ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి అయిన పల్లా సింహాచలం గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. టీడీపీలో విషాదఛాయలు.. పల్లాసింహాచలం మృతితో టీడీపీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబం శోకసముద్రంలో మునిగింది. విషయం తెలుసుకున్న రాజకీయ నేతలు, అభిమానులు, సన్నిహితులు సంతాపం ప్రకటిస్తున్నారు. పల్లా సింహాచలం రాజకీయ ప్రస్థానం.. హిందూస్తాన్ షిప్యార్డ్ సంస్థలో కార్మికుడుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఆయన కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హెదాల్లో పని చేసారు. 1983లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి వాసుదేవరావుపై స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు.

తరువాత తెలుగుదేశం పార్టీలో 1989లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో పెందుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గుడివాడ గురునాథరావు చేతిలో 19,903 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పల్లా సింహాచలం 1994లో శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం 2 జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వై మరియదాస్ పై 21,773 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 1999లో జరిగిన ఎన్నికలలో ఆయన పోటీ చేయలేదు, తిరిగి 2004లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో విశాఖపట్నం2 శాసనసభ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సారిపల్లి రంగరాజు చేతిలో 51010 ఓట్ల తేడాతో ఓడిపోయారు. విశాఖ 2 ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన విశాఖ రాజకీయ చరిత్రలో ఒక సువర్ణధ్యాన్ని లిఖించారు. ప్రముఖ నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. కార్మిక నేతగా ఎనలేని సేవలు.. గాజువాక హైస్కూల్ రోడ్డులో కుటుంబంతో నివాసముండే ఆయన హిందూస్తాన్ షిప్‌యార్డ్‌లో కార్మికుడుగా విధులు నిర్వహించడంతోపాటు కార్మిక నాయకులుగా సేవలను అందించారు.

ఆశ నిరాశల మధ్య ఖరీఫ్ (వానాకాలం సాగు) సీజను ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఖరీఫ్ సీజనుపై రైతులు దృష్టిసారించారు. దేశంలోని మొత్తం వర్షపాతంలో రుతుపవనాలవాటా 80శాతం, ఖరీఫ్ పంటల విత్తనాలు మొదటి వర్షంపై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. సహజంగా అనూహ్యత కారణంగా రుతుపవనాల రాక ఆలస్యం, తక్కువ వర్షం లేదా వరదలుకూడా సంభవించవచ్చు. అయితే దీనికి భిన్నంగాఈ సారి ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించాయి. ఇక ప్రాంతాలు, పంట వారీగా ఖరీఫ్ సీజను వ్యవధి మారుతుంటుంది. ఈ సీజను జూన్‌లో ప్రారంభమై అక్టోబరు నెలతో ముగుస్తుండగా, దేశంలోని వివిధరాష్ట్రాల్లో రుతుపవనాల రాకను బట్టి పంటలను విత్తుతారు. మరోపక్క దేశానికి అన్నంపెట్టే రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయి. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రైతులను, వ్యవసాయాన్ని పావుగా ఉపయోగించుకుంటున్నాయి. ఒకచేత్తో రైతులకు ఇచ్చినట్లేఇచ్చి మరో చేత్తో తిరిగి వాటికంటే మించి లాగుకుంటున్నాయి. అతివృష్టి,అనావృష్టి,వరదలు వంటి పకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, పంటల బీమాను రాష్ట్రాలు అమలు చేయక పోవడం, కేంద్రం ప్రకటించే మద్దతుధరలు గిట్టుబాటు కాకపోవడం,రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లలో అక్రమాలు, దోపిడీ విధానాలు, రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయక పోవడం, పెట్టుబడులకు తగినంత రుణాలను బ్యాంకులు మంజూరు చేయకపోవడం వంటి కారణాలతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోతున్నారు. వాటిని తీర్చేపరిస్థితి లేకపోగా, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలుసైతం ఆదుకోకపోవడంతో గత్యంతరం లేక పలువురు రైతులు ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలను నమ్ముకుంటున్నారు. పంటల బీమా కేంద్రం అమలు చేస్తున్నా కొన్ని రాష్ట్రాలు వాటి అమలు చేస్తుండగా, తెలంగాణ, ఆంధ్రాలో ఏదీ అమలు కావడం లేదు.

# ఆశ నిరాశల్లో ఖరీఫ్

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

ఎన్నో కష్టాలు, మరెన్నో నష్టాలు ఎదుర్కొంటున్న అన్నదాతలు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుత వానాకాలం (ఖరీఫ్) సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 1.34 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. గత వానాకాలం సీజన్‌తో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం 4 లక్షల ఎకరాలకుపైగా పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా. కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటలు కలిపి 10లక్షల ఎకరాల వరకు ఉండనుంది. అత్యధికంగా 66.80 లక్షల ఎకరాల్లో వరిని సాగు 60నుంచి 70 శాతానికి పైగా ఉండొచ్చని అంచనా. పత్తి 50లక్షల ఎకరాలతో రెండో స్థానం ఉండనుంది. ఈ వానాకాలంలో 16.70 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని పేర్కొంది. ఇందులో ఇప్పటికే 75లక్షల ఎకరాలకు సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచింది. 45 వేల క్వింటాళ్ల పత్తి విత్తనాలకు ప్రయివేటు కంపెనీలు 1.34లక్షల క్వింటాళ్ల బిటీ విత్తనాలను సిద్ధంగా ఉంచాయి. మొక్కజొన్న ఆరులక్షల ఎకరాలకు 48వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయనితేల్చింది. ఇవి కాకుండా కందులు, పెసలు, మినుములు, జొన్నలు, వేరుశనగ, ఆముదం, నువ్వులు తదితర పంటల విత్తన ప్రణాళికను సిద్ధం చేసింది. ఆంధ్రాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 77.87 లక్షల ఎకరాలు కాగా, ఈ సీజనులో 86.47 లక్షల ఎకరాల్లో సాగుచేయాలని వ్యవసాయ శాఖ నిర్ధేశించింది. ఇందులో 38.87 లక్షల ఎకరాల్లో వరి, 14.30 లక్షల ఎకరాల్లో వేరుశెనగ, 14.10 లక్షల ఎకరాల్లో పత్తి, 9.35లక్షల ఎకరాల్లోనఅపరాలు సాగు చేయనుంది. ఇందుకుగాను 6.32 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమని లెక్కకట్టింది. ఇక రెండు రాష్ట్రాల్లోనూ సాగు వ్యయం ఏటికేడాది పెరుగుతోంది. గత ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన, రైతుబంధు వంటి వాటిని అమలు చేస్తూ పెట్టుబడి నిమిత్తం రైతులకు కేంద్రం, తెలంగాణ రాష్ట్రం ఆర్థిక సాయం చేస్తున్నాయి. అయినా ఇవన్నీ ఏమూలాకీ సరిపోవడం లేదు. ప్రస్తుత ఎపి సర్కార్ గత ప్రభుత్వం అమలు చేసిన వైఎస్సార్ రైతు నేస్తం తదితర పథకాల కన్నా అదనంగా ఇస్తామని ఎన్నికల్లో ప్రకటించినా, ఇంత వరకూ వేటినీ అమలు చేయలేదు. కాగా రెండు రాష్ట్రాల్లో ఏటా సాగు వ్యయం పెరుగుతోంది. సగటున మూడేళ్లలో 40 శాతంమేర సాగు వ్యయం పెరిగింది. మద్దతు ధర మాత్రం 13.50 శాతం లోపే పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. అలాగే వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో సాగు చేయడం అన్నదాతలకు భారంగా



పరిణమించింది. సాగులో కూలీల కొరత కూడా పెద్ద సమస్యగా తయారవుతోంది. దీంతో సాగుకు యంత్రాల వినియోగం పెరుగుతుండటంతో కిరాయి రేట్లను భారీగా పెంచేస్తున్నారు. బోర్ల మీద ఆధారపడి సాగు చేస్తున్నా భూగర్భజలాలు పడిపోవడంతో సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి మెట్ట ప్రాంతంలో లేదు. సాగుకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని రెండు రాష్ట్రాలు చెబుతున్నా, అనాధికారిక కోతలు పెడుతున్నాయి. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలతో పెట్టుబడి కూడా రానిదుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ తక్కువ పెట్టుబడి అయ్యే రాష్ట్రాలను పరిగణలోకి తీసుకుని మొక్కుబడిగా మద్దతు ధరలను పెంచుతోంది. ఇది గిట్టుబాటుకాని నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటిస్తున్నాయి. ఇలా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు రూ.300 నుండి రూ.400 వరకూభరిస్తూ రైతులకు నష్టం లేకుండా సహాయం చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రాలో అలాంటి అదనపు ఆర్థిక సాయాన్ని మాత్రం చేయడం లేదు. అయితే తెలంగాణలో ఒక్క సన్నరకం ధాన్యానికి మాత్రమే క్వింటాకు రూ. 500 మేర ప్రోత్సాహకంఇస్తోంది. మరోపక్క పెట్టుబడులకు సరిపడా బ్యాంకులు రుణాలుగా ఇవ్వడం లేదు. స్కేల్ ఆఫ్‌ఫైనాన్స్ నిబంధన ను అడ్డం పెట్టుకుని రుణా ల్లో భారీకోతపెడుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో కేవలం 50 శాతం మంది రైతులకే బ్యాంకులు అరకొరకగా రుణ సౌకర్యాన్ని కల్పిస్తుండగా, మిగిలిన 50 శాతం మంది రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. 20నుండి 35శాతం చొప్పున అధిక వడ్డీలకు రైతులకు ప్రైవేటు వ్యాపారులే దిక్కవుతున్నారు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధిక వడ్డీలతో పెరిగి పోయిన ప్రైవేటు అప్పులను తీర్చలేకపోతున్నారు. దీనికి తగిన ట్లుగా పంటల భీమా పథకం అమలు చేయకపోవడం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో నష్టపోయిన పంటలకు బీమాపరిహారం రైతులకు అందడం లేదు. కోర్టుల జోక్యంతో రెండు ప్రభుత్వాలు రైతుల ఆత్మహత్యలు చేసుకునేందుకు కారణాలు, వాటికి పరిష్కార మార్గాలను సేకరించినా అవి మూలపడ్డాయి. రైతుల ఆత్మహత్యలు గుర్తించే విధానాన్ని సులభతరం చేసేలా మార్గదర్శకాలను రూపొందించడంతోపాటు, బాధిత కుటుంబాలకు సహాయ చర్యల నిమిత్తం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో కచ్చితమైన కాలపరిమితి విధిస్తూ 421, 173 జివోలను సవరిస్తేనే రైతులకు ఆదాయ భద్రత కలుగుతుంది. సకాలంలో తగినంత రుణ సౌకర్యం కల్పించి, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నివారించి లాభసాటి ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుంది. విస్తరణ వ్యవస్థను ఏర్పాటు చేసి,ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట పరిహారం, బీమా సౌకర్యం విధిగా అందించాల్సి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం తప్పనిసరి చేయాలి. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంపుతోపాటు, వాటి ఖర్చులు పారదర్శకంగా, జవాబుదారితనంతో ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతీ గ్రామంలోనూ విస్తరణ వ్యవస్థను పటిష్టం చేయడం, మెట్ట ప్రాంతాలకు అవసరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సి ఉంది. ఆరుతడి పంటల దిగుబడులను పెంచడం, ఉత్పత్తి ఖర్చులు తగ్గించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకు రుణాల నుంచి బీమా పథకాలను వేరు చేసి, బీమాను అన్ని పంట లకు విస్తరింపచేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సన్న, చిన్నకారు, పేద రైతుల బీమా ప్రీమియంను ప్రభు త్వాలే చెల్లించాలి. కౌలు రైతులతో సహా సాగుదారులందరికీ రుణ సౌకర్యాన్ని ఒక హక్కుగా కల్పించాలి. అలాగే రుణ మాఫీని ఒకే దఫా అమలు చేసి, కొత్త రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. విత్తన విధానాన్ని, నియంత్రణ వ్యస్థను, సదుపాయాలను కల్పించేలా చట్టాలు తేవాలి. వ్యవసాయ విధానాన్ని ప్రకటించడం ద్వారా మేలు జరిగేందుకు రెండు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా కరవు మాన్యువల్‌లో సమగ్ర మార్పులు చేసే దిశగా ప్రభుత్వాలు సిద్ధం కావాలి. కరవు మండలాలను నిర్ధారించేందుకు ప్రక్రియను పునర్నిర్వహించి, వ్యవసాయేతర అవసరాలకు వ్యవసాయ భూములను మార్చకుండా ఆపాల్సి ఉంది. రెండు రాష్ట్రాల స్థాయిల్లో రైతు కమిషన్లు, మిషన్ రైతు మిత్రలను ఏర్పాటు చేయాలి. అప్పుడే రైతుల జీవితాల్లో వెలుగు నింపినట్లవుతుంది. ●

---


కర్ణాటక

ఎవరి పనులతో వారు ఉరుకులు పరుగుల మీద తిరుగుతూ అది 'మరో ప్రపంచం' అనిపించే బెంగళూరు మహా నగరం గత బుధవారం (4,జూన్ ) ఒక్కసారిగా కన్నీటి ధారల్లో కుమిలిపోయింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు (ఆర్సీబి) పద్దెనిమిదేళ్ల కల ఫలించి ఐపిఎల్ టైటిల్ గెలుచుకు వచ్చిందనే సంతోషం, విజయోత్సాహం కొన్ని గంటలలోనే అందరిలో ఆవిరైపోయింది. విజయోత్సవం విషాదాంతమై క్రికెట్ అభిమానులకే గాక దేశ ప్రజలందరికి కూడా ఒక పీడకలగా మిగిలిపోయింది. మంగళవారం ఆర్సీబి జట్టు ఐపిఎల్ విజేతగా నిలిచిన తర్వాత ఆ రాత్రి చాలా పొద్దుపోయేవరకు అహ్మదాబాద్‌లో వేడుకల్లో మునిగి తేలింది. అనంతరం బుధవారం ప్రత్యేక విమానంలో బెంగళూరు వచ్చింది. రాగానే నేరుగా విధానసౌధ (అసెంబ్లీ) వద్ద ప్రభుత్వ పెద్దలందరి సమక్షంలో అతి వైభవంగా సన్మాన కార్యక్రమం. గవర్నర్ తవర్ చంద్ గెహ్లాట్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ సహాఅతిరథ, మహా రథులందరు కోహ్లీ బృందాన్ని'నభూతో నభవిష్యతి' అన్న చందంగా సన్మానించేందుకు సిద్ధమయ్యారు. అక్కడ పూర్తయిన తర్వాత చిన్న స్వామి స్టేడియంలో జట్టు అభినందన వేడుక జరపడానికి కర్ణాటక క్రికెట్ సమాఖ్య సన్నాహాలు చేసింది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ సంరంభం మొదలైన కొద్ది సేపటికే క్రికెట్ అభిమానుల ప్రాణాలు గాలిలో కలిసే సరికి ఆ ప్రాంతంలో ఎటుచూసినా హాహాకారాలే వినిపించాయి. కొద్ది సేపటిలోనే అద్భుతమైన వేడుక అనంత విషాదంలోకి జారిపోయింది. దీనికి బాధ్యులెవరు? 11మంది ప్రాణాలు హరించడానికి కారణమైన అసలు దోషులెవరు? అన్నదే చిక్కుముడి వీడని ప్రశ్న. 'నీది తప్పంటే నీది తప్ప'ని ఆరోపణలు చేసుకోవడం మామూలే. ఘటన అత్యంత విషాదకరమైనది కనుక, ప్రభుత్వం నేరుగా పాల్గొన్న వేడుక అనంతరంజరిగిన ఘటనలు గనుక చాలా వేగంగానే అంతా కదిలారు.కొందరు పోలీసు ఉన్నతాధికారులను బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేశారు. ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించారు. బాధితులకు భారీగానే పరిహారాన్ని ప్రకటించారు. అన్నీ

# విజయ 'విలాపం' !

**ఎ.వి.వి ప్రసాద్**

వెంట వెంటనే జరిగిపోయాయి కూడా. కానీతమ కన్నబిడ్డలను కోల్పోయి విషాద సాగరంలో మునిగిపోయిన ఆ కుటుంబాలకు అవి ఎంత ఊరటనివ్వగలుగుతాయి? విజయ గర్వంతో వచ్చిన తమ 'హీరో'లను చూడాలనే తపనతో వేలుకాదు.. లక్షల మంది అభిమానులు ఆరోజు చిన్నస్వామి స్టేడియం వద్దకు ఒక ప్రవాహంలా తరలి వచ్చారు. నిజానికి అది చాలా చిన్న స్టేడియం. కోహ్లీ జట్టు విజయ బావుటా ఎగుర వేస్తుంటే అభిమానులు ఎలా ఉరుకుతారో అంచనా వేయలేని విషయం కాదు. 35 వేలసామర్థ్యం ఉన్న స్టేడియం వైపు నాలుగైదు లక్షల మంది క్రికెట్ అభిమానులు దూసుకొచ్చారు. వారిని నిలువరించడం పోలీసులకు ఎంతమాత్రం సాధ్యం కాలేదన్న విషయం కూడా ఒప్పుకోవలసిందే. పోలీసులే కాదు, ఆ ఉత్తుంగ తరంగానికి ఎవరూ అడ్డుకట్ట వేయలేరు. వేస్తే అదిమరిన్ని అవాంఛనీయ పరిస్థితులను సృష్టించవచ్చు. గేట్లు మూసివేస్తే వాటిని పగులగొట్టి లోపలికి దూకారు. విధానసౌధకు అతి సమీపంలో, ఒకటిన్నర కి.మీ దూరంలోనే చిన్నస్వామి స్టేడియం ఉంది. విధానసౌధ వద్ద తొలుత జరిగిన సన్మాన కార్యక్రమానికి వివిఐపిలు పెద్దసంఖ్యలో రావడంతో దానికి తగిన పటిష్టమైన బందోబస్తు బాగానే ఏర్పాటు చేశారు. అందువల్ల అక్కడికి చేరుకోలేకపోయినవారందరు కూడా స్టేడియం వైపుపరుగులు పెట్టారు. మర్నాడే ఈ వేడుకలు వద్దనీ, పైగా రెండూ ఒకేసారి వద్దనీ పోలీసు యంత్రాంగం గట్టిగానే చెప్పిందట.కానీ 'పెద్దలు' వినాలి కదా! ఒకరికొకరు పోటీలు పడి కోహ్లీ జట్టును సన్మానించారు. అక్కడ ఈ వేడుకలు జరుగుతూండగానే స్టేడియం వద్ద తొక్కిసలాట మొదలైందనే వార్తలు వినవచ్చాయి. 'తొక్కిసలాటలు మామూలే. మీరు కానివ్వండంటూ ఓ పెద్ద రామయ్య సన్మానాలు ఆపొద్దన్నారనే వార్తలు కూడా వినిపించాయి. కొద్ది సేపటిలోనే స్టేడియంవద్ద తొక్కిసలాట ఉధృతం కావడంతో వరుసగా 11మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరో 50 మంది పైగా తీవ్రంగా గాయపడ్డారు. వారిపరిస్థితికూడా ఆసుత్రుల్లో ఆందోళనకరంగానే ఉంది. కనీసం రెండు వేడుకలు ఒక విశాలమైన ప్రదేశంలో ఒకేసారి జరిపినా ఇంతటి విషాదం ఏర్పడక పోయి ఉండేదనిపిస్తుంది. పోలీసు కమిషనర్ దయానంద్, మరి కొందరు అధికారులను సస్పెండ్ చేయడం, కొందరు ఉన్నతాధికారులపై వేటు వేయడం కంటితుడుపు చర్య అనేచెప్పాలి. స్టేడియం వద్ద తొక్కిసలాట జరుగుతోందనే సమాచారం తెలిసినా విధానసౌధ వద్ద సన్మానాలు కొనసాగించడమే ఆశ్చర్యం కలిగించేవిషయం. ఆ ఆలోచన ఎవరిదైనా కావచ్చు.. కొన్నిప్రాణాలు గాలిలో కలిసిపోయాయి కదా! అతిపెద్దవిజయం సాధించి కోహ్లీ బృందం వస్తే వారికి అభిమానులు ఎలా బ్రహ్మరథం పడతారో అంచనా వేయలేక పోవడం, వేసినా నిర్లక్ష్యంతో వ్యవహారించడం అధికారులవైపు నుంచి కనిపించే వైఫల్యమే. పోలీసులు, ఇంటెలిజెన్స్ హెచ్చరికలను రాజకీయ నాయకులు ఖాతరు చేయకపోవడం మరింత పెద్దవైఫల్యం. ముఖ్యంగా ఆర్సీబీనిర్వాహకులు ఎంతో మెలకువతో వ్యవహారించవలసిన సందర్భంలో వారి వైఫల్యం కూడా స్పష్టంగానే కనిపిస్తోంది. పది లక్షల పరిహారం పోయిన ప్రాణాన్ని తేలేదు కదా! ఏం జరిగినా ఎంతో కొంత పరిహారం చెల్లిస్తే చాలనే ఉదాసీన వైఖరి ఇలా ముదిరిపోతే అది ఎన్ని దురదృష్టకర ఘటనలకైనా దారితీస్తుందనిపిస్తుంది. 30 రోజుల్లో న్యాయ విచారణ ఏం తేల్చినా, మరో తొక్కిసలాట ఘటన జరగకూడదనుకొంటే ప్రధానంగా రాజకీయ నాయకుల వైఖరిలో మార్పు రావాలి. వేడుక ముఖ్యమే. ప్రజల ప్రాణాలు అంతకంటే ముఖ్యం కదా! ●



తొక్కిసలాట

---

అమెరికా

ఒకప్పుడు అత్యంత ఆప్తమిత్రుడని పొగిడారు. ఆయన్ను ప్రభుత్వ సంస్థల్లో సామర్థ్యం పెంచేందుకుని కొత్త విభాగం సృష్టించి ఆ విభాగానికి ఛీఫ్‌ను చేసారు. రానురాను మిత్రబంధానికి బీటలు వారాయి. ట్రంప్‌కు నచ్చని ఏవిషయం అయినాసరే అంతు చూసేంతవరకూ వదలరన్నది తెలిసిందే. అదే విధంగా ఆయన అనుంగుమిత్రుడు టెస్లా, స్పేస్ ఎక్స్, స్టార్‌లింక్ అధినేత ఎలాన్‌మస్క్ కూడా అదే విధమైన వైఖరితో ఉంటారు. రిపబ్లికన్స్ తెచ్చిన ట్యాక్స్ విధానంతో ఇద్దరిమధ్య మైత్రీబంధం బీటలు వారింది. ఇప్పుడు ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుతున్నారు. మస్క్ పేరుచెపితేనే ట్రంప్ అసహనంతో ఉన్నారు. అతని గురించి ఆలోచించడం మానేసానని, అతడి మెదడు పనిచేయడం మానేసిందంటూ వ్యంగ్యోక్తులు సైతం విసురుగుతున్నారు. ఈపరిణామాల నేపథ్యంలో మస్క్ ఏకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా కొత్తపార్టీనే ఏర్పాటు చేసేందుకు ఉద్యుక్తులవుతున్నారు. అదే 'ది అమెరికా పార్టీ'. కేవలం అమెరికన్లు వారి భావాలతో నిండిఉన్న పార్టీని ఏర్పాటు చేసేందుకు శ్రమిస్తున్నాడంటే అమెరికా అధ్యక్షుడికి ఆయనకు ఎంతమేర అగాథం పెరిగిందో తెలుస్తోంది. తిరుగులేని వ్యాపారసామ్రాజ్యంతో ప్రపంచంలోనే నంబర్‌వన్ బిలియనీర్‌గా ఎదిగిన మస్క్ తనకు ప్రత్యర్థులు లేకుండా చేసుకోవడంలో ట్రంప్‌కంటే అందవేసినచేయి. తన సోషల్ మీడియా హ్యాండిల్‌ను బ్లాక్‌చేసారన్న కక్షతో ఏకంగా 'ట్విట్టర్' సంస్థనే కొనుగోలుచేసి తన పంతం నెగ్గించుకున్న బిలియనీర్ మస్క్అలాంటి టెస్లా ఎలాన్ మస్క్‌పేరు ప్రపంచంలో తెలియని వారు లేరు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు వెన్నుదన్నుగా నిలిచి ఆయన గెలుపునకు అవిరళ కృషిచేసారు. సుమారు 30 కోట్ల డాలర్లు ట్రంప్ విజయం కోసమే ఖర్చుచేసారంటే డెమొక్రాట్లపై ఆయనకున్న వ్యతిరేకత ఏపాటితో తెలుస్తుంది. తీరా అధ్యక్షుడయ్యాక కూడా మస్క్ నాకు మంచి మిత్రుడని పొగుడుతూ వచ్చిన ట్రంప్ ఒక్కసారిగా విభేదిస్తూ వచ్చారు. ప్రభుత్వ వ్యయయ నియంత్రణకోసం కొత్తగా అమలుకు తెస్తున్న రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లు ఇద్దరి మైత్రికి బ్రేకులువేసింది. ఈబిల్లును మస్క్ తీవ్రంగావ్యతిరేకించారు. అప్పటివరకూ డోజ్‌లో వృథా

# మైత్రీ బంధానికి బ్రేక్

**గన్ని మోహన్**

విభాగాలన్నింటినీ మూసివేయాలన్న ప్రతిపాదనలు తెచ్చి దుబారాను తగ్గిస్తామని ప్రకటించిన మస్క్ ఈ టాక్స్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా కూడా వెనక్కి తగ్గలేదు. మస్క్ వ్యతిరేకతను ట్రంప్ లెక్కచేయలేదు. ఎలాన్ సంస్థలకు ప్రభుత్వరాయితీలు, కాంట్రాక్టులను కూడా రద్దుచేస్తామని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ప్రకటించారు.మస్క్‌ను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆయన మానుంచి చాలా సబ్సిడీలుపొందారు. పెద్దమొత్తంలో సొమ్ములు అందుకున్నారు. వీటిని పరిశీలించాలి. పారదర్శకంగానే జరిగిందా అన్నదితేలాలి. మస్క్ లేనంతమాత్రాన మాకేమీ నష్టం ఉండదు. ఎవరులేకపోయినా అమెరికాకుఎలాంటి నష్టం ఉండదు. ఒక్క నేను తప్ప ఎవ్వరుపోయినా ఎలాంటి నష్టం లేదంటూ ట్రంప్ మస్క్‌పై తనకున్న అక్కసు వెళ్లగక్కారు. దీనితో మస్క్ కోపం నషాళానికి అంటింది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్‌స్పేస్‌క్రాఫ్ట్ సేవలు నిలిపివేస్తామని ప్రకటించారు. అక్కడితే ఆగలేదు తన సొంత సోషల్‌మీడియా 'ఎక్స్'లో ట్రంప్‌పై ఆరోపణలతో ధ్వజమెత్తారు. చిన్నపిల్లలపై లైంగిక దాడులకేసులో నిందితుడయిన జెఫ్రీ ఎప్‌స్టీన్ వద్ద ఉన్న ప్రముఖుల జాబితాలోట్రంప్ పేరు కూడా ఉందని ఆరోపించారు.అయితే జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసు విచారణకు రాకుండానే జైలులో ఆత్మహత్య చేసుకున్నాడు. తన మద్దతు లేకుంటే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్, రిపబ్లికన్‌పార్టీ రెండూ ఓడిపోయేవని మస్క్ ప్రకటించారు. ప్రతినిధుల సభలో డెమొక్రాట్లే పట్టు సాధించేవారని, సెనేట్‌లో రిపబ్లికన్లు 51-49 నిష్పత్తిలోనే ఉండేవారని ట్రంప్‌నకు గుర్తుచేసారు. మరో అడుగు ముందుకేసి అమెరికా అధ్యక్షుడిని అభిశంసించాలని కూడా పిలుపునిచ్చారు. ఇద్దరిమధ్య ఇంతటి తీవ్రస్థాయి అగాథాన్ని పెంచిన 'బ్యూటిఫుల్ బిల్' (వ్యయ నియంత్రణబిల్లు)అమలుచేసి తీరుతానని ట్రంప్ చెపుతుంటే మస్క్ మాత్రం తీవ్రంగావ్యతిరేకించారు. దీనివల్ల పన్నులభారం పెరుగుతుందని, ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుందని, ఈ బిల్లుకు ఎవ్వరూ మద్దతు పలకవద్దని, మద్దతిస్తే అమెరికాను మరోసారి సంక్షోభంలోకి నెట్టివేసినట్లే అని తన ఎక్స్‌మీడియాలో పిలుపునిచ్చారు. అందువల్లనే డోజ్‌నుంచి వైదొలిగారు. ఇతర దేశాల్లో తన వ్యాపార సామ్రాజ్యం విస్తరించే వ్యూహాల్లో ఉన్నారు. రాయితీలు, కాంట్రాక్టులు రద్దుచేస్తామని ప్రకటించిన వెంటనే టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయి. సుమారు200 బిలియన్ డాలర్లవరకూ టెస్లాషేర్లు ఆవిరి అయ్యాయంటే ట్రంప్ మస్క్‌ల మధ్య అంతరాలు ఎంత పెరిగాయో తెలుస్తోంది. అందుకే చైనా, ఇతర యూరోప్ దేశాల్లో తనవ్యాపార విస్తరణపైఫోకస్ పెంచిన ఈ ఆప్తమిత్రుడు భవిష్యత్తులో కొత్తపార్టీ అంటూ పెడితే అటు డెమొక్రాట్లు,ఇటురిపబ్లికన్లు ఇద్దరికీ ఎంతో కొంత నష్టం తప్పదనే చెప్పాలి. తాను సోషల్ మీడియాలోచేసిన ప్రతిపాదనకే 80శాతం మంది అమెరికన్లు మద్దతు ఇచ్చారని, 80శాతం అమెరికన్లు కూడా తనకు మద్దతుపలికారంటూ సంచలన వ్యాఖ్యలుచేసారు.ఇద్దరిమధ్య భారీస్థాయిలో విభేదాలు రావడానికి డోజ్ వ్యవస్థ కీలకం కాగా తాజాగా తెచ్చిన వ్యయనియంత్రణ బిల్లుకూడా అనిచెప్పొచ్చు. మొత్తంగా చూస్తుంటే ట్రంప్ పదవీకాలం మొత్తం మస్క్ వేసే ఎత్తుగడలను ఎదుర్కొనేందుకు కొంత నిర్దిష్ట సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఇప్పటికే ట్రంప్ విధి విధానాలపై ప్రపంచదేశాల నుంచి తీవ్రనిరసన వ్యక్తం అవుతున్న క్రమంలో ప్రధాన మిత్రుడు వేరు కుంపటికి సిద్ధపడితే రానున్న కాలంలో ట్రంప్‌కే కాదు రిపబ్లికన్లకుసైతం భారీ స్థాయిలో నష్టం కలుగుతుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడు ప్రత్యర్థిగా మారుతున్నమస్క్‌వేసే ప్రణాళికలపైనే ట్రంప్ ఎక్కువ ఫోకస్ పెంచుతున్నారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఎలాన్ మస్క్

---

# జీవ కోటికి సముద్ర జలమే జీవనాధారం

**నేదునూరి కనకయ్య**

మానవుడు నివసించే భూగ్రహంపై 29 శాతం మాత్రమే భూమి ఉన్నది.71 శాతం సముద్రము నీరు వుంది. మిగిలినదంతా సముద్రపు నీటి ద్వారా ఆవరించబడి ఉంది. ఈ గ్రహంలో జీవులన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా సముద్రాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. కడలిని కాపాడుకోవడం అందరి బాధ్యత. జీవరాశికి రక్షణ ఆహార పంటలు పారిశ్రామిక అభివృద్ధికి అవసరమవు జలవనరులను సమకూర్చే సముద్రాలు చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించి కడలిలో పడేస్తున్నారు. మనుషుల స్వార్థం పారిశ్రామిక వ్యర్థపదార్థాలు సముద్రంలో కలవడం వల్ల సముద్రం నీరు కాలుష్యమై సముద్రంలో ఉన్న జీవులు అంతరించిపోతున్నాయి. సాగర జలం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయన్న విషయాన్ని ప్రభుత్వాలు ప్రజలు విస్మరించడంపట్ల పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్రాలకు ఉన్న ప్రాముఖ్యత గుర్తించి మానవ వనరుల వికాసంలో సముద్ర వనరుల పాత్ర గురించి ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ప్లాస్టిక్‌వ్యర్థాలు 'డ్రైనేజీ' చెత్త పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రాలలో విచ్చల విడిగా పడేస్తున్నారు. అనేక దేశాలు పారిశ్రామిక వ్యర్థాలను నౌకలలో తరలించి సముద్రాల్లో పడేస్తున్నారు. వేల కొద్ది టన్నుల చెత్త సముద్ర గర్భంలో కలిసిపోయి కాలుష్య కారకాలు పెరిగిపోతున్నాయి.సముద్రాలలో పడేసిన ప్లాస్టిక్ భూమిలో కరగక ఈప్లాస్టిక్ కాలుష్యకారకంగా తయారై సముద్రంలో ఉన్న చేపలు ఇతర జీవరాసులు అంతరిస్తున్నాయి. నీటి కాలుష్యం వల్ల జీవజాతులు అంతరించిపోవడం వల్ల జీవావరణం పర్యావరణం దెబ్బతింటుంది. సముద్రాలను రక్షించే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఉదాసీనతను నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయి. ప్రభుత్వాల చర్యలు తుతు మంత్రంగా వుండడం గమనార్హం. సముద్ర రక్షణ దినోత్సవం రోజు ప్రభుత్వాలు సముద్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి 45దేశాలకు చెందిన ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తుంది. బ్రెజిల్‌లోని రియో డిజనిరో నగరంలో 1992 ఐక్యరాజ్యసమితి సముద్రాలపై అవగాహన పెంచడానికి సదస్సును నిర్వహించింది. 2008లో తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది. 2025 ప్రపంచ సముద్ర దినోత్సవం థీమ్ 'మనసముద్రం మన బాధ్యత' మన అవకాశం. ఈఏడాది అంతర్జాతీయ సముద్ర దినోత్సవం థీమ్‌గా ఎంపిక చేశారు. ఇది 2025 సెప్టెంబర్ 25న జరిగే ప్రపంచ సముద్ర దినోత్సవ వేడుకలతో ముగుస్తుంది. ప్రభుత్వాలు పౌర సమాజం సముద్ర జలాల రక్షణను విస్మరిస్తునాయి.సముద్రపు నీరు కలుషితానికి గురిఅవుతుంది. చాలా దేశాల్లో వ్యర్థాలను సముద్రంలో కలుపుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో సముద్రం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం సముద్రం ద్వారా రవాణా జరుగుతుంది. పర్యావరణానికి అతి తక్కువ హాని కలిగించే రవాణా విధానం సముద్రాలపై జరిగే షిప్పింగ్ గుర్తింపు పొందడం గమనార్హం.ప్రపంచంలోనే రోజువారి రొట్టె తయారు చేయడానికి అవసరమైన ధాన్యాన్ని ఓడ ద్వారా మాత్రమే రవాణా చేయగలం. షిప్పింగ్ సముద్ర అంతరిక్షంలో పనిచేస్తున్న అతి పెద్ద రంగం సముద్ర పర్యావరణ పరిరక్షణకు షిప్పింగ్ ఉపయోగపడుతుంది. సముద్ర వనరుల నిర్వహణలో షిప్పింగ్ కీలక పాత్ర వహిస్తుంది.లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సముద్రాలు గొప్ప ఆహారవనరు. సముద్రం అనేక జాతులకు నిలియంగా వెలిసింది. వాతావరణాన్ని నియంత్రిస్తుంది. ఉష్ణోగ్రతలను భూతాపాన్ని నియంత్రించే శక్తి సముద్రాలకు ఉన్నాయి. బీచ్‌లో వంటి నీటి వనరుల చుట్టు మన అజాగ్రత్త వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. దీంతో సముద్రంలోని అనేక వేలజీవరాశులు మరణిస్తున్నాయి. ప్రకృతి విపత్తులు జరిగే అవకాశంఉంది. ప్రజలకు ఈ



విషయాలపై అవగాహన కల్పిస్తారు. సముద్రాల సుస్థిర అభివృద్ధి ద్వారానే ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభివృద్ధి సాధనకు కృషి చేసే విధంగా సదస్సులు చర్చలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తారు.సముద్రం కనీసం 50శాతంఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుందని ఐక్యరాజ్యసమితి డాటా తెలుపుతుంది. మహా సముద్రాలు 30శాతంకంటే ఎక్కువ కార్బన్డయాక్సైడ్‌ను గ్రహిస్తాయని,ఇవి గ్లోబల్ వార్మింగ్ ప్రభావం తగ్గిస్థాయిని రుజువు చేసింది. చెత్త 'మురుగు' 'చమురు' లీకేజీ అవకాశం ఉంది. ఈవిషయాలపట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి. ముందు జాగ్రత్తలు తీసుకునేట్లు చైతన్య పరచడం ప్రభుత్వాల బాధ్యత. సముద్రాలు ప్రపంచంలో కోట్లాది మందికి జీవనోపాధిని పౌష్టికాహారం అందిస్తూ జీవరాశుల మనుగడకు దోహద పడుతున్నాయి. ప్రపంచ పటంలో 3వంతులకు పైగా సముద్రాలు విస్తరించి ఉన్నాయి. అయినప్పటికీ కాలక్రమేణా అవి కాలుష్యంబారిన పడుతున్నాయి. మానవుడు సముద్ర జలాలను కలుషితం చేస్తూ సముద్ర జీవుల మనుగడకు ముప్పు ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్నాడు.సామాజిక ఆర్థికవేత్తల ఆందోళన. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతుంది. ప్లాస్టిక్ సంచులు ఇతర వస్తువులు పర్యావరణానికి హాని చేస్తున్నాయని అందరికీ తెలిసినా వాటి వినియోగాన్ని నియంత్రించ డానికి సమగ్రమైన చర్యలు ప్రభుత్వాలు తీసుకోకపోవడం పౌరుల్లో ప్లాస్టిక్ వల్ల వచ్చే ప్రమాదాల గురించి అవగాహన లేకపోవడం ప్లాస్టిక్ వినియోగంలో ప్రపంచ మానవాళితాను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుకునట్టుగా వ్యవహరిస్తున్నారని సామాజిక ఆర్థికశాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవ శరీర నిర్మాణంలో ప్రోటీన్లు కీలకపాత్ర వహిస్తాయి. అలాంటి ప్రోటీన్లను అందజేసే సత్తా ఒక సముద్ర జీవులకే ఉంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం సముద్రాలలో ఐదు ట్రిలియన్ మైక్రోప్లాస్టిక్ ఉన్నాయని వీటిని సముద్ర జీవులు( చేపల వంటివి) మింగడం వాటిని మనం ఆహారంగా తీసుకోవడంతో పలువురు క్యాన్సర్ల బారినపడుతున్నారని వైద్య ఆరోగ్యసర్వేలు తెలియజేస్తున్నాయి. 2025 సంవత్సరం నాటికి సముద్రాలలో ప్లాస్టిక్ చేపల నిష్పత్తి ఒకటి నిష్పత్తి 1:3గా ఉంటుందని అంచనాలు తెలుపుతున్నాయి. అనేక దేశాలు వ్యర్థ జలాలను సముద్రంలోకి విచక్షణ రహితంగా వదులుతున్నాయి. త్వరలో విశ్వవ్యాప్తంగా సముద్రంలో కలుస్తున్న డ్రైనేజీ వాటర్‌లో 70శాతం శుద్ధి చేయనందున సముద్ర జలాలు కలుషితమవుతున్నాయి. సముద్ర వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. దీనివల్ల ప్రతి ఏటా 13 మిలియన్ డాలర్ల నష్టం జరుగుతుంది. అని యు 'ఎన్ఇపి' అంచనా వేసింది. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్ర జలాల్లో పారవేస్తున్న దేశాల్లో భారత్, చైనా వాళ్ల ముందు వరసలో ఉండటం శోచనీయం. మన దేశంలో సాలీన ప్లాస్టిక్ వినియోగం 15 మిలియన్ టన్నులు. ఇది 2050నాటికి 20 మిలియన్ల టన్నులు అవుతంది. 2050 నాటికి సముద్ర జలాల్లోని ప్లాస్టిక్ వస్తువులను తొలగించకపోతే సముద్రాల్లో ఉండే చేపల బరువు కన్నా ప్లాస్టిక్ వ్యర్థాల బరువు ఎక్కువ ఉంటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో పశ్చిమబెంగాల్లో రోడ్లనిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగిస్తున్నారు.వీటిపై మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది.మనకన్నా అభివృద్ధిలోఆర్థికంగా వెనకబడిన దేశాలైన బాంగ్లాదేశ్ రువాండా కీన్యాయలో ప్లాస్టిక్ బ్యాగుల తయారీ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాయి. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి. ఇకనైనా సముద్ర జలాల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలను వదలడం ఆపకపోతే చేపల కన్నా ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ ఉండేప్రమాదంఉంది.ప్లాస్టిక్ వినియోగం మీద నిషేధం విధించాలి. పర్యావరణహిత వస్తు వినియోగాన్ని ప్రోత్సహించాలి.పర్యావరణహితకరమైన వస్తువుల వినియోగాన్నిప్రోత్సహించాలి. ప్రభుత్వాలు ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అమలుచెయ్యాలి. ప్రకృతిపర్యావరణ రక్షణకు సముద్రాల రక్షణకు సమగ్రమైన చట్టాలు రూపొందించి అమలు చెయ్యాలి. కడలిని రక్షించుకోవాలి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కడలిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమోతుందిఅన్న వాస్తవాన్ని గ్రహించిసముద్ర జలాలను కాలుష్యం కాకుండా తక్షణ కార్యాచరణ ప్రణాళికలను అమలుచెయ్యాలి. పౌరసమాజం 'మహిళా' యువజన, సామాజిక సేవాసంస్థలు,సముద్ర జలాల రక్షణ వినియోగం ప్రయోజనాల మీద ప్రజలకు అవగాహన కలిగించాలి. ●

# వలసదారులే లక్ష్యంగా ఇమ్మిగ్రేషన్ దాడులు

## కార్మికనేత సహా 45 మంది అరెస్టు



**లాస్‌ఏంజెల్స్, జూన్ 7:** అమెరికాలో వలసదారులే లక్ష్యంగా ఫెడరల్ ఏజెంట్లు చేపట్టిన దాడులు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. లాస్ ఏంజెలెస్‌లోని పలు ప్రాంతాల్లో నిన్న రెండు హోం డిపో ప్రాంగణాలు సహా, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెంట్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సోదాలకు వ్యతిరేకంగా వందలాది మంది ప్రజలు, వలసదారుల హక్కుల కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టారు. దీంతో అధికారులు, ప్రదర్శనకారుల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రముఖ కార్మిక సంఘ నాయకుడితో సహా 45 మందికి పైగా అరెస్టు అయ్యారు. వలసదారుల మానవతాహక్కుల కూటమి (సీహెచ్ఐఆర్ఎల్ఏ) ఆధ్వర్యంలో లాస్ ఏంజెలెస్ స్ట్రీట్‌లోని ఫెడరల్ భవనం సమీపంలో సుమారు 500 మంది ప్రదర్శనకారులు వలసదారులకు మద్దతుగా ప్లకార్డులు, జెండాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ఈ నిరసనను చట్టవిరుద్ధమైన సమావేశంగా ప్రకటించి, వెంటనే ఖాళీ చేయాలని, లేకపోతే అరెస్టులు తప్పవని హెచ్చరించింది. రెండు హోం డిపోలు, ఒక ఫ్యాషన్ డిస్ట్రిక్ట్ సంస్థ, ఒక డోనట్ షాపుతో పాటు మొత్తం ఏడు వేర్వేరు ప్రాంతాల్లో ఎలాంటి వారెంట్లు లేకుండా కనీసం 45 మందిని అదుపులోకి తీసుకున్నారని సీహెచ్ఐఆర్ఎల్ఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏంజెలికా సలాస్ ఆరోపించారు. మన రాజ్యాంగ హక్కులు, చట్టపరమైన ప్రక్రియ ఉల్లంఘనకు గురైతే, ఎవరి హక్కులైనా ఉల్లంఘించబడవచ్చని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మీరు వలసదారు కానందున సురక్షితంగా ఉన్నారని అనుకుంటే, మన దేశంలో జరుగుతున్నది అపూర్వమైనదని నేను మీకు చెప్పాలనుకుంటున్నానని ఆమె హెచ్చరించారు. శాన్ డియాగోలోని ఓ రెస్టారెంట్‌లో జరిగిన ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఘటన తర్వాత ఈ నిరసనలు చెలరేగాయి. అలాగే, మిన్నియాపాలిస్‌లో ఫెడరల్ ఏజెంట్లు లాటినో కమ్యూనిటీలోకి ప్రవేశించినప్పుడు ఇలాగే నిరసనలు వెంటాడాయి. అయితే, తాము ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం కాకుండా, క్రిమినల్ దర్యాప్తునకు సంబంధించిన విషయమై వచ్చామని అధికారులు అప్పుడు స్పష్టం చేశారు. లాస్ ఏంజెలెస్‌లోని నిరసనల సమయంలో, కొందరు ఆందోళనకారులు ఫెడరల్ భవనంపై గ్రాఫిటీ వేశారని, దీనికి ప్రతిగా పోలీసులు పొగ బాంబులు ప్రయోగించారని లాస్ ఏంజెలెస్ టైమ్స్ నివేదించింది. సర్వీస్ ఎంప్లాయిస్ ఇంటర్నేషనల్ యూనియన్ (ఎస్ఈఐయూ) కాలిఫోర్నియా ప్రెసిడెంట్ డేవిడ్ హ్యుయెర్టా అరెస్టుతో నిరసనలు మరింత తీవ్రరూపం దాల్చాయి. లాస్ ఏంజెలెస్ ఫెడరల్ భవనం వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడి, ఇమ్మిగ్రేషన్ అధికారుల దాడులను ఖండిస్తూ, హ్యుయెర్టా విడుదలను డిమాండ్ చేశారు.

దాడులను రికార్డు చేస్తున్న సమయంలో హ్యుయెర్టా గాయపడ్డారని, ఫెడరల్ ఏజెంట్ల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారని కార్మిక సంఘం తెలిపింది. 58 ఏళ్ల హ్యుయెర్టాకు ఆసుపత్రిలో వైద్య చికిత్స అందించిన అనంతరం సెంట్రల్ ఎల్ఏలోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. నాకు జరిగింది నా గురించి కాదు, ఇది చాలా పెద్ద విషయమని ఆసుపత్రి నుంచి హ్యుయెర్టా ఒక ప్రకటన విడుదలచేసారు. కష్టపడి పనిచేసే ప్రజలు, మన కుటుంబ సభ్యులు, మన సమాజ సభ్యులను నేరస్థులుగా పరిగణిస్తున్నారు. ఈ అన్యాయాన్ని మనం అందరం కలిసికట్టుగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు.



# ముర్షిదాబాద్ అల్లర్లపై ఛార్జిషీట్

## 13 మంది కీలక నిందితులపై అభియోగాలు

## 60 ఎఫ్ఐఆర్‌లు, 300 మంది అరెస్టు

**కోల్‌కత్తా, జూన్7:** బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించి పోలీసులు 13 మందిపై ఛార్జిషీటు దాఖలుచేసారు. ముర్షిదాబాద్‌లోని జఫరాబాద్ హింసకు సంబంధించి ఒక తండ్రి కొడుకులు ఇద్దరూ మరణించారు. హరగోబిందోదాస్(74), చందన్‌దాస్(40)లు ఈ హింసలో చనిపోయారు. ధులియన్ సూతీ షంషేర్‌గంజ్ మతపరమైన హింసకు సంబంధించిన ఘర్షణల్లో వీరు చనిపోయారు. వక్ఫ్ సవరణ చట్టం 2025పై తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తూ ఈ ప్రదర్శనలు చేసారు. దీనితో ఆప్రాంతంలో కేంద్ర సాయుధ బలగాలను మొహరించి శాంతిభద్రతలను సమీక్షించారు. ఇందుకు సంబంధించి నేరం జరిగిన 55 రోజుల్లోనే తాము ఛార్జిషీటును దాఖలుచేసామని, ఈ నేరంలో 13 మంది వ్యక్తులప్రమేయం ఉందని తాము నిరూపించగలమని పోలీసులు తెలిపారు. ఈ హింస తర్వాత పోలీసులు సుమారు 300 మందికిపైగా అరెస్టులుచేసారు. అంతేకాకుండా 60కిపైగా ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేసారు. ముర్షిదాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఈకేసులు నమోదయ్యాయి. మృతుడు దాస్ నివసిస్తున్న బెట్‌బోనా గ్రామం ముష్కరులు టార్గెట్ చేసారు. దీనికితోడు దాస్ నివాసం టార్గెట్ అయింది. ప్రధాన ద్వారం బద్దలుకొట్టారు. చందన్‌దాస్, హరగోవిందోదాస్‌ను బయటికి ఈడ్చుకెళ్లి వారిపై గొడ్డలితో దాడులు చేసారు. వారు చని పోయేంత వరకూ వేచిచూసి అప్పుడు ముష్కరులు వెళ్లినట్లు తేలింది. ఆందోళనకారులు కొన్ని ఆస్తులను దగ్ధంచేస్తే మంటలు కొనసాగేందుకు వీలుగా ఆప్రాంతంలో నీటిసరఫరాలను కూడా బంద్ చేసినట్లు తేలింది.

స్థానిక తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు మెహబూబ్ ఆలమ్, ధూలియన్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్‌ల డైరెక్షన్‌లోనే ఈ దాడులుజరిగినట్లు నిజనిర్ధారణ కమిటీ తేల్చింది. గతనెల 21వ తేదీ ఈ టీమ్ హైకోర్టుకు నివేదికి వచ్చింది. రాష్ట్రపోలీసులు అచేతనంగా వ్యవహరించారని, యూనిఫామ్ సిబ్బంది తక్షణమే స్పందించకపోవడం వల్లనే ఇద్దరి హత్య జరిగిందన్నారు. మొత్తం 113 ఇళ్లు దారుణంగా దెబ్బతిన్నాయని, బెట్‌బోనా గ్రామంలో దుండగులు రెచ్చిపోయి విధ్వంసం సృష్టించినట్లు కమిటీ నివేదిక ఇచ్చింది.

# మహారాష్ట్రలో 'ప్రజాస్వామ్య రిగ్గింగ్'

### మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిన బిజెపి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణలు

### తీవ్రంగా స్పందించిన బిజెపి



**న్యూఢిల్లీ, జూన్ 7:** మహారాష్ట్రలో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు ఆ ఎన్నికలు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. బీహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని విమర్శించారు. దీనిపై బిజెపి కౌంటర్ ఇచ్చింది. ఎన్నికల్లో అక్రమాలు ఎలా? అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఒక ఉదాహరణ. ఎన్నికల కమిషన్ నియామకం, నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చరనయలకు పాల్పడ్డారు. బిజెపి ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్ద కష్టం కాదు. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్‌లాంటిది. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు. కానీ అలాంటి గెలుపు వ్యవస్థలను దెబ్బతీస్తుంది. ఎన్నికల ఫలితాలపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. ప్రజలంతా ఆధారాలను గమనించి సమాధానాల కోసం డిమాండ్ చేయాలి. ఎందుకంటే మహారాష్ట్ర తర్వాత బీహార్ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత బిజెపికి ఓటమి భయం ఎక్కడుంటుందో అక్కడ ఇవే పునరావృతం అవుతాయి. మ్యాచ్‌ఫిక్సింగ్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విషం లాంటివి' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇవే అంశాలను ఆయన ఓ జాతీయ మీడియా కాలమ్‌లో ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై బిజెపి తీవ్రంగా స్పందించింది. ఇసి చాలాసార్లు వివరంగా చెప్పినా రాహుల్‌గాంధీ మళ్లీ దేశంలోని వ్యవస్థలను బూచిగా చూపే పనిలో ఉన్నారని మండిపడింది. మహారాష్ట్ర శాసనసభకు 288 సీట్లు ఉన్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బిజెపి, శివసేన, ఎన్‌సిపి కూటమి 235 సీట్లు గెలుచుకుంది. ఒక్క కమలం పార్టీకే 132 స్థానాలు దక్కాయి. మరోవైపు ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

## ఛాతెన్‌లో చిక్కుకుపోయిన 76మందిని ఆర్మీ ఎయిర్‌లిఫ్టింగ్




**గ్యాంగ్‌టక్, జూన్ 7:** సిక్కింలో సంభవించిన భారీ వరదలకుగాను ఛాతెన్ ప్రాంతంలో చిక్కుకుపోయిన సైనికుల్లో 76 మందిని హెలికాప్టర్ల సాయంతో రక్షించారు. కొండచరియలు విరిగి పడటం భారీ వర్షాల కారణంగా రహదారులన్ని మూసుకుపోయాయి. రాకపోకలకు తావులేని తరుణంలో ఆర్మీ సిబ్బందిని రక్షించేందుకు రంగంలోని వైమానికదళ హెలికాప్టర్లు వచ్చాయి. ఈప్రాంతంలో ఇతరత్రా చిక్కుకుపోయిన యకుకులను కూడా తరలించామని ఆర్మీ సిబ్బంది చెప్పారు. ఎంఐ 17 హెలికాప్టర్లద్వారా మొత్తం ఈ తరలింపు కార్యక్రమం పూర్తిచేసామని ఛాతెన్‌నుంచి పాక్యాంగ్‌గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు వీరందరినీ తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలకు గురయిన ఈ ప్రాంతంలో మొత్తం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో ఉన్నట్లు రాష్ట్రప్రభుత్వం తెలిపింది. ఉత్తర సిక్కింగ్ ప్రాంతం భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నది. లాచెన్, లాచుంగ్, ఛుంగ్ థాంగ్ పట్టణాల్లో సుమారు 1600 మందికిపైగా యాత్రీకులు చిక్కుకుపోయారు. వారందరినీ రాష్ట్రప్రభుత్వం హెలికాప్టర్ల సాయంతో రక్షించింది. కాగా ఈ ప్రళయంలో ముగ్గురు ఆర్మీ సిబ్బంది చనిపోయారు. మరో నలుగురు గాయపడ్డారు. వీరుకాకుండా ఆరుగురు సైనికులు ఆచూకీ గల్లంతయింది. వీరి ఆచూకీకోసం ఇతర బృందాలు విస్తృత గాలింపు చర్యలు చేపట్టాయి.

## అసోంలో విద్రోహ చర్యలకు పాల్పడుతున్న మరో ఇద్దరు అరెస్టు

**గువాహతి, జూన్ 7:** జాతివ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న అభియోగాలపై మతవిద్వేషాలను రెచగొడుతున్నారని మరో ఇద్దరిని అస్సాం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో ఒక్క అసోంలోనే పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత దేశవ్యతిరేక వ్యాఖ్యలుచేసి అరెస్టు అయిన వారి సంఖ్య 90కి పెరిగింది. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ దేశవిద్రోహక చర్యలను సహించేదిలేదని, మతవిద్వేషాలకు పాల్పడేవారిని ఉపేక్షించబోమని స్పష్టం చేసారు. శ్రీరాముడిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు గాను ఒక వ్యక్తిని గోల్‌పారా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తిని మతవిద్వేషాలు రెచ్చగొట్టారని కామరూప్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారత్ వ్యతిరేక నిరసనలపై అస్సాం పోలీసులు ఉక్కుపాదం మోపారు. పాకిస్తాన్ అనుకూల చర్యలను సహించేదిలేదని ఇప్పటికే సీఎం హెచ్చరించారు.

### రాహుల్ కోసం ప్రత్యేక మరుగుదొడ్డి

## ఇలా నిర్మించి.. అలా తీసేశారు!




**పాట్నా, జూన్ 7:** లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మోంటెన్ మ్యాన్‌గా పేరుగాంచిన దశరథ్ మాంఝీ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన సందర్భంలో జరిగిన సంఘటన ఇపుడు వైరల్ అవుతోంది. దీనిపై సర్వత్రా విమర్శలు కూడా వెల్లువెత్తాయి. రాహుల్ గాంధీ, అధికారుల కోసం కేవలం రెండు గంటల్లో మాంఝీ ఇంటి బయట ఓ వీఐపీ మరుగుదొడ్డిని నిర్మించారు. ఆయన వెళ్లిపోగానే దాన్ని కూలగొట్టారు. రాహుల్ గాంధీ పర్యటనకు ముందు రాష్ట్ర ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా దశరథ్ మాంఝీ మట్టి ఇంటి వెలుపల ఓ అత్యవసర వీఐపీ మరుగుదొడ్డిని నిర్మించారు. కేవలం రెండు గంటల్లోనే ఇది సిద్ధమైంది. అయితే, రాహుల్ గాంధీ ఆ గ్రామం నుంచి తిరిగి వెళ్లిన వెంటనే అధికారులు ఆ మరుగుదొడ్డిని తొలగించారు. చారిత్రక నేపథ్యం ఉన్న మాంఝీ కుటుంబానికి శాశ్వత మరుగుదొడ్డి సౌకర్యం కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం, నేతల పర్యటనల కోసం తాత్కాలిక హంగులు చేయడంపై పలువురు ప్రశ్నలు లేవనెత్తారు. దశరథ్ మాంఝీ మనవరాలు అన్షు కుమారి తమ కుటుంబం ఎదుర్కొంటున్న దుస్థితిని వివరించారు. 2015లో ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్డిని రోడ్డు నిర్మాణం కోసం కూల్చివేశారని, అప్పటి నుంచి గత పదేళ్లుగా తమకు మరుగుదొడ్డి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా మాంఝీ కుమారుడు భగీరథ్ మాంఝీ రెండు ప్రధాన డిమాండ్లను ఆయన ముందుంచారు. ప్రస్తుతం తాము నివసిస్తున్న మట్టి ఇంటి స్థానంలో పక్కా ఇల్లు నిర్మించాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బోధ్ గయ స్థానం నుంచి పోటీ చేసేందుకు అన్షు కుమారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని వారు కోరారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు చెప్పిన సమస్యలను రాహుల్ గాంధీ సావధానంగా విన్నారు. వారి విజ్ఞప్తులను పార్టీ పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు. బీహార్‌లో దళిత వర్గాలతో సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతోనే ఈ పర్యటన చేపట్టిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తన గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు కొండను తొలిచి రహదారి నిర్మించిన దశరథ్ మాంఝీ స్ఫూర్తిని, ఆయన ప్రతీకను రాజకీయంగా వాడుకునే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారు.

# ట్రంప్‌తో వివాదం.. మస్క్‌కు రష్యా బంపర్ ఆఫర్!



**మాస్కో, జూన్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య బంధం బీటలు వారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మస్క్‌కు రష్యా బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ దేశంలో పొలిటికల్ అసైలమ్‌లో ఉండేందుకు మస్క్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొంది. రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ ఛైర్మన్ దిమిత్రి నోవికోవ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మస్క్ పూర్తిగా భిన్నమైన ఆట ఆడతారని నేను అనుకుంటున్నా. ఆయనకు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదు. ఒకవేళ అలా చేయాలనుకుంటే రష్యా సహకరిస్తుంది' అని పేర్కొన్నారు. ఎడ్వర్డ్ స్నోడెన్ లాగానే మస్క్‌కు రష్యాలో రాజకీయ శరణార్థిగా అవకాశం కల్పిస్తారా అని అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. అమెరికాకు చెందిన స్నోడెన్‌ను రాజకీయ శరణార్థిగా పరిగణిస్తూ రష్యా ఆశ్రయం కల్పించింది. ఈ సందర్భంగా తర్వాత ఎన్నికల్లో డెమోక్రట్లు రావాలని మస్క్ కోరుకోవడం లేదని తాను అనుకుంటున్నానని దిమిత్రి తెలిపారు. కాగా.. ట్రంప్, మస్క్‌ల మధ్య నెలకొన్న వివాదంపై జోక్యంచేసుకునేందుకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ నిరాకరించారు. ఇది యుఎస్ సమస్య అని, తమకు ఇందులో జోక్యం చేసుకొనే ఉద్దేశం లేదని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడే స్వయంగా ఈ సమస్యను పరిష్కరించుకుంటారని తాము భావిస్తున్నట్లు తెలిపారు.
మే నెలలో తీసుకొచ్చిన రిపబ్లికన్ ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడంతో ట్రంప్‌తో దూరం పెరిగింది. ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసుకున్నారు. ఈ క్రమంలో మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమంటూ ఎక్స్‌లో తన ఫాలోవర్లను ప్రశ్నించారు. ఇక, ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడు, గతంలో శ్వేతసౌధం సలహాదారుడిగా పనిచేసిన స్టీవ్ బెనాన్ మస్క్‌ను ఓ అక్రమ వలసదారుగా పేర్కొన్నారు. వెంటనే ఆయనను దేశంనుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పేస్‌ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




### చార్‌ధామ్ యాత్రకువెళ్లే హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్

## పైలట్‌కు స్వల్పగాయాలు, యాత్రికులు సురక్షితం

**రుద్రప్రయాగ్, జూన్ 7:** కేదార్‌నాథ్‌కు వెళుతున్న హెలికాప్టర్ సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ జరిగింది. రుద్రప్రయాగ్ జిల్లాలోని హైవేపైనే లాండ్ అయింది ఉత్తరాఖండ్‌లోని సిర్సి హెలిపాడ్‌నుంచి టేకాఫ్ తీసుకున్న హెలికాప్టర్ కేదార్‌నాథ్‌కువెళ్లాల్సి ఉండగా సాంకేతిక సమస్య తలెత్తడంలో వెంటనే ఎమర్జెన్సీ లాండింగ్‌చేసారు. దీనితో రోడ్డుపైనే ఉన్న ఖాళీ స్టేషనరీ లారీకి హెలికాప్టర్ వెనుక భాగం తగిలి కొంతమేర దెబ్బతిన్నది. అందులో ప్రయాణిస్తున్న ఆరుగురితోపాటు పైలట్‌కూడా సేఫ్‌గానే ఉన్నారు. ఇటీవలికాలంలో చార్‌ధామ్ రూట్‌లో హెలికాప్టర్ ట్రిప్‌లలో జరుగుతున్న ప్రమాదాల్లో తాజాగా జరిగింది. ఎడబ్ల్యు119 కెస్ట్రెల్ ఏవియేషన్‌సంస్థ 12.52 గంటలకు రుద్రప్రయాగ్‌జిల్లాలోని బదాసు ప్రాంతంలో ఉన్న హెలిపాడ్‌నుంచి ప్రారంభం అయింది. పైకి లేచిన వెంటనే సాంకేతిక సమస్యను గుర్తించిన పైలట్ వెంటనే అత్యవసర లాండింగ్‌చేయడంతో హైవేపై ఆగి ఉన్న స్టేషనరీ కార్‌కు తగిలి కొంత భాగం దెబ్బతిన్నది. ఐదుగురుప్రయాణీకులు సురక్షితమే కానీ పైలట్‌కు మాత్రం స్వల్పగాయాలయ్యాయి. పైలట్‌కు ఎంతో అనుభవం ఉందని డిజిసిఎ ప్రకటించింది. అందువల్లనే సురక్షితంగా హైవేపైనే ల్యాండ్ కాగలిగిందని వెల్లడించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం హెలిపాడ్‌నుంచి టేకాఫ్ కాగానే పైలట్‌కు నియంత్రణ స్టక్ అయినట్లు అనుమానించారు. దీనితో వెంటనే బలంగా ల్యాండింగ్ చేసేందుకు నిర్ణయించి హెలిపాడ్‌కు సమీపంలోనే ఉన్న రోడ్డుపై ల్యాండింగ్‌చేసారని డిజిసిఎ వివరణ ఇచ్చింది. పైలట్‌కు స్వల్పగాయాలయ్యాయి. అలాగే వెన్నునొప్పి కూడా ఉండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు డిజిసిఎ చెప్పింది. ఎయిర్‌సేఫ్టీ డైరెక్టరేట్ టీమ్ ప్రమాదం అధ్యయనం కోసం సంఘటన ప్రాంతానికి వెళ్లింది. గతంలో కూడా కేస్ట్రెల్ ఏవియేషన్ హెలి కాప్టర్ ప్రమాదం జరిగి ఉత్తరాఖండ్ సివిల్‌ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఫైనాన్స్ కంట్రోలర్ అమిత్ సైని మృతికి కారణం అయింది. ఆ సంఘటనతో సంస్థ కార్యకలాపాలను డిజిసిఎ సస్పెండ్ చేసింది. బాధితుల్లో టిడిపి అనంతపూర్ ఎంపి జి లక్ష్మీనారాయణ సోదరి ఎం వేదవతి కూడా ఉన్నారు.

### ట్రంప్-జిన్‌పింగ్ ఫోన్‌కాల్ వేళ..

## లండన్‌లో యుఎస్-చైనా వాణిజ్య చర్చలు



**వాషింగ్టన్, జూన్ 7:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా–చైనా తమ వాణిజ్య వివాదాలను తగ్గించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనా ప్రతినిధులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సలహాదారుల మధ్య సోమవారం లండన్‌లో వాణిజ్య చర్చలు జరగనున్నాయి. తమ దేశం తరఫున ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్, వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్, వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ పాల్గొంటారని ట్రంప్ వెల్లడించారు. అలాగే ఈ సమావేశం బాగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడిన తర్వాత ఈ చర్చల ప్రకటన రావడం గమనార్హం.
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనిని ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. ఆ పరిణామాలతో అమెరికా జిడిపిలో క్షీణత కనిపించింది. చైనా విషయానికొస్తే అమెరికాకు గత నెలలో ఎగుమతులు భారీగా తగ్గడంతో, ఆ దేశ తయారీ పరిశ్రమపై ప్రభావం పడింది. చైనా ఫ్యాక్టరీల కార్యకలాపాలు 16 నెలల క్షీణతకు చేరాయి. దాంతో ఇరు దేశాలూ వాణిజ్య యుద్ధంలో సంధికి వచ్చాయి.
వాణిజ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి, మరిన్ని చర్చలు జరిపే నిమిత్తం టారిఫ్ యుద్ధానికి 90 రోజుల విరామం ఇస్తున్నట్లు ప్రకటించాయి. జెనీవాలో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రకటనలు వెలువడిన సంగతి తెలిసిందే. 'చైనాతో మంచి భేటీ జరిగింది. చాలా విషయాలు చర్చకు వచ్చాయి. కొన్నింటిపై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. రెండు దేశాలకు ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవాలనే మేం కోరుకుంటున్నాం. మంచి పురోగతి లభించింది' అని ఆయన రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలో లండన్‌లో మరోసారి చర్చలు జరగనున్నాయి. ఈ విషయాన్ని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

## చార్టర్డ్ విమానం జాప్యంతో రోగికి ప్రాణదానం

### మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్‌షిండే మానవతా దృక్పథం



**జలగాంవ్,జూన్ 7:** మహారాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ప్రయాణించాల్సిన ఛార్టర్ విమానం ఆలశ్యంగా బయలుదేరింది. తన పని వేళలు ముగిసాయని, తొమ్మిది గంటల షిఫ్ట్‌కు సంబంధించి 8.45 గంటలు పూర్తయినందున ఉన్నతాధికారుల అనుమతులు అవసరం ఉంటుందని పైలట్ స్పష్టం చేయడంతో విమానం బయలుదేరడంలో జాప్యం జరిగింది. చివరకు అన్ని అనుమతులు క్లియరెన్సులు రావడంతో రాత్రి 9.45 గంటలకు జలగాంవ్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరింది. అయితే పైలట్ ఆలశ్యం చేయడంవల్ల ఒక కిడ్నీరోగికి జీవన దానం చేసినట్లయింది. షిండే కార్యాలయానికి ఒక అత్యవసర సందేశం రావడం, కిడ్నీ రోగిని అత్యవసరంగా ముంబయికి తరలించాల్సి ఉందని, శీతల్‌బొరాడే అనే మహిళ కిడ్నీ వైఫల్యంతో చికిత్సకోసం ఆమె వెళ్లాల్సిన విమానం మిస్ అయిందని ఆమె ముంబయి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి అందింది. సమాచారం అందుకున్న వెంటనే షిండే స్పందించి తనతో వస్తున్న ఇద్దరు పార్టీ కార్యకర్తల సీట్లను వారికిచ్చారు. దీనితో రోగి శీతల్ బొరాడేతోపాటు ఆమెభర్తను తన విమానంలోనే ముంబయికి తీసుకువచ్చారు. అంతేకాకుండా ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా ఆసుపత్రికి తరలించేందుకు వీలుగా అత్యవసర అంబులెన్సును ఎయిర్‌పోర్టులో సిద్ధంచేయడంతో శీతల్ వెనువెంటనే ఆసుపత్రికి చేరవడం వల్ల ఆమెకు ప్రాణదానం చేసినట్లయింది. రాష్ట్ర జలవనరుల మంత్రి గిరిష్ మహాజన్‌నుంచి ఈ సందేశం షిండే కార్యాలయానికి వచ్చింది. ఆ సమాచారం వెంటనే పాస్‌ఆన్ చేయడంతో రోగికి షిండే ప్రాణదానం చేసారని, ఆజంట డిప్యూటిసిఎంను దేవుడిగా అభివర్ణించారు. నిజానికి విమానం బయలుదేరడంలో జరిగిన జాప్యం ఒక రోగి జీవితాన్ని కాపాడిందని, షిండే ప్రదర్శించిన మానవతా దృక్పథం నేటితరం నేతలకు ఆదర్శనీయమని నీటిసరఫరా, పారిశుధ్యనిర్వహణశాఖమంత్రి గులాబ్‌రావ్‌పాటిల్ అన్నారు.

# సంబంధం లేకపోయినా..నైతిక బాధ్యతతో వైదొలగుతున్నాం

### కెఎస్‌సిఎ కార్యదర్శి, కోశాధికారి రాజీనామా



**బెంగళూరు, జూన్ 7:** కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ. శంకర్, కోశాధికారి ఇ.ఎస్ జైరామ్‌లు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్సీబీ ఐపిఎల్ విక్టరీ పేరేడ్‌లో జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోయి 50 మందికిపైగా గాయాలపాలయిన సంఘ టనకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. వీరిద్దరు ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదలచేసారు. కెఎస్‌సిఎ అధ్యక్షుడికి తాము లిఖితపూర్వక రాజీనామాలను రెండురోజుల ముందే అందజేసినట్లు తెలిపారు. గడచిన రెండు రోజులుగా అనుకోని సంఘటనలు జరిగాయని, అనూహ్యంగా జరిగిన సంఘటనలు కెఎస్‌సిఎ ప్రతిష్టను దెబ్బతీసినట్లు భావిస్తున్నామన్నారు. అందువల్లనే నైతిక బాధ్యతగా తమ పదవులకు రాజీనామాలుచేయాల్సివచ్చిందని ప్రకటించారు. కర్ణాటకక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురామ్‌భట్ ,కార్యదర్శి శంకర్, కోశాధికారి జయరామ్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ గేట్ మేనేజ్‌మెంట్, జనబాహుళ్యాన్ని నియంత్రించే బాధ్యత కెఎస్‌సిఏది కాదని, ఆర్సీబీ ఐపిఎల్ వేడుకల నిర్వహణకు విధానసౌధ వద్దనిర్వహణకు అనుమతులు కోరామని చెప్పారు. విధానసౌధ వద్ద సన్మాన కార్యక్రమం ఎలాంటి సంఘటనలు లేకుండా ముగిసిందని చిన్నస్వామి స్టేడియం బయట మాత్రం భారీ ఎత్తున ఫ్యాన్స్ రావడంవల్లనే తొక్కిసలాట జరిగిందని అన్నారు. ఆర్సీబీ సోషల్‌మీడియా ఆహ్వానంతోనే లక్షలాదిగా అభిమానులు తరలివచ్చినట్లు కెఎస్‌సిఎ వెల్లడించింది. అలాగే ముందుగా అనుకున్నట్లు విక్టరీ పేరేడ్‌ను రద్దుచేసామని, అయితే స్టేడియంలోపల కార్యక్రమం మాత్రం సజావుగానే ముగిసిందని, తొక్కిసలాట స్టేడియం బయట మాత్రమే జరిగిందని వారు హైకోర్టుకు ఇచ్చిన పిటిషన్‌లో వెల్లడించారు.

# దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో యోగాంధ్ర 2025

## - భక్తులను ఇబ్బందికి గురిచేయరాదు: సిబ్బందికి సెక్యూరిటీకి ఇఓ హెచ్చరికలు



యోగాంధ్ర 2025లో యోగాభ్యాసంలో ఈవోతో సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, జూన్ 7, ప్రభాతవార్త :** శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శ్రీ స్వామి అమ్మవార్ల సన్నిధిలో శనివారం ఉదయం మహా మండపంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "యోగాంధ్ర 2025" కార్యక్రమం 300 మందితో నిర్వహించడమైనది.ఆలయ ఈవో వికె శీనానాయక్ కేశఖండనశాల సిబ్బందిపై ఇటీవల వచ్చిన ఫిర్యాధుల మేరకు భక్తుల నుండి తలనీలాలు తీసే సిబ్బంది అధిక రుసుము డిమాండ్ చేయరాదని దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులను ఇబ్బందులకు గురిచేస్తే విధుల నుండి తొలగిస్తామని, ఉద్యోగం లేని రోజున ఎలాంటి పరిస్థితి ఎదుర్కొంటామో సిబ్బంది పరిశీలన చేసుకోవాలని హెచ్చరించారు. పవిత్ర ఇంద్రకీలాద్రి క్షేత్రానికి వచ్చే భక్తులను గౌరవిస్తే దేవస్థానానికి మంచిపేరు వస్తుందని ఆలయ ఈవో వికె శీనానాయక్ మహామండపం 6వ అంతస్తులో సెక్యూరిటీ సిబ్బందితో జరిగిన సమావేశంలో తెలిపారు. యాంత్రికంగా పనిచేయకుండా ఆలయ ప్రతిష్టను కాపాడాలని, దుర్గాఘాట్‌లో విచ్చలవిడిగా షాంపులు సబ్బులు వాడి నది పవిత్రత దెబ్బతీస్తుంటే, విధుల్లో ఉన్న సెక్యూరిటీ శానిటేషన్ సిబ్బంది చూస్తూ ఊరుకుంటూ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కొండపైన సెల్‌ఫోన్‌లతో భక్తులు హల్‌చల్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని, క్రింది స్థాయి నుండి ఈవో వరకు అందరికి సమిష్టి బాధ్యత ఉందని 1000 మంది సిబ్బంది ఉన్న ఇంద్రకీలాద్రిలో భక్తులతో ఎలా ప్రవర్తిస్తున్నామో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కొంతమంది వైఫల్యం దేవస్థానానికి చెడ్డపేరు తీసుకురాకూడదని సిబ్బందికి ఏవైనా అడ్డంకులు బెదిరింపులు వస్తే ఈవో దృష్టికి తీసుకురావాలని తెలిపారు. భక్తులతో మర్యాదగా మాట్లాడి దర్శనం ప్రసాదం అందేలా చేస్తే భక్తులు సంతోషిస్తారని ఆలయం బాగుంటే అందరం బాగుంటామని ఈవో వికె శీనా నాయక్ సిబ్బందికి ఆదేశాలు చేశారు.ఇంద్రకీలాద్రి వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు. శలవులు సందర్భంగా వచ్చి భక్తులకు సులభతరమైన క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విఐపి దర్శనం నిలుపుదల చేసి అన్ని క్యూలైన్లు సవ్యంగా నడిపించడం జరిగినది. ఎండ తీవ్రతకు వచ్చిన భక్తులకు నడచి భక్తులకు పాదాలు కాలకుండా నేల మీద మ్యాట్‌లపై నీటిని చల్లుట, త్రాగునీరు, మజ్జిగ పంపిణీ, అన్న ప్రసాద పంపిణీ, ఉచిత ప్రసాద పంపిణీ భక్తులందరికి అందేలా చర్యలు తీసుకున్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జగ్గయ్యపేట క్రీడాకారుల విజయదుందుభి

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా ఒంగోలులోని డాక్టర్ పనంద్ మినీ స్టేడియంలో నిర్వహించిన 12వ సబ్-జూనియర్, జూనియర్, సీనియర్, మాష్టర్స్ పవర్‌లిఫ్టింగ్, బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఐదుగురు క్రీడాకారులు విజయదుంధుభి మోగించారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ స్త్రీలు, పురుషుల విభాగాల్లో కూడా ద్వితీయస్థానాన్ని కైవశం చేసుకున్నారు. విజేతలు శనివారం జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈసందర్భంగా రాజగోపాల్ వారిని అభినందిస్తూ చిరు సత్కరించారు. మాష్టర్స్ గోల్డ్ మెడల్ అండ్ స్ట్రాంగ్ మెన్ టైటిల్ విజేత గంటా వెంకటేశ్వరరావు, సబ్‌జూనియర్స్ గోల్డ్ మెడల్, సీనియర్ విభాగంలో కాంస్య పతక విజేత ఎస్ ప్రవర్షిణి, జూనియర్ సిల్వర్ మెడల్, సీనియర్ సిల్వర్ మెడల్ విజేత జి నాగసాయిగీతిక, జూనియర్-సీనియర్ గోల్డ్ మెడల్, బలమైనమహిళల టైటిల్ విజేత ఎం తిరుపతమ్మ, సీనియర్ రజిత పతకం, కాంస్య పతకం విజేత ఎస్‌కె అబ్దుల్ వహాబ్‌లను ఎమ్మెలే రాజగోపాల్ ప్రశంసించారు.



పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలను అభినందిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆత్మసంరక్షణకు, ఆపదలోవున్న వారిని రక్షించేందుకు కర్రసాము ఎంతగానో ఉపయోగపడుతుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మిని బైపాస్ రోడ్డులోగల గౌతమబుద్ధ విహార్ ప్రాంగణంలో ధ్యాన్‌చంద్ అకాడమి ఆధ్వర్యంలో కోచ్ మన్నెం నరేష్ నెల రోజులపాటు బాలలకు వేసవి శిక్షణా తరగతుల్లో కర్రసాము నేర్పారు. శిక్షణలు పూర్తికాగా ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖ్యఅతిధిగా పాల్గొని కోచ్ నరేష్‌ను సన్మానించి, శిక్షణపొందిన బాలలను అభినందించారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ కర్రసాము భారతీయ సాంస్కృతిక యుద్ధకళ అని దీన్ని సాధన చేయటం ద్వారా శారీరక ధారుఢ్యంతోపాటు మానసికంగా కూడా ధృడత్వం సిద్ధిస్తుందన్నారు. కాగా ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నెపాగ ప్రఫుల్లశ్రీకాంత్, పట్టణ ప్రముఖులు అత్తులూరి వెంకటేశ్వరరావు, అత్తులూరి శ్రీనివాసరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్ టిడిపిలో టెన్షన్.. టెన్షన్..

## ఎమ్మెల్యే దగ్గుపాటి, సుధాకర్ నాయుడు మధ్య ముదిరిన అసంతృప్తి జ్వాలలు

**అనంతపురం, జూన్ 7, ( ప్రభాతవార్త బ్యూరో)** ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురం అర్బన్ టిడిపిలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఇద్దరు నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి వెళ్ళాయి. మొన్న ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా టికెట్ తెచ్చుకొని గెలుపొందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, మరో టిడిపి నాయకుడు సుధాకర్ నాయుడు మధ్య విభేదాలు బగ్గు మంటున్నాయి. పార్టీ అధిష్టాన వర్గం ఇటీవల ఇద్దరినీ అమరావతిలో కూర్చోబెట్టుకొని సర్ది చెప్పినప్పటికీ తమకు జరుగుతున్న అన్యాయము, అభద్రతాభావం వల్ల టిడిపి నేత సుధాకర్ నాయుడు తన పట్టు వేయడం లేదు. జిల్లా పోలీస్ అధికారులను కలుస్తూ ఎమ్మెల్యే మద్దతుదారులపై ఫిర్యాదులు చేశారు. తనను చంపాలని హత్యకు కుట్రపడ్డారని, రేక్కీ కూడా నిర్వహించారని టిడిపి నేత సుధాకర్ నాయుడు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలు కూడా జిల్లా పోలీసు అధికారులకు సమర్పించారని చెబుతున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి , ఆయన వర్గీయులపై జిల్లా పోలీసు అధికారులకు ఏమి ఆధారాలు ఇచ్చాడు? ఇంకా ఏ విషయాలు చెప్పాడు అన్నది హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల్లోను, ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి తో కలిసి టిడిపి నేత సుధాకర్ నాయుడు ప్రయాణం చేస్తూ వచ్చాడు. వ్యాపార లావాదేవీలు కూడా ఉన్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మద్యం వ్యాపారంలో వచ్చిన గొడవలు, భూ వివాదాలపై ఎమ్మెల్యే వర్గీయులపై టిడిపి అధిష్టాన వర్గానికి టిడిపి నేత సుధాకర్ నాయుడు ఫిర్యాదు చేసి ఉంటాడని ఎమ్మెల్యే వర్గీయులలో అనుమా నాలు ఉన్నాయి.. ప్రధానంగా మద్యం వ్యాపారంలో ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది.. దాదాపు అనంతపురం నగరంలో 12 మద్యం షాపులను ఎమ్మెల్యే వర్గీయులు చేజిక్కించుకున్నారు. అలాంటి షాపులకు ఒక పేరు కూడా ఆ షాపుల వద్ద మద్యం కొని పి ఆర్ కోడ్ ద్వారా అమోంట్ తెలిస్తే ఒక పేరు వస్తుంది . దీన్నిబట్టి నేతలకు ఆ షాపులతో సంబంధం ఉందా లేదా అన్నది అట్లే అర్థమవుతుంది.. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుబాటి వర్గీయులతో టిడిపి నేత సుధాకర్ నాయుడు చేసిన మద్యం వ్యాపారంలో సుధాకర్ నాయుడు సొంతంగా దాదాపు 80 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు, ఇతర సన్నిహితుల ద్వారా మరికొంత మొత్తం కూడా పెట్టుబడి కింద పెట్టించినట్లు తెలుస్తోంది.. అయితే ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే వర్గీయులు తమకు లెక్కలు చూపడం లేదని, ఆదాయాన్ని పంచడం లేదని సుధాకర్ నాయుడు తన సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు తెలిసింది.

# మైనర్ బాలికపై ఏడాదిగా 14 మంది లైంగిక దాడి చేస్తుంటే ఎందుకు బయటకు రాలేదు?



## - రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, జూన్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఓ గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన ఘటన చూస్తుంటే ఇది అంబేద్కర్ రాసిన రాజ్యం అమలవుతున్న రాష్ట్రమా...రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతున్న దుర్మార్గపు ప్రపంచమా..? అనేది తెలియడం లేదని రాప్తాడు మాజి ఎంఎల్ఎ, వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా వై.ఎస్.ఆర్.సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగిరి మండలం ముందు నుంచి పరిటాల కబంధహస్తాల్లో ఉంది. 40 ఏళ్లుగా ప్రజాస్వామ్యం చూడని గ్రామం అది. అక్కడ పరిటాల వారు చెప్పిందే వేదం.... చేసిందే శాసనం.... అదే చట్టం.... అక్కడ అమలయ్యేది కేవలం పరిటాల రాజ్యాంగం. ఏకపక్షంగా పరిటాల కుటుంబానికి మద్దతు తెలిపే గ్రామం అది. ఆ గ్రామంలో సూడోనక్సలైట్లు ఉన్నారు. కిరాయి హత్యలు చేసేవారు ఉన్నారు. రౌడీషీటర్లు ఉన్నారు. వీరంతా పరిటాల సైన్యం. దళిత మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన ఊరిలో పరిటాల కుటుంబానికి పూర్తి ఆధిపత్యం ఉంది. ఒక దుర్మార్గుడు ఆ బాలికను బెదిరించి లొంగదీసుకుని వీడియో తీసి, ఆ వీడియోను బయటకు పెడతానంటూ బెదిరించి బలత్కారం చేశాడు. అంతటితో ఆగకుండా ఆ వీడియో చూపించి బ్లాక్‌మెయిల్ చేసి 14 మంది మైనర్ బాలికపై ఘోరంగా అత్యాచారం చేశారు. చివరకు వీడియో తీసిన వాడి తండ్రి కూడా ఆబాలికపై కన్నేసి బలత్కరించాడు. ఏడాదికాలంగా ఆ అమ్మాయిని చిత్ర హింసలకు గురి చేశారు. చివరకు న్యాయం కోసం పెద్దమనుషుల వద్దకు పంచాయితీ కోసం వెళితే ఆ పెద్దమనుషులు కూడా గద్దల్లా ఆ బాలికను బలత్కరించారు. ఆ అమ్మాయిని ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి అబార్షన్ చేయిస్తామని కోరితే కూడా ఎవరూ ఆర్థికంగా సాయం చేయని పరిస్థితి అక్కడ దాపురించిందంటే ఇక అర్థం చేసుకోవాలి. ఆ అమ్మాయి గర్భం దాల్చిన ఆర్నెళ్ల తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

ఆ గ్రామంలో కొందరు ప్రజాస్వామ్యవాదులు ఇచ్చిన సమాచారం పోలీసు ఉన్నతాధికారులకు చేరడం, స్వయంగా దళిత మహిళ అయిన ఎస్పి చర్యలు చేపట్టారు అని గుర్తు చేశారు.

వాస్తవాలు వెలుగులోకి వస్తుంటే సభ్యసమాజం సిగ్గుపడేవిధంగా ఉందన్నారు.

# ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టాం : మంత్రి సత్యకుమార్ యాదవ్

సచివాలయం,జూన్ 7,ప్రభాతవార్త : ఏడాది క్రితం అధికారంలోనికి వచ్చినప్పుడు గత ప్రభుత్వ నిరా ్వకాలతో ప్రజారోగ్య రంగంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల్ని అధిగమిస్తూ ఈ రంగంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మార్పు తేగలిగిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.ఈనెల 12నాటికి కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూరి ్తచేసుకోనున్న సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రజారోగ్య రంగాన్ని గాడిలో పెట ్టడానికి వైద్యారోగ్య శాఖ చేసిన ప్రయత్నాల్ని సాధించిన ఫలితాల్ని అంకెలాధారంగా వివరించారు. 2024-25సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్‌కింద 30కి పైగా పథకాల్ని అమలుచేసిన తీరు,సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు.ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత,పథకాల అమల్లో అవలంభించిన భిన్న వైఖరికీ అద్దం పట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వం 3000లకు పైగా ఈ మ ందిరాల్ని నిర్మించిందని దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం గతేడాదిలోనే 3,318భవనాల నిర్మాణాలకు కేంద్రం అనుమతి పొంది రూ.1,065కోట్లతో నిర్మాణాలకు శ్రీకారం చుట ్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. రోగ నిర్ా ్ధరణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు.



విద్యుత్ దీపాల అలంకరణలో వెలిగిపోతున్న రైల్వే స్టేషన్

# రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలో ఆకర్షిస్తున్న కాచిగూడ

**గుంతకల్లు రైల్వే,జూన్ 7,ప్రభాతవార్త** దక్షిణాది నుంచి ఉత్తరాదికి వెళ్లే ప్రధాన రైలు మార్గంలో భాగ్యనగరానికి సింహాద్వారం అయిన హైదరాబాద్ రైల్వే డివిజన్‌లోని కాచిగూడ రైల్వేస్టేషన్ ముఖద్వారం రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో చూపరులను విశేషంగా ఆకర్షిస్తూ కొత్త శోభను సంతరించుకుంది. దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణికులకు, వినియోగదారులకు సేవలందిస్తుంది. కాచిగూడ రైల్వే స్టేషన్. హైదరాబాద్ జంటనగరాల్లోని ప్రధాన టెర్మినల్స్‌లో ఒకటైన కాచిగూడ రైల్వే స్టేషన్‌లో 5ప్లాట్ ఫారమ్‌లతో ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలు కలిగి ప్రతిరోజు సగటున 103రైళ్లు, దాదాపుగా 45వేల మంది ప్రయాణికులకు సేవలను అందిస్తోంది. శతాధిక సంవత్సరాలకు పైగా లక్షలాది మంది రైలు ప్రయాణికులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిసూ ్త ఔత్సాహికులైన పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా కాచిగూడ రైల్వే స్టేషన్ ముఖద్వారం రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ ప్రాజెక్టును తాజాగా రూ.2.23కోట్ల వ్యయంతో చేపట్టి ప్రకాశవంతం చేయాలనే ప్రతిపాదనను పర్యాటక మంత్రిత్వ శాఖ ఆమోదించగా సదరుపనిని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసింది.




# పోలీసులకు చిక్కిన నకిలీ ఐఆర్ఎస్ ఆఫీసర్

**నెల్లూరు క్రైమ్, జూన్ 7 ప్రభాతవార్త :** నకిలీ ఐఆర్ఎస్ అధికారి అవతారమెత్తిన ఓ ప్రబుద్ధుడిని కటకటాల్లోకి పంపించారు సంతపేట పోలీసులు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను శనివారం సంతపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్పి సింధు ప్రియ వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన చెందిన రమేష్ రాంపూర్ అనే యువకుడు నకిలీ ఐఆర్ఎస్ అధికారి అవతారం ఎత్తాడు. నెల్లూరు జిల్లాకు కొత్తగా వచ్చిన డిస్ట్రిక్ట్ రీజనల్ కమిషనర్ అంటూ నెల్లూరులో హల్చల్ చేశాడు. రెండు రోజుల క్రితం తల్పగిరి రంగనాథ స్వామి ఆలయానికి వచ్చి దర్శనం చేసుకొని ఆలయ సిబ్బందిని, ఈవోని కూడా బురిడీ కొట్టించారు. తాను భూముల వివాదాలను, ఆదాయ పన్ను సమస్యలను పరిష్కరిస్తానని దేవాదాయ సిబ్బందికి చెప్పాడు. ఈ క్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డికి మళ్ళీ ఫోన్ చేసి తనను కలవాలని చెప్పారు. మొదటి నుండి అధికారి వ్యవహార శైలిపై అనుమానంతో ఉన్న ఈవో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పెళ్ళకూరులో విషాదం ఈత కెళ్ళి ఇద్దరు చిన్నారుల మృతి

**పెళ్ళకూరు, జూన్ 7 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు వద్ద ఉన్న చెక్ డ్యామ్‌లో సరదాగా ఈత కోసమని వెళ్లి పచ్చల నందిని(9) పచ్చల లిఖిత (14) ఇద్దరూ చిన్నారులు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీకాళహస్తి మండలం బహుదూర్ పేటకు చెందిన కుటుంబం వేసవి సెలవులు ముగియనుండడంతో పిల్లలతో సరదాగా గడుపుదామని కుటుంబంతో సహా ఆటోలో కలవకూరు వద్ద ఉన్న చెక్ డాం వద్దకు చేరుకుని అక్కడ పిల్లలతో సరదాగా ఈత కొడుతూ ఉండగా ఉన్నట్టుండి ఇద్దరు పిల్లలు నీళ్లలో మునిగిపోయారు. దీని గమనించిన గ్రామస్తులు వారిని ఒడ్డికి చేర్చి అక్కడి నుంచి శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే స్పందించిన వైద్యులు అప్పటికే పిల్లలు మరణించినట్లు చెప్పడంతో కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయింది

## నల్ల పిక్కల పోగు కింద వ్యక్తి మృతదేహం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త** మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఓ వ్యక్తి నల్ల పిక్కల పోగు కింద మృతదేహంగా బయటపడ్డాడు.. విజయనగరం జిల్లా, తెర్లాం మండలం, నందబలకా గ్రామానికి చెందిన పక్కి సూరన్న దొర (57 )గత నెలలో తన సొంత ఊరివారితో కలిసి, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదపాక జగనన్న కాలనీ లో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణ పనుల కోసం వచ్చాడు. ఈ మేరకు 4వ తేదీ రాత్రి 11గంటల నుండి అతను కనిపించకుండా పోయాడు..దీంతో అక్కడ పనిచేస్తున్న మేస్త్రి సూరన్న దొర భార్య పక్కి గంగమ్మ(55) కు ఫోన్ చేసి ఆమె భర్త కనిపించడం లేదన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల హోటళ్లలో సంప్రదాయ వంటకాలు



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులకోసం నడుపుతున్న ప్రైవేటు హోటళ్లలో సాంప్రదాయ వంటకాలు తయారుచేసి అందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలతో హోటళ్ళ యాజమాన్యం మార్పులు చేసింది. ఈ విధానం కఠినంగా అమలుచేస్తామన్న టిటిడి ఆదేశాలతో భక్తులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి దేశం నలుమూలల నుండి లక్షమంది భక్తులు వస్తున్నారు. వీరికి గతంలో చైనీస్‌పుడ్స్ వంటకాలు, ఉత్తరభారతదేశం వంటకాలు తయారుచేసి వడ్డించేవారు. దీనివల్ల చాలామంది భక్తులు అసహనం, అసంతృప్తి, అనారోగ్యకారణాలతో బాధపడేవారు. అంతేగాక నాణ్యత, రుచి ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై అందిన ఫిర్యాదులతో రెండువారాల క్రిందట అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తనదైన శైలిలో హోటళ్ళలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో చైనీస్‌పుడ్స్ వంటకాలు, గోబీ, మంచూరియా, నూడిల్స్ నాసిరకంగా ఉండేవి. దీరితో ఆయన సంప్రదాయ వంటలను తయారుచేసి అందించాలని ఆదేశించడంతో హోటళ్ళ యాజమాన్యం పూర్తిగా హోటళ్ళ వంటశాలలను మార్పుచేశారు. శుచిగా ,శుభ్రంగా ఆదునీకరించారు. సాంప్రదాయ వంటలను భక్తులకు అందించడంతోబాటు వంటచేసే వ్యక్తులు కూడా డ్రెస్‌కోడ్ అమలుచేస్తున్నారు. శనివారం ఉదయం అదనపు ఇఓ వెంకయ్యచౌదరి,ఎస్టేట్ అధికారి వెంకటేశ్వరరావు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మదుసూదన్‌ప్రసాద్ తనిఖీ చేయడంతో హోటళ్ళలో సంప్రదాయ వంటలు అందించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## 11న మొగిలిచెర్ల దత్తమందిరంలో మహామృత్యుంజయ హోమం



**తిరుపతి,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగిలిచెర్లగ్రామంలోని దత్తాత్రేయస్వామి మందిరంలో 11వతేదీ బుధవారం ఉదయం మహామృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నారు. జ్యేష్టపౌర్ణమి సందర్భంగా ఈ హోమం మందిరం ప్రాంగణంలో ఉదయం 9గంటలనుండి ప్రారంభమవుతుంది. భక్తులు ఈ హోమంలో ప్రత్యక్షంగా గానీ, వర్చువల్‌గాగానీ పాల్గొని తమ ఆరోగ్యం, కుటుంబం,లోకక్షేమం కోసం స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ కోరారు. భక్తులు ఈ హోమంలో పాల్గొనేందుకు 9908973699,9182882632 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.బుధవారం హోమంకోసం విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

## సినీనటుడు సోనూసూద్ చిరు వ్యాపారితో మాటామంతీ

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:**కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ఐదురోజుల క్రిందట వచ్చిన సినీనటుడు ,సేవాతత్పరుడు సోనూసూద్ కొండపై చిరువ్యాపారిని పలకరించడం ఆలస్యంగా బయటకు వచ్చింది . శ్రీవారి దర్శనానంతరం ఈనెల 2వతేదీ ఉదయం సరదాగా తిరుమలలో తట్టపై బేల్‌పూరి అమ్ముతున్న జ్యోతి అనే మహిళ వద్దకు వెళ్ళి పలకరించాడు. సాధారణ యాత్రికుడిలా మాట్లాడుతూ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటినుండి తిరుమలలో ఈ వ్యాపారం చేస్తున్నావని,

రోజుకు ఎంత ఆదాయం వస్తుందని అడిగాడు. అంతేగాక సరదాగా బేల్‌పూరీ తీసుకుని కుటుంబంతో కలసి తిన్నాడు. ప్రతి ఒక్కరూ చిరువ్యాపారులను ప్రోత్సహించాలని సోనాసూద్ తెలిపారు. చాలారుచిగా ఉందని చెప్పడంతో ఆమె సంతోషించారు. తాజాగా శనివారం ఆమె సామాజికమాధ్యమంలో వీడియో పెట్టడంతో తెలిసింది. గతంలోనూ సూద్ పలువురు వ్యాపారులను కలసి పలకరించిన విషయం విదితమే.

## కాలినడక భక్తుల సౌలభ్యంకోసమే దివ్యదర్శనం కౌంటర్లు మార్పు

### - శ్రీవారిమెట్టుకు ఉచిత రవాణాసౌకర్యం :టిటిడి ఇఒ శ్యామలరావు




**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో భక్తితో కాలినడకన తిరుమలకు శ్రీవారిమెట్టుమార్గంనుండి వచ్చే భక్తుల సౌలభ్యంకోసమే దివ్యదర్శనం టోకెన్లుజారీ కౌంటర్లను అలిపిరి భూదేవికాంప్లెక్స్‌కు మార్చామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. ఇక్కడ టోకెన్లు అందుకున్న భక్తులు మరుసటిరోజు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామని, అలిపిరి నుండి శ్రీవారిమెట్టువరకు ఉచితరవాణా సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. దివ్యదర్శనం టోకెన్లుజారీకేంద్రాన్ని అలిపిరికి మార్చడంతో శనివారం సాయంత్రం ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, సిఇ సత్యనారాయణ, విఎస్‌ఒ సదాలక్ష్మితో కలసి టోకెన్లు జారీని పరిశీలించారు. ఇక్కడ అదనపు క్యూలైన్లు, అదనపు కౌంటర్లు సిబ్బంది విధినిర్వహణను గమనించారు. రోజుకు 5వేల దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. అలిపిరిలో పటిష్టంగా టోకెన్లు జారీ యంత్రాంగం,భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్ల నిర్వహణ, భద్రత ఉందన్నారు. శ్రీనివాసమంగాపురం ఆలయంప్రాంగణంలో టోకెన్లు జారీకౌంటర్లకు ఆర్కియాలజీ విభాగం నుండి అనుమతులు రాగానే ఈ కౌంటర్లను అక్కడకు మార్చడం జరుగుతుందన్నారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తులు టోకెన్లు పొందిన తరువాత శ్రీవారిమెట్టువరకు తీసుకెళ్ళేలా ఉచిత రవాణా సదుపాయం కల్పించామన్నారు. ఇంకా ఇక్కడే దివ్యదర్శనం టోకెన్లు అందుకునే భక్తులను పలకరించి ఏదైనా ఇబ్బందులు, సౌకర్యాలు మెరుగు అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## అలిపిరిలో ఇక వేగంగా తనిఖీలు - అత్యాధునిక సాంకేతిక పరికరాలతో శాస్త్రీయ స్కానింగ్



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలేశుని దర్శనానికి వస్తున్న వేలాదిమంది భక్తుల లగేజీలను మరింత వేగంగా అలిపిరి సప్తగిరికేంద్రంలో తనిఖీ చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపుఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. అత్యాధునిక తనిఖీ కేంద్రంగా అలిపిరి టోల్‌ప్లాజ్ సెంటర్‌ను మార్చడం వల్ల భక్తులు ఎక్కువ సమయం వేచిఉండకుండా వచ్చిన వారిని వచ్చినట్లు తనిఖీ చేయవచ్చన్నారు. మరింత వేగంగా లగేజీలను, భక్తులను తక్కువ సమయంలో తనిఖీ చేయడం,స్కాన్ చేయడం వల్ల సమయం ఆదా అవుతుందన్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, సిఇ సత్యనారాయణ, విఎస్‌ఒ సదాలక్ష్మితో కలసి ఇఒ శ్యామలరావు అలిపిరి తనిఖీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ ద్విచక్రవాహనాలు, నాలుగు,ఆరుచక్రాల వాహనాలను మరింత వేగంగా స్కాన్‌చేసే అంశాన్ని పరిశీలించాలని సివిఎస్‌ఒకు సూచించారు. టోల్‌ప్లాజాలో మానవవనరులు, సాంకేతిక పరిజ్ఞానం, క్యూమేనేజ్‌మెంట్, భద్రత, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ, అత్యాధునిక సిసికెమెరాల ఏర్పాటు, మౌళిక సదుపాయాలు తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకుని నివేదిక తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ విమానాశ్రయంలో స్కానింగ్‌చేసి లగేజీలను జాగ్రత్తగా అందిస్తున్న అంశాలను పరిశీలించాలన్నారు.

# బొండు ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి..పోలీసుల తీరు మారాలి : పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

యు.కొత్తపల్లి మండలంలో బొండు ఇసుక అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ కోరారు.యు.కొత్తపల్లి మండల పరిధిలోని రావివారిపోడు,మల్లివారితోట ప్రాంత ప్రజలు బొండు ఇసుక అక్రమ రవాణా విషయాన్ని వర్మ దృష్టికి తీసుకురాగా, శనివారం ఆయన ఆ క్వారీని పరిశీలించారు.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ వైకాపా నాయకులు కొత్త ముసుగులో ఇసుక దందాను కొనసాగిస్తున్నారని, ఇది కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉందన్నారు.పోలీసుల తీరు మార్చుకోవాలని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించిన,వారి తీరు మారకపోవడం శోచనీయమన్నారు.ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లిన వారి చర్యలు అంతంత మాత్రంగా ఉండటం, పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు.తెలుగుదేశం పార్టీకి, బొండు ఇసుక అక్రమ రవాణాకు ఎటువంటి సంబంధం లేదని, వర్మ స్పష్టం చేశారు.ఇదే బొండు ఇసుకను మామూలు ఇసుకతో కలుపుతున్నారని,దీని వల్ల నిర్మాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు.తక్షణమే అధికారులు స్పందించి, బొండు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట



వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సత్యానంద రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గాది రాజబాబు,సభ్యుడు ప్రకాశ్, ఎక్స్ జెడ్పీటీసి ప్రసాద్, రమణ, సూరిబాబు బుజ్జి, శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 08 - జూన్ - 2025




# మానవ,మాధవ సేవల్లో తరించడమే అసలైన వేడుక

అంబాజీపేట , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

మానవ,మాధవ సేవల్లో తరించడమే అసలైన వేడుకని టిడిపి,జనసేన, బిజెపి శ్రేణులు అన్నారు. పి.గన్నవరం నియోజవర్గ టిడిపి కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ ( డి.వి)పుట్టిన రోజు సందర్భంగా పుల్లేటికుర్రులో ఆయన స్వగృహం వద్ద కూటమి శ్రేణులు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు ఆలయాలకు విరాళాలు అందించడంతోపాటు,పాటు వ్యాధిగ్రస్తుకు ఆర్థిక సహకారం అందించిన డి.వి.ని పలువురు అభినందించారు. మండలంలోని తొండవరం గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికు రూ.50,001లు, అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి ఆలయ అన్నదాన కార్యక్రమానికి రూ.5,116 లు, అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ ఆలయ అన్నదాన కార్యక్రమానికి రూ.5,116లు,కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పుల్లేటికుర్రుకు చెందిన టిడిపి సీనియర్



కార్యకర్త గూడాల మధుబాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను అందజేశారు. మన సంతోషంలో ఎదుటివారి సంతోషం కలిస్తేనే వేడుక అవుతుందని, మానవ సేవ తోపాటు మాధవ సేవలో భాగం కావా లనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు దాసరి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. అలాగే అంబా జీపేటకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు గంగాధరరావు (పెదబాబు) పుట్టినరోజు సందర్భంగా ఎన్డీఏ కూటమి శ్రేణులతో పాటు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రోన్స్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మేలైన వ్యవసాయ సాగు : కలెక్టర్ పి.ప్రశాంతి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

వ్యవసాయ శాఖ వ్యవసాయ యాంత్రీకరణ రైతు కృషీ విజ్ఞాన యోజన 2024-25 కిసాన్ డ్రోన్లను 80% "సబ్సిడీపై కిసాన్ డ్రోన్లతో గ్రామ స్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకుల స్థాపన" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. వ్యవసాయ యాంత్రీకరణ ఆర్.కే.వి.వై. 2024-25 పథకంలో 42 కిసాన్ డ్రోన్లను మంజూరు చేయగా నిబంధనల మేరకు 38 డ్రోన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ద్వారా ఎంప్యానెల్ చేయబడిన రెండు డ్రోన్ మోడల్లకు సంబంధించిన వివరాలు డ్రోగో (డ్రోన్స్) ప్రైవేట్ లిమిటెడ్ రూ.9,80,000లు, విహంగ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.9,81,000లు అమోదం ఇవ్వడం జరిగిందన్నారు. డ్రోన్ యూనిట్ ఏర్పాటుకు 5 గురు సభ్యులు కలిగిన రైతు సీ హెచ్ సి లో సభ్యుల ఆమోదంతో ఒకరికి డ్రోన్ టెక్నాలజీ పైలట్ గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18 నుంచి 50 సం. ల మధ్య ఉండి కనీస ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండాలన్నారు. సిహెచ్సి సభ్యులు కిసాన్ డ్రోన్ గ్రూప్ పేరు మీద బ్యాంకు ఖాతా తెరవాలని, యూనిట్ ఖర్చులో 50% బ్యాంకు రుణంతో యూనిట్ను గ్రౌండ్ చేయడం తప్పనిసరి అన్నారు. గ్రూపులోని ఇద్దరు సభ్యులు కన్వీనర్, కో-కన్వీనర్ గా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిల్ని ఉ ంటుందన్నారు. కొనుగోలు, ఆర్డర్, డ్రోన్ యూనిట్ మంజూరు, బ్యాంక్ రుణం తదుపరి ధృవపత్రాలతో డ్రోన్ తయారీదారుకు కొనుగోలు కోసం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిల్ని ఉంటుందన్నారు. నూతన సాంకేతిక ఆవిష్కరణలు, పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులకు డ్రోన్లను ఎంతో లాభసాటిగా ఉంటాయి. తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో మేలైన వ్యవసాయ సాగు పద్ధతులకు అనుగుణంగా పంట సాగు చేసుకోనుటకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా రైతులకి మేలు చేసేందుకే 80 శాతం రాయితీతో ఈ డ్రోన్స్ ను



అందించడం జరుగుతున్నది. వీటిని రైతులు అందిపుచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. డ్రోన్ ఖర్చులో 50% లబ్ధిదారుడు గ్రూపు వాటా చెల్లించాల్సి ఉంటుందని తెలియ చేశారు. డ్రోన్ ఖర్చులో మిగిలిన 50% బ్యాంకు రుణ మొత్తం నుండి నేరుగా డ్రోన్ తయారీదారుకు చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు జిల్లా యంత్రాంగం తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతు సీ హెచ్ సి సభ్యులు వివరాలను ధృవీకరించిన తర్వాత గ్రామ వ్యవసాయ సహాయకులు సంబంధిత మండల వ్యవసాయ అధికారి అందుకున్న ధృవీకరణ చేసిన తదుపరి వ్యవసాయ సహాయ సంచాలకులు ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి దరఖాస్తును జిల్లా కలెక్టర్ వారి ఆమోదం నిమిత్తం సిఫార్సు చెయ్యడం జరుగుతుంది అని పేర్కొన్నారు.ఆమేరకు జిల్లాకు 42 డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు మంజూరు చెయ్యగా, ప్రస్తుతం 38 డ్రోన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఇప్పటికే 12 డ్రోన్స్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. మరో 12 డ్రోన్స్ స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో పంపిణీ కి సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. వాటిలో చాగల్లు మండలం-1, గోపాలపురం మండలం-1, నల్లజర్ల మండలం-3, రంగంపేట మండలం-1, ఉండ్రాజవరం మండలం-1, తాళ్లపూడి మండలం-1, గోకవరం మండలం-2, సీతా నగరం మండలం-1, దేవరపల్లి మండలం-1 ఉన్నాయి

# సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు



కోనసీమ బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంలో ముమ్మిడివరం గేట్ దగ్గర సత్యనారాయణ విలాస్ నందు జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ సుపరిపాలన,పర్యావరణ దినోత్సవం,జూన్ 21 యోగా దినోత్సవం, జూన్ 23 డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్, 50 సంవత్సరాల క్రితం అనగా జూన్ 25 ఇందిరా గాంధీ నేతృత్వంలో ఎమర్జెన్సీ విధించిన చీకటి రోజులు ,తదితర అంశాలు ప్రజల వద్దకు తీసుకుని వెళ్లడానికి జిల్లా కార్యశాలకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు.11 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంక్షేమమే ధ్యేయంగా వికసిద్భారత లక్ష్యంగా చేస్తున్న కృషిని ప్రజా సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలలో భారతదేశానికి విశ్వ గురువుగా నిలవడానికి చేస్తున్న కృషి ,యోగ ఆవశ్యకతను తెలియజేశారు. కార్యకర్తలకు జూన్ 5 నుండి ఆగష్టు 5 వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమ, జిల్లా ఇంచార్జ్ పొట్లూరు రామ్మోహన్రావు, కిసాన్ మోర్చా కార్యవర్గ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్ల పవన్ కుమార్, పదకొండ సంవత్సరాల మోడీ పాలన యోగ దే గోదావరి జోనల్ ఇంచార్జ్ ఎస్ లక్ష్మీప్రసన్న చేయవలసిన కార్యక్రమాలను ఉద్దేశించి నాయకుల కు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యా నందం ,జిల్లా పరిశీలకులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటిమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ బండరాళ్ల రవాణా సురక్షిత మేనా ?



రౌతులపూడి , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

అసలే ఇరుకు రోడ్డు. పైగా గతుకుల మయం. ఒక వాహనం వెళ్లే మరొక వాహనానికి దారిలేని రోడ్లపై భారీ బండ రాళ్ల రవాణా ను రేయింబవళ్లు యదేచ్ఛగా కొనసాగించేస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా గుత్తేదారులదే పై చేయిగా మారడ పువ్వులు ఆరు కాయలు వలె వ్యాపారాన్ని సాగిస్తున్నారు. రోడ్డ మెటల్ గా పేర్కొన్న నల్లరాయిని భారీ వాహనాల్లో బండరాళ్ల ను తరలించి జేబులు నింపుకుం టున్నారు. రోడ్ మెటల్ పరిధి ఏమిటి? వాటి పరిమాణాన్ని పరిగణన లోకి అధికారులు తీసుకున్న దాఖలాలు ఉండటం లేదని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. కాలుష్య కోరల్లో ఈ వాహనాల వల్ల గ్రామాలు విలవిల లాడుతున్నాయి. పైగా ఎటువంటి రక్షణ కవచాలు లేకుండా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే విధంగా బండరాళ్లను ఏ. పి. 05టి. డి.3897 లారీలో తరలిస్తున్న వైనం ప్రభాతవార్త కంటపడింది. ఈ భారీ వాహనా ల్లో బండరాళ్ల రవాణాపై అధికారులు దృష్టి సారించాలని పలు గ్రామస్తులు కోరారు.

# 'వారణాసి' చిత్ర బృందంనకు అభినందన సభ

అంబాజీపేట , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

ప్రసారమాధ్యమం (యూట్యూబ్) ద్వారా ఇటీవల విడుదలైన చిత్రాలలో ఒకటైన 'వారణాసి' చిత్రం ప్రేక్షకాదరణ పొంది, ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా వారణాసి చిత్ర బృందంకు ఆత్మీయ అభినందన సన్మాన సభను ఏర్పాటు చేశారు. మండలంలోని గంగలకుర్రు గ్రామంలో అరిగెల వారి 'కోనసీమ బృందావన రిసార్ట్' లో కోకో ఫెడ్ చైర్మన్, కళాపరిషత్ అధ్యక్షులు అరిగెల బలరామమూర్తి అధ్యక్షతన ఆత్మీయ అభినందన సన్మాన సభను శుక్రవారం నిర్వహించారు. వారణాసి చిత్రం దర్శక,నిర్మాత అడబాల రాహుల్ రాయ్ ని ఘనంగా సత్కరించారు. అలాగే చిత్రంలోని పాత్రధారులను అభినందించి,సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎంతో హింసా,నేర ప్రవృత్తి, కుట్రలు, కుతంత్రాలతో పాటు అశ్లీల సన్నివేశాలను ఎక్కువగా తెలుగు సినిమాలలో చొప్పిస్తున్నారని, కుటుంబ సమేతంగా చూసే సినిమాలు తక్కువగా వస్తున్నాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇటువంటి చిత్రాలనే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, చరిత్ర,



సందేశాత్మక చిత్రాలు వెనకబడి పోతున్నాయన్నారు. ఇటువంటి తరుణంలో 'వారణాసి' చిత్రం మంచి గుర్తింపు పొందడంతో ప్రేక్షకుల అభిరుచి మారుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు. అనంతరం వారణాసి చిత్రం దర్శక,నిర్మాత రాహుల్ రాయ్ తో పాటు వారణాసి పాత్రధారి కొక్కిరిగడ్డ నరసింహ, పాశందుర్గ పాత్రధారి కోటిపల్లి రామకృష్ణ, కృష్ణ పాత్రధారి కె.జాహ్నవి, వెంకన్న పాత్రధారి కోటిపల్లి దామోదర్, పండు, కిరణ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి కాండ్రేగుల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మమతా స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్, ప్రముఖ కవి బి.వి.వి.సత్యనారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఏడిద శ్రీను, ఆదిత్య కిరణ్, నాగార్జునసాగర్, కె.శంభూ ప్రసాద్, ఎస్వీ నాయుడు, అడపా శివయ్య, నాగాబత్తుల నరసింహామూర్తి,అడపా బాబ్జి, దొమ్మేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ యార్డ్ ల ద్వారా ఇసుకను కొనుగోలు చేయాలి : కలెక్టర్ మహేష్ కుమార్

కోనసీమ బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 20 ఇసుక రీచ్ లలో రుతుప వనాలు సమీపిస్తున్న దున ఈ నెల ఎనిమిదో తేదీ నుండి బహిరంగ ఇసుక రీచులలో ప్రత్యక్ష విక్రయాలు నిలుపుదల చేసి స్టాక్ యార్డుల ద్వారా విక్రయానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భవన నిర్మాణ వినియోగదారులు ఈ యొక్క విషయాన్ని గమనించి ఇకపై స్టాక్ యార్డుల ద్వారా ఇసుకను కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో రావులపాలెం, గోపాల పురం, జొన్నాడ, తాతపూడి,అమలాపురం,ఈటలంక 1,2, వద్దిపర్రు 1,2 రీచులు పొడగట్లపల్లి 1,2, కపిలేశ్వరపురం, ఆలమూరు పులిదిండి,



ఆత్రేయపురం అంకంపా లెం, నార్కెడిమిల్లి, తదితర రీచులలో ఈ నెల ఎనిమిదో తేదీ నుండి బహిరంగ ప్రత్యక్ష ఇసుక విక్రయాలు నిలుపుదల చేసి స్టాక్ యార్డుల ద్వారా తరలించేందుకు జిల్లా భూగర్భ గనుల శాఖ ఆధ్వర్యంలోచర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ 20 బహి రంగ రీచులకు వెళ్లే మార్గాలలో ట్రెంచులు త్రవ్వి నిషేధపు చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

# డి.ఇ.రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన మెట్ల



రామచంద్రపురం , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

ద్రాక్షారామం మండలం, వెల్లంపాలెం గ్రామ వాస్తవ్యులు, అమలాపురం పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్ డి.ఈ. అన్నం రాంబాబు మాతృ మూర్తి సత్యవతి ఇటీవల స్వర్గస్తులయ్యారు. వారి కుటుంబ సభ్యులను ద్రాక్షారామం వారి స్వగృహంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పరామ ర్శించారు. ఛాంబర్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు, టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బెటర్మెంట్ ఫలితాలలో ఆదిత్య జయకేతనం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ప్రథమ సంవత్సరం బెటర్మెంట్ ఫలితాలలో ఆదిత్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలతో పాటు అత్యధిక శాతం ఉత్తీర్ణతను సాధించారు.జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో పి. హన్సిని, ఎన్.కె. మహీధర్, ఆర్.బి.ఎస్. శ్రీనివాస్, ఆర్. మాధవి 470 మార్కులకుగాను 466 మార్కులను పన్నెండు మంది, సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. అదే విధంగా 465 మార్కులను యాభై నాలుగు, 164 మార్కులను డెబ్బై తొమ్మిదిమంది విద్యార్థులు సాధించారు. బైపిసి విభాగంలో బి. సువర్ణ కుమారి, ఎ. నవ్య శ్రీ, 440 మార్కులకుగాను 436 మార్కులను ఇద్దరు సాధించారు. అదేవిధంగా 435 మార్కులను తొమ్మిది, 434 మార్కులను ఏడుగురు, 433 మార్కులను ఎనిమిదిమంది సాధించారు. ఎం ఇ సి విభాగంలో జి. గ్రీష్మ సాయి ప్రవీణ, 500 మార్కులకుగాను 493 మార్కులు ఒక్కరు, 492 మార్కులు ఇద్దరు, 491 మార్కులు ఇద్దరు, 490 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో జి. నాగ మనోజ్ఞ. 500 మార్కులకుగాను 491 మార్కులు ఒక్కరు, 483 మార్కులుఒక్కరు, విద్యార్థులు సాధించారు. ఈ విజయాలు ఆదిత్య విద్యాపటిమను మరొక్కసారి ఋజువుచేసాయి.ఇంటర్ ఫలితాలలో ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి అభినందనలందజేసారు. విజేతలు విద్యారంగంలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనపరుస్తూ జీవితంలో ఉన్నతస్థానాన్ని అధిరోహించాలని ఆశిస్తూ ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ శ్రీఎన్.కె. దీపక్ రెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీ ఎన్. సతీష్ రెడ్డి, జూనియర్ కాలేజస్ కోర్డినేటర్ శ్రీ కె. లక్ష్మీకుమార్, డైరక్టర్లు శ్రీఎస్.వి.రాఘవరెడ్డి, శ్రీ ఎస్.పి.గంగిరెడ్డి, ఐ.ఐ.టి ప్రిన్సిపాల్ జె. మెయినా మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక గ్రేడును సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

# ఇంటర్, పదవ తరగతిలో 172 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్

- అవార్డ్ ప్రధానం కోసం త్యాగరాజు కళా వేదిక లో ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

జిల్లా లో 48 మంది ఇంటర్, 124 మంది పదవ తరగతి విద్యార్థులకు తూర్పు గోదావరి జిల్లా పరిధిలో షైనింగ్ స్టార్స్ - ప్రతిభా అవార్డులు జూన్ 9 వ తేదీ న అందచేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె. వాసుదేవరావు తో ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో నాణ్యమైన, మెరుగైన విద్యా విధానం అమలు చేయడం, తద్వారా మెరుగైనా ఫలితాలు సాధించిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డ్ తో పాటు రూ.20 వేలు నగదు పురస్కారం, ధ్రువపత్రం అందచేయ్యనున్నట్లు తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆరుగురు విద్యార్థులకు ఓ సి నుంచి ఇద్దరు, బిసి నుంచి ఇద్దరు, ఎస్సీ ల నుంచి ఒకరు, ఎస్టీ ల నుంచి ఒకరు చొప్పున గుర్తించి అవార్డ్ కు ఎంపిక చేసినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా పరిధిలో ముగ్గురు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవార్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు కు జిల్లా వ్యాప్తంగా 48 మంది విద్యార్థులను ఎంపిక అయినట్లు తెలియ చేశారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక గోదావరి బండ్ కెనాల్ ఆఫీస్ సమీపంలోని శ్రీ త్యాగరాజు కళా వేదిక ఫంక్షన్ హాల్ లో "ప్రతిభా అవార్డులు " షైనింగ్ స్టార్స్ అవార్డ్ ల ప్రధానోత్సవం వేడుకగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

# యోగ తో ఆరోగ్యం..మానసిక ఉల్లాసం

ఆత్రేయపురం , జూన్ 07, ( ప్రభాతవార్త ) :

యోగాతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏ.టీ.ఎం, ఆర్.ఎండీ గంగాధర్ అన్నారు. ఆత్రేయపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు శనివారం యోగ కార్యక్రమం ద్వారా మహిళలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారా మహిళల యోగాతో మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని ప్రతి రోజు దినచర్యలో భాగంగా యోగ



చేయడం చాల మంచి కలుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ద్వారా మహిళలు, యానిమేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన వ్యర్థాలు,ప్రజల ప్రాణాలకు ముప్పు!

**రాజమహేంద్రవరం రూరల్ , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** రాజమండ్రి రూరల్ మండలం, హుకుంపేట మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య లోపాలు, వైద్య వ్యర్థాల అస్తవ్యస్త నిర్వహణ స్థానిక ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నాయన్న తీవ్ర విమర్శలు, ఆందోళనలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" నినాదం ఇక్కడ కేవలం కాగితాలకే, ప్రచారానికే పరిమితమైందని, వాస్తవ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా, అత్యంత దయనీయంగా ఉందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ సిబ్బంది ఉన్నారా? జీతాలు అందడం లేదా? అసలు ఏం జరుగుతోంది? హుకుంపేట పంచాయతీలో శానిటేషన్ సిబ్బంది ఉన్నారా లేదా అన్న సందేహాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. "ప్రతి నెలా జీతాలు అసలంతా, కొసరంతా" అన్నట్లుగా వారికి చెల్లింపులు జరుగుతున్నాయని, దీని ప్రభావంతో పారిశుద్ధ్య పనులు సరిగా జరగడం లేదని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ నిర్లక్ష్యం గ్రామమంతా చెత్తాచెదారంతో నిండిపోవడానికి ప్రధాన కారణమవుతోంది. ఎటుచూసినా వ్యర్థాల కుప్పలు, కాలుష్యం గ్రామ ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారాయి. ప్రచారానికే పరిమితమైన పర్యావరణ దినోత్సవం – నిస్సిగ్గు నిర్లక్ష్యం! పర్యావరణాన్ని కాపాడాల్సిన అధికారులు, నాయకులు కేవలం ప్రదర్శనలకు, ఆర్భాటాలకు ప్రాధాన్యమిచ్చి




తమ చేతులు దులుపుకుంటున్నారని, దీని ఫలితంగా పల్లెలు, పట్టణాలు కాలుష్యం కోరల్లో చిక్కుకుంటున్నాయని పేర్కొంది. ముఖ్యంగా, ఈదరగాలికి ఎగురుతూ వచ్చేపోయే వాహనదారుల కనుబొమ్మల్లోకి ధూళి చేరుకుంటూ, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అస్తవ్యస్త పరిస్థితి పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. పట్టణానికి సమీపంలో ఉన్న గ్రామాల్లో కార్పొరేట్ ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు ఏర్పాటు చేయడం వల్ల వాటి నుండి వచ్చే ప్రమాదకరమైన వ్యర్థాలు, కలుషిత నీరు, విషవాయువులు ఆ గ్రామాల పరిధిలో యదేచ్ఛగా వదులుతున్నారని, దీని వలన ప్రజలు దుర్గంధంతో పాటు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొంది. హుకుంపేట గ్రామం విష జ్వరాలకు, కాలుష్యానికి అడ్డాగా మారి ప్రజలు తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది.

# కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవారి భక్తులకు సౌకర్యవంతమైన దర్శన భాగ్యం

## ఎమ్మెల్యే బండారు చొరవతో మరిన్ని సౌకర్యాలకు రూపకల్పన : డిప్యూటీ కమీషనర్,ఈవో నల్లం సూర్య చక్రధరరావు




**ఆత్రేయపురం , జూన్ 06, ( ప్రభాతవార్త ) :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లిలో కొలువైయున్న కలియుగ దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని శ్రీవారి భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు సూచనలు మేరకు గత 8 నెలలో ఆలయ పరిసర ప్రాంతాల్లో నూతనముగా పలు మార్పులు, చేర్పులు చేస్తూ నూతన నిర్మాణాలు చేపట్టినట్లు ఆలయ కార్యనిర్వాహ్హధికారి, డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు అన్నారు. వాడపల్లి దేవస్థానం ఈఓ కార్యాలయం లో శనివారం జరిగిన మీడియా సమావేశం లో అయన మాట్లాడుతూ శ్రీ స్వామి వారి నిఖర ఆదాయం గత ఆర్థిక సంవత్సరంలో రూ.23,09,55,893 రాగా, ప్రస్తుత సంవత్సరం నిఖరఆదాయం రూ.32,27,92,745 లు రాగా గత ఏడాది కంటే ప్రస్తుత సంవత్సరం అదనంగా వచ్చిన ఆదాయం రూ.9,18,36,852లు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద భవనం వద్ద నుండి పార్కింగ్ కు వెళ్ళు 50 అడుగుల రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తున్నామని, ప్రసాద విక్రయించు కౌంటర్లు ఆధనంగా 3 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటితో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన పులిహోర ప్రసాదం విక్రయించుటకు పాతవాటితో పాటు 8 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రదక్షిణ చేయు భక్తులకు కాళ్ళు కాలకుండా మాడవీధులలో పైపు లైన్లు ఏర్పాటు చేశామని, ప్రతీ శనివారం సేవలు అన్నదానం విరాళాలు ద్వారా వచ్చు ఆదాయం గణనీయంగా పెరిగియున్నారు. ఆదేవిధంగా హుండీ ఆదాయం నెలకు రూ.37,101,614 పెరిగిందన్నారు. ప్రతి శనివారం దేవలయమునకు సుమారుగా 70 వేల వరకు వస్తున్నారని, పడమర ద్వారం నుండి బయటకు వచ్చు భక్తులు వెళ్లడానికి, 7 ప్రదక్షిణలు చేయునున్న భక్తులకు ఇబ్బంది లేకుండా తూర్పు గేటున పై ఓవర్ 6,89, 727లు, పడమర గేటున దాత సహాయంతో 3 లక్షల రూపాయలతో రెండు పై ఓవర్లు నిర్మాణం చేయడం జరిగిందని, పడమర ద్వారం నందు వేసిన పై ఓవర్ కు అనుగుణంగా ఎగ్జిట్ మార్గం కూడా ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. లైవ్ శానిటేషన్ కోసం ప్రస్తుతం వున్న శానిటేషన్ సిబ్బందితో పాటు అదనంగా 6గురు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎప్పటికప్పుడు శానిటేషన్ శుభ్రంగా వుండే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు భక్తులు ఉచిత 200 లీటర్లు మజ్జిగ, శనివారం రోజున 1000 లీటర్లు మజ్జిగ వితరణ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేవాలయంలో వాటర్ కూలర్స్ తో పాటు అదనంగా ప్రతీ రోజు వాటర్ కూలింగ్ క్యాన్ 200 వాటర్ పేకెట్స్ 30,000 వరకు త్రాగు నీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా వుండడానికి దర్శనములకు స్లాట్ విధానం ఉదయం 7 గంటలనుండి 3 గంటలవరకు మధ్యాన్నం 3 గంటలనుండి 4 గంటల వరకు, చంటిపిల్లల తల్లులకు, వృద్దులకు, వికలాంగులకు మ. 12 గంటలనుండి 1 గంటల వరకు వారికి ఉచిత దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ రోజు భక్తులకు అన్నప్రసాద వితరణలో పూర్వం పప్పు, సాంబారు. పచ్చడి, కూర పట్టివారు, శనివారం రోజున ఆధనంగా ప్రత్యేకంగా కూర కూడా పెట్టించడం జరిగిందని, శనివారం రోజున అన్నదాన ప్రాంగణం నందు భక్తులు ఇబ్బంది లేకుండా అదనంగా స్టీమ్ బాయిల్స్, కుక్కర్లను వంటశాల లో



ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ రోజు, శనివారం రోజున భక్తులకు, యాత్రికులకు అన్నదానం ఉ. 10గంటలకు ప్రారంభించి భక్తులకు నిత్యాన్నదానం జరుగుచున్నదని, శుక్రవారం శనివారం సాయంత్రం భక్తులకు ఫలహారం, భోజనములు ఏర్పాటు చేయడం జరిగినదని, అన్న దానం నందు భక్తులకు పూర్వము 1.5 శాతం వెన్నగల పెరుగు ఉపయోగించే వారు ప్రస్తుతం నాణ్యమైన 4.5 వెన్న శాతంతో గల పెరుగును పెట్టడం జరుగుతున్నదని తెలిపారు. చంటి పిల్ల తల్లులకు పాలిచ్చుటకు తల్లికి గౌరవము అను ప్రత్యేకమైన కౌంటరును ఏర్పాటు చేయడం జరిగినదని, బ్రాహ్మణ దేవుల వద్ద భక్తుల భక్తులు స్నానమాచరించు నూతనంగా షెడ్డు నిర్మాణం చేశామని, కేశఖండన శాఖ వద్ద నూతనంగా నిర్మాణం చేసినట్లు తెలిపారు. ప్రతీ శనివారం చంటిపిల్లలకు ఉచితంగా పాలు, బిస్కట్స్ పంపిణీ చేయడం జరుగుతుందని, దేవాలయంలో ప్రదక్షిణ చేయు భక్తులు కాళ్ళు కాలకుండా నాలుగు మాడవీధులలోనూ, దేవాలయ ప్రాంగణంలో కొబ్బరి తివాచీలు ఏర్పాటు చేయడం జరిగినదని, రూ.17. 1116, రూ.200 క్యూ లైన్ల నందు పూర్వము స్టాపర్లు పెట్టి క్యూ లైన్లు నిర్వహణ చేసేవారమని, ప్రస్తుతం రూ.1116, రూ.200 క్యూ లైన్లలో స్టెయిన్ స్టీల్ క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఆత్రేయపురం టీడీపీ నాయకులు ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సూచనలతో ఈఓ చక్రధరరావు ఎనిమిది నెలల కాలంలో ఎన్నడూ లేని అభివృద్ధి ని చేసారని కొనియాడారు. రాబోయే రోజులలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కాల్పించేలా కృషి చేస్తామని తెలిపారు.

# జనసంద్రంగా మారిన కోనసీమ తిరుమల వాడపల్లి

## - రికార్డు స్థాయిలో రూ,60 లక్షలు దాటిన ఆదాయం



**ఆత్రేయపురం , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రం శనివారం భక్త జనసంద్రంగా మారింది. ఏడు వారాలు నోము ఆచరించే భక్తుల గోవింద నామస్మరణతో మాడవీధులు కిక్కిరిసిపోయాయి. లక్ష కు పైగా భక్తులు విచ్చేసి ప్రదక్షణ లు గావించారు. దీంతో తెల్లవారుజాము నుండి ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. వేకువజామున 3 గం టలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన భక్తుల రద్దీ.. రాత్రి 10 గంటలవరకు కొనసాగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అత్యధికంగా తరలివచ్చారు. స్వామి వారిని, భక్తి శ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఒక్కరోజు. లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించు కోగా.. 40వేలమంది అన్నప్రసాదాన్ని స్వీక రించారు. వాహనాలతో పార్కింగ్ ప్రాంతమంతా కిక్కిరిసింది. ప్రత్యేక దర్శనాలు తదితర ద్వారా.. స్వామివారికి 60 లక్షల30 వేలు ఆదాయం సమకూరింది. వివిధ జిల్లాల నుండి ఆర్టిసి అధికారులు ప్రత్యేక బస్సులను నడిపారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పి. రాంబాబు, తో పాటు, పోలీసులు, గ్రామస్తులు.. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా మాడ వీదులు చలువ పందిళ్ళు, వేశారు. అలాగే మంచినీరు, మజ్జిగ, చంటిపిల్లలకు పాలు, బిస్కెట్స్ పంపిణీ చేసారు.

# భారీ టిప్పర్లుతో.. భయాంధోళనలో గ్రామీణులు

**శంఖవరం , జూన్ 06, ( ప్రభాతవార్త ) :** శంఖవరం మండలంలోని గ్రామాల్లో నిత్యం వందలాది సంఖ్యలో టిప్పర్లు భారీ నల్లరాతి బండలు, ఎర్రమట్టి,లేటరైట్ లను తరలిస్తూ రేయింబవుళ్ళు తిరుగుతూనే ఉన్నాయి. వీటివల్ల ప్రజలు శ్వాసకోస వ్యాధుల బారినపడిన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది.చిన్న చిన్న రోడ్లు కావడంతో తరచూ ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. అయి నప్పటికీ ఈ చిన్న రోడ్లపై భారీ టిప్పర్లు మితిమీరిన వేగంతో రావడం వల్ల పాఠశాలలకు వెళ్ళే విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు నిత్యం భయభ్రాం తులకు లోనవుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో శనివారం వేకువజామునే శంఖవరంలోని సాయిబాబా గుడి ఎదురుగా ఒక టిప్పర్ వెనుక చక్రాలు ఊడిపోగా, ఇవి సుమారు 50 మీటర్ల దూరం మేర దొర్లుకుంటూ పక్కనే గల పెద్ద కాల్వలో పడిపోయాయి.అదే ఉదయం సమయంలో జరిగి ఉంటే ఇది పెను ప్రమా దానికి కారణమై ఉండేదని స్థానికులు తెలుపు చున్నారు. రహదారికి మధ్యనే టిప్పర్ ఆగిపోవడంతో ఈ ప్రాంతం మీదుగా వెళ్ళే టిప్పర్లన్నీ వందలాదిగా రోడ్ల పక్కనే నిలిచిపోవడం ఈ మార్గంలో పయనిస్తున్న టిప్పర్ల సంఖ్యను తెలుపుతుంది.రహదారిపై టిప్పర్ సుమారు 15 గంటల పాటు నిలిచిపోయినా యాజ మాన్యంగాని, సంబంధిత కాంట్రాక్టర్ గాని టిప్పర్ ను తరలించే ప్రయత్నం చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనితో విషయం తెలుసు కున్న ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ఘటనా ప్రాంతానికి చేరుకుని, సంబంధిత టిప్పర్ల యాజమాన్యంతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసి, త్వరితగతిన మరమ్మత్తు చేయించి రహదారికి ఆటంకం లేకుండా చేయాలన్నారు. నిలిచిపోయిన టిప్పర్ ను తప్పించే ప్రయత్నంలో సమీపంలోనే గల అచ్చారావుకు చెందిన గృహాన్ని గుద్దుకుంటూ వెళ్ళిపోవడం, వీటి బరువుకు సీసీ రోడ్లు ధ్వంసం కావడంతో వీటిని సురేష్ పరిశీలించారు.

# స్వర్గీయ పల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలి

## - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రిమాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి విచారకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు తండ్రి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆయన ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ఓదార్పు, మనోధైర్యం కల్పించారు. స్వర్గీయ పల్లా సింహాచలం మృతి తెలుగుదేశం పార్టీకు తీరనిలోటని అన్నారు. సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. 80వ దశకం నుంచి రాజకీయాల్లో ఉన్న సింహాచలం విశాఖ-2 ఎమ్మెల్యేగా



ఎనలేని సేవలందించారని, నగర అభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేశారని గుర్తు చేశారు.

ఆయన భౌతికంగా మనకు దూరమైనా ఆయన చేసిన సేవలు చిరకాలం ప్రజల గుండెల్లో గుర్తుండిపోతాయన్నారు. పల్లా శ్రీనివాసరావు కీ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

# అఖండ హరినామ సంకీర్తనకు శ్రీనివాస భక్తి భజన బృందం

**అంబాజీపేట , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** అంబాజీపేట కొర్లపాటివారి పాలెంనకు చెందిన శ్రీ శ్రీనివాస భక్తి భజన బృందం తిరుమలకు బయలుదేరింది. తిరుమల తిరుపతి దేవస్థానం( టీటీడీ) ఆహ్వానం మేరకు ఈ నెల 9న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సన్నిధిలో చేపట్టే అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనేందుకు శనివారం వెళ్లారు. భజన గురువులు



వాసంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 16 మంది మహిళా భజన బృందం కొర్లపాటివారిపాలెం వెంకన్న సన్నిధిలో స్వామివారిని దర్శించుకుని తిరుమలకు బయలుదేరారు.

# ఇంటర్ ఫలితాలలో తిరుమల విద్యాసంస్థల ప్రభంజనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 06, ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రధమ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. జూనియర్ ఇంటర్ ఎమ్.పి.సి. విభాగంలో 470కి 167 మార్కులు




30 మంది విద్యార్థులు సాధించారని, 465 పైన 782 మంది, 460 పైన 3013 మంది, 450 పైన 4704 మంది సాధించారని, బై, పి.సి. విభాగంలో 4408 437 మార్కులు 4 గురు విద్యార్థులు సాధించారని, 435 పైన 120 మంది, 430 పైగా మార్యులు 393 మంది, 400 పైగా మార్కులు 723 మంది సాధించారని ఆయన తెలియజేశారు.

# శ్యామ్ జాదూగర్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ డే కేర్ హెూం ప్రారంభం



**ఆత్రేయపురం , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** అనూస్ స్వచ్ఛంద సంస్థ శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా అన్నపూర్ణ డే కేర్ హెూం ఫర్ ఏజ్డ్ ను ప్రారంభించింది. దీని ద్వారా వృద్ధులకు వైద్య సేవలు భోజన సదుపాయం ఆటలు పాటలు వంటి ఉచిత సేవలను అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లండన్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ సీత లు తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది వృద్ధులకు ఉచిత అధునాతన వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం వృద్ధులకు ఆటపాటలు పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు.

అనంతరం వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బర్లంక ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ తేజశ్రీ శ్యామ్ జాదూగర్ అన్నపూర్ణ రుషిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మూడు రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు

**కోనసీమ బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర – 2025' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా పై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ యోగా అవగాహన కార్యక్రమాలలో భాగం గా డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సీనియర్ పౌరులతో ప్రత్యేక థీమాటిక్ యోగా శిబిరాలు నిరహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ఆదివారంఉదయం 7.00 గంటల నుండి 8.00 గంటల వరకు మూడు ప్రధాన డివిజనల్ కేంద్రాల్లో జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అమలాపురం డివిజన్ కి సంబంధించి అమలాపురంలోని మెట్ల సత్యనారాయణ పార్క్ నందు ,కొత్తపేట డివిజన్ కి సంబంధించి కొత్తపేట ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో,రామచంద్రపురం డివిజన్ కి సంబంధించి రామచంద్రపురం లోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ కళాశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ యోగా ప్రదర్శనలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, ఆయా డివిజన్లలో ఉన్న స్థానిక సీనియర్ సిటిజన్ల భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. వారి శారీరక ఆరోగ్యానికి తోడుగా మానసిక ప్రశాంతతను కల్పించే విధంగా ప్రణాళికాబద్ధంగా యోగా ఆసనాలు, శ్వాస నియంత్రణ (ప్రాణాయామం), ధ్యానం (మెడిటేషన్) వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. వయోవృద్ధుల్లో ఆరోగ్య చైతన్యం పెంపుతో పాటు, యోగా పట్ల ఆసక్తిని కలిగించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని.. వయోవృద్ధులందరూ యోగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

# రైతులకు ఎటు వంటి ఆటంకం లేకుండా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి : మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 07, ( ప్రభాతవార్త ) :** నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో అధికారులతో కూడిన ఎక్సపెర్ట్ కమిటి క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, రైతులకి ఎటువంటి ఆటంకం లేకుండా తగిన ప్రతిపాదనలతో కూడిన నివేదిక అందచేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవిన్యూ, రైల్వే అధికారులతో మంత్రి, కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ పివిఎన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో రైతులు వెల్లడి చేస్తున్న అభ్యంతరాలకు సహేతుకమైన పరిష్కార మార్గం చూపడం ముఖ్యం అన్నారు. ఈ



వంతెన నిర్మాణం వలన రైతులు నష్టపోతరన్న అపోహ కారణం అన్నారు. రైతులకి మేలు చేసే క్రమంలో, భూ సమతుల్యత, ఎత్తు పల్లాలను గుర్తించి, అందుకోసం ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఇందుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో సింగవరం, శెట్టిపేట , తాళ్ళపాలెం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్ట్ వలన తూర్పు గోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వొస్తుందని పేర్కొన్నారు. ఎర్ర కాలువ వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రమాదం నేపధ్యం లో పరిష్కారం కోసం అధికారులు ఇచ్చే సూచన లను అనుసరించి జిల్లా మంత్రి వర్యులుతో చర్చించి , అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కు నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిపుణుల బృందం, ఆర్డీవో , రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు , ఎస్ ఈ ఇరిగేషన్ , జిల్లా వ్యవసాయ అధికారి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందచేయాలని రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రైల్వే పీవీఎన్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత, రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ , నిడదవోలు తాహసిల్దార్ బి. నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పేపర్ కప్పలతో కోట్ల ఆదాయం!



**ఇంట్లో కూర్చుని ఫుడ్ ఆర్డర్లు పెట్టేవారి సంఖ్య రోజుకీ పెరుగుతోంది. మరో పక్క క్లౌడ్కిచెన్ల ఏర్పాటుతో ఆహారరంగంలో ఉపాధి పొందుతోన్న మహిళల శాతమూ ఎక్కువైంది. అయితే, ఇద్దరికీ ప్రధాన సమస్య ప్యాకింగే. ప్లాస్టిక్ వేడివేడి పదార్థాలు హానికరమని ఆహారం, పదార్థాలు ఒలికిపోవడం, కారడం వంటివాటితో ఇబ్బంది తయారీదారులకూ ఎదురవుతోంది. వీటన్నింటికీ సుస్థిర ప్రత్యామ్నాయాలు చూపిస్తోంది. బెంగళూరుకి చెందిన ధన్వితా సత్యానంద్. అదేంటో తెలుసుకుందామా!**

ధన్వితది కర్ణాటక. చదువు పూర్తయ్యాక ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో కొన్నాళ్లు పనిచేశారామె. కానీ, స్వయం శక్తితో ఎదగాలన్న కోరికతో వ్యాపార రంగంలోకి అడుగు పెట్టాలనుకున్నారు. ఆగ్రెన్జ్ పేరుతో హోటల్ రెస్టారంట్ సప్లై ఇండస్ట్రీలో సంస్థను కలిగి ఉంది. పెట్టిన కొన్నాళ్లు బాగానే ఉంది. ఈలోగా కోవిడ్19 లాక్‌డౌన్‌తో వ్యాపారం ఆగిపోయింది. దాంతో కొంత నిరాశ పడ్డారు. కానీ, సమయంలో ఎదురైన అనుభవాలు, సమస్యలు పర్యావరణంపై అవగాహన పెంచుతాయి. దాంతో మరో ఆలోచన చేయాలనుకున్నారు. భర్త, అన్నల సాయంతో 'ఎకోజ్ బయోవేర్' పేరుతో ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా స్పిల్ ప్రూఫ్, హీట్ సేఫ్‌లతో పాటు 98 శాతం బయోడిగ్రేడబుల్ రెస్టారంట్ ప్యాకేజింగ్ తయారీ మొదలు పెట్టారు.

**అత్యధిక స్థాయి వద్ద...** ఫుడ్ గ్రేడ్ పేపర్ బౌల్స్, కప్పులు, పెట్టెలు, పేపర్‌కప్పులు, పిజాబాక్స్‌లు, సలాడ్ బౌల్స్, సూప్ బౌల్స్, వంటివెన్నో తయారుచేశారు. మూతలు... ఇలా అన్నీ ఐటీసీ పేపర్‌తో చేసినవే వేడివేడి రసం, సాంబార్, గ్రేవీలన్నీ వీటిల్లో ప్యాకింగ్ చేయొచ్చు. ఇవి వేడిని తట్టుకోగలవు. అంతేకాదు, ఇవన్నీ వాటర్ ప్రూఫ్ కావడం వల్ల ఈ ప్యాకింగ్ చేయిచ్చు. అత్యధిక ఉష్ణోగ్రతల వద్ద ఫార్మింగ్ యంత్రాలను ఉపయోగించి వీటిని చేస్తారు. 50 నుంచి 1000 ఎంల్ వరకూ వివిధ పరిమాణాల్లో ఇవి లభిస్తాయి. ఇప్పటివరకూ ఎకోజ్ సుమారు 4.5 కోట్లకు పైగా యూనిట్లను ఉత్పత్తి చేసింది. వీరి ఖాతాదారుల్లో ఎంటీఆర్, లులుహైపర్ మార్కెట్లు, మాగ్నోలియా బేకరీ, మిలానో ఐస్‌క్రీమ్స్, రిట్జ్-కార్ల్‌టన్ వంటి ప్రముఖ బ్రాండ్లెన్నో ఉన్నాయి తాజాగా సస్టెయినబుల్ ప్యాకేజింగ్ డిమాండ్ అధికంగా ఉన్న యుకె మార్కెట్‌లోకీ ప్రవేశించింది. భారత్‌తో పాటు యుఎఇ, యూరప్, న్యూజిల్యాండ్, నార్త్ అమెరికాలోని ఫుడ్ బ్రాండ్‌లకు సరఫరా చేస్తుంది. పదికోట్లకు పైగానే ఆదాయం అందుకుంటోంది. □

# ఆమె 'వరల్డ్' ఫేమస్ డిజైనర్



**ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన 108 మంది అమ్మాయిలు. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ మన వస్త్రధారణలో ఎంత చక్కగా మెరిసిపోయారో! ఇంతమందికి డిజైన్ చేయడం ఆషామాషీ కాదు. కానీ ఎవరి కనుసన్నల్లో ఇవన్నీ రూపొందించారని తెలుసా?** అర్చనా కొచ్చర్. **ఆ ప్రయాణాన్ని పంచుకున్నారిలా...**

ఫ్యాషన్ అనగానే కొత్తగా చూస్తాం కానీ... ఇది భారతదేశంలో ఎప్పట్నుంచో ఆచరణలో ఉంది. ఒకప్పుడు అమ్మలే డిజైనర్లు. పిల్లలకోసం వాళ్లే ప్రత్యేకంగా దుస్తులు కుట్టేవారు. వాటిని వేసుకుని పిల్లలు ఎంత ముద్దుగా కనిపించేవారో! ఇప్పుడు అంతర్జాలం అందుబాటులోకి వచ్చాక సమాచారం సేకరించడం ఇంకా సులువు అందుకే ఎవరైనా ఫ్యాషన్ అనుకరించొచ్చు అని చెబుతా. ఈ రంగంలో నాది 30 ఏళ్ల అనుభవం. నేనూ ఎన్నో విషయాలు నేర్చుకుంటూనే ముందుకు సాగాను.

షారూక్ ఖాన్, కరీనా కపూర్, మలైకా అరోరా... ఇలా ఎంతోమంది బాలీవుడ్ నటీనటులకు దుస్తులు డిజైన్ చేశాను. అంతర్జాతీయ ఫ్యాషన్ వీక్‌ల్లో ప్రయోగా లెన్నో చేసి... ఫేమస్ అయ్యా. అంతమాత్రాన ఇది ఒక విభాగానికో, వర్గానికో పరిమితం కాదు. మన శరీరానికి నప్పే, అందాన్ని పెంచే దుస్తులను ఎంచుకోగలిగితే చాలు. దాని పెద్ద మొత్తం ఖర్చు చేయాల్సిన పని లేదు. వ్యక్తులు కష్టమనిపిస్తే మన శరీరతత్వాన్ని పోలిన సెలెబ్రిటీలను అనుకరిస్తేసరి. వాళ్లకి ఎలాగూ తమ ఆహారంపై పనిచేసే బృందాలు ఉంటాయి. మీరు వాళ్లని గమనించూ టైలర్ దగ్గర కుట్టించు కోండి. ఖర్చు ఎక్కువ అవదు. మనకి నప్పుతుందా అనేది ప్రధానంగా చూసుకోవడమే ప్రధానమిక్కడ.

**అటు ఆఫ్రికా.. ఇటు చైనా ....** నా ఇన్నేళ్లమే మిస్ వరల్డ్ పోటీలకు పనిచేసే అవకాశం ఇచ్చింది. ఇక్కడ పోటీదారులకు వేషధారణ లను దృష్టిలో పెట్టుకొని కలర్ ప్యాలెట్లకు ఎంపిక చేశాం. పోటీవాదుల శరీరాకృతి ఆధారంగా 2004 పైగా మునులను రూపొందించాం. అదీ నెల రోజుల్లోనే అయిన వాళ్లు ఏడడుగుల వరకు పొడవుంటే నేపాల్, చైనా వాళ్లు ఆడడుగు లుంటారు. ఇలా అనేక రకాల వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేశాం. ఇది 643 మంది ఆర్టిజన్స్ 34 మంది టైలర్లు, ఏడుగురు మాస్టర్లు 58 మంది సహాయకుల శ్రమ.

**ఇక్కత్.. నారాయణ పేట...**

తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన ఈ దుస్తుల కోసం.. పోచంపల్లి సహా ఎన్నో ప్రాంతాలు తిరిగాం, స్థానిక నేతన్నలు, చేతి వృత్తుల వారితో కలిసి డిజైర్లను రూపొందించాం.

2025 ట్రెండ్ రిపోర్టు... లిక్విడ్ గోల్డ్‌కి ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని అగ్గిపెట్టెలో పట్టే లిక్విడ్ గోల్డ్ ఫ్యాబ్రిక్‌ను వినియోగించుకుంటాం.

కానీ తెలంగాణలో ఎప్పట్నుంచో ఇలాంటి చీరలు ప్రసిద్ధి చెందడం విశేషం. దీనితోపాటు డబుల్ ఇక్కత్, గొల్లబామ నారాయణపేట చీరలు, బ్రొకేడ్‌లు బంగారంతో నేసిన మల్బరీ సిల్క్ చీరలతో తెలంగాణ చరిత్ర, సంప్రదాయం ప్రతిబింబించే డిజైన్లను రూపొం దించాం. క్లిష్టమైన ఆరీ వర్క్స్. జర్దోని ఎంబ్రాయిడరీలతోపాటు ముత్యాలు, భారతీయ ఆభరణాల గొప్పతనాన్ని పచ్చలు, కెంపులు, బంగారం వంటి ఆభరణాల బోర్లతో రాచరికాన్ని సూచించే రంగులను చేర్చాం. తద్వారా హైదరాబాద్ సంస్కృతిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాం. సాధారణంగా పెళ్లిళ్లు, వేడుకలు వంటి ప్రత్యేక సందర్భాలలోనే బంగారాన్ని ఎక్కువగా వేసుకుంటాం. కానీ బంగారాన్ని దుస్తుల్లో డిజైన్ చేసి ధరించడం ఇక్కడి ప్రత్యేకత, వీటికి బాలీవుడ్ ఎంబ్రాయిడరీ లెహెంగా డిజైన్‌లో జత చేసి, లంగా ఓణీలుగా తీసుకొచ్చా. □

# చిన్నారుల స్నేహం ..



కొంతమంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరి తోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి. తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవుతుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయత్నించమని చెప్పాలి. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది. □


# ఎప్పుడు కావాలన్నా కమ్మని కాఫీ



ముక్కుపుటాలని హాయిగా పలకరించే కాఫీ పరిమళం ఒక్కసారి అలవాటైందా.. ఇక అంతే! వదల్లేం. మంచి కాఫీ కలపడం ఒక ఆర్ట్ అంటారు. ఆ కెమిస్ట్రీ కుదరడం అందరికీ సాధ్యం కాదు. కానీ ఎక్కడైనా ఏ సమయంలో అయినా ఒకేలా ఉండే కాఫీని అందించాలనుకున్నారు కొమిటీర్ సంస్థను స్థాపించిన మాథ్యూరాబర్ట్స్. ఇందుకోసం తొమ్మిదేళ్లు కష్టపడి ఫ్రీజింగ్ కాఫీని తయారుచేశారు. ఈ కాఫీని కలపడానికి ఎక్కువ సమయం పట్టదు. బరిస్తా కాఫీ రుచిని ఇంట్లోనే పక్కాగా అందించేందుకు ఆధునిక బ్రూయింగ్ టెక్నిక్ నైపుణ్యాలని పాటించి ఈ కాఫీని తయారుచేసింది కొమిటీర్ సంస్థ. ఈ ఆలోచన నచ్చడంతో ఇన్వెస్టర్లు కోట రూపాయలని పెట్టుబడిగా అందించారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎనిమిది రకాల కాఫీ గింజలతో తయారుచేసిన ఈ ఫ్రిజింగ్ కాఫీ.. మనికి బిళ్లల రూపంలో దొరుకుతుంది. కాఫీ కావాలనుకున్నప్పుడు పాలల్లో కలిపితే సరి. అన్నట్టు ఈ ఏడాది ప్రపంచ ఉత్తమ ఆవిష్కరణల్లో దీన్ని ఒకటిగా టైమ్ పత్రిక పేర్కొంది. □

# దేవుడి సన్నిధిలో కాసేపు..

'ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవాజీవముతోడు నా మాటప్రకారము గాక, యీ సంవత్సరములలో మంచైనను, వర్షమైనను పడదని ప్రకటించెను. (1రాజులు 17:1). ఈ మాటలు అన్నది ఏలీయా అనే దేవుడి ప్రవక్త. ఎవరితో అన్నాడు అంటే ఇశ్రాయేలు రాజైన ఆహాబుతో అన్నాడు. ఎందుకని ఈ మాటలు ఏలీయా చెప్పాడు? ఆహాబు తన దేవుడైన యెహోవాను సేవించడం మానేసి, అన్యుల దేవతలను అనుసరించడం వల్ల దేవుడు దేశంలో వర్షం లేకుండా చేశాడు. ఇక్కడ ఏలీయా మాటల్ని గమనిస్తే..నేరుగా రాజువద్దకు వెళ్లి, ధైర్యంగా నేను దేవుడి సన్నిధిలో నిలబడి మాట్లాడుతున్నాను అని చెప్పాడు. ఏలీయా దేవుడి సన్నిధిలో జీవించడం నేర్చుకున్నాడు. దేవుడితో తన అనుబంధాన్ని మరణించేంతవరకు కొనసాగించాడు. దేవుడి సన్నిధిలో మనం జీవిస్తే మనకు వచ్చే లాభం ఏమిటో ఏలీయా ఎదుర్కొన్న పరిస్థితుల నుంచే తెలుసుకుందాం. మొదట ఆదేశంలో దేవుడు వర్షం రాకుండా చేశాడు. అంటే ఆ దేశంలో కరువు వచ్చింది. కరువుకాలంలో దేవుడు కాకుల ద్వారా ఏలీయాకు ఉదయం, రాత్రి రొట్టెను, మాంసాన్ని పంపాడు. ఒకవైపు ప్రజలు కరువుతో అల్లాడుతుంటే దేవుడి మాత్రం ఏలీయాను రొట్టె, మాంసంతో పోషించాడు. తర్వాత ఏలీయాను దేవుడు ఒక విధవరాలి ఇంటికి నడిపించాడు. ఏలీయా ద్వారా దేవుడు ఆ విధవరాలిని, ఆమె కుమారుడిని పోషించాడు. ఏలీయా ద్వారా దేవుడు ఒక విధవరాలికి, ఆమె కుమారుడికి ఆహారం లభించడం వల్ల జీవించారు.



ఏలీయా దేవుడి సన్నిధిలో జీవించడం వల్ల కరువులో పోషించబడ్డాడు, ఆయన ద్వారా మరో ఇద్దరికి ఆహారం దొరికింది. అవును మనం కూడా నిత్యం దేవుడి సన్నిధిలో జీవిస్తే తప్పనిసరిగా కరువులో దేవుడు మనల్ని మనతోపాటు మనపై ఆధారపడ్డవారిని కూడా పోషించి, సంరక్షిస్తాడు. మన చుట్టూ ఎన్నో విపత్కరపరిస్థితులను చూస్తున్నాం. భద్రత, క్షేమం అనేది ఎక్కడా లేదు. ఒకవైపు అనేక కంపెనీలు ఉద్యోగులను తీసివేస్తున్నారు. మరోవైపు ప్రకృతి విపత్తులు. ఇలా పలు సమస్యలతో మనం సతమతమవుతున్నాం. ఈ పరిస్థితుల్లో మనం ఏం చేయాలి? నిజదేవుడైన యేసుక్రీస్తును సేవించాలి. నిత్యం ఆయనతో మన అనుబంధాన్ని కొనసాగించాలి. ఆయన సన్నిధిలో మనం జీవించాలి. అప్పుడే మనం ఏ సమస్యలనైనా ఎదుర్కోగలం. దేవుడే మనల్ని సంరక్షిస్తాడు, కాపాడుతాడు. మనం దేవుడిపై ఆధారపడడం మన బాధ్యత, మన అవసరాలను తీర్చడం ప్రభువు బాధ్యత. కాబట్టి ఏలీయాలాగా మనం కూడా దేవుడి సన్నిధిలో జీవిద్దాం. ఆయన సన్నిధిలో జీవిస్తే, సమాధానంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మనకెన్నో పనులు, ఎన్నో ఒత్తిడిలు ఉన్నాయి. వాటన్నింటిని పక్కనపెట్టి, రోజుకు కొంతసేపు ప్రార్థనలో గడపడం ముఖ్యం. ఈ ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రార్థన ద్వారా దేవుడి సహవాసంలో ముందుకు సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# రుచికరమైన చింతాకు రుచులు



**మాంసం, చేపలు, రొయ్యలు.. ఇలా ఏవైనా సరే చింత చిగురురుచి ముందు దిగదుడుపే. అందుకే ఏ కూరతో అయినా సరే ఇది జట్టు కట్టేస్తుంది. చిరు పులుపుతో నోరూరిస్తుంది. మరి మీరేం వండాలని ఆలోచిస్తున్నారా? మీ కోసంమే ఇవి.**

## పులిహోర ..

**కావలసినవి :** చింతచిగురు-కప్పు, పొడి అన్నం- రెండు కప్పులు, వేరు సెనగ పప్పు-మూడు పెద్ద చెంచాలు, సెనగపప్పు-రెండు పెద్ద చెంచాలు, ఆవాలు-అర టీ స్పూను, మినపప్పు-పెద్ద చెంచా, పసుపు-కొద్దిగా, కరివేపాకు-నాలుగు రెబ్బలు, ఎండు మిర్చి-మూడు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, ఇంగువ-చిటికెడు.



**తయారీ :** అన్నం (ఉడుకుతున్నప్పుడే ఒక చెంచా నూనె, చిటికెడు ఉప్పు కలిపి) పొడిగా వండి చల్లార్చాలి. అర టీ స్పూను నూనెలో చింత చిగురును పచ్చివాసన పోయేవరకు చిన్నమంటపై వేయించి పక్కనుంచాలి. అదే కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి వేరుసెనగ గింజలు, సెనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు పసుపు, ఇంగువ ఒక్కొకనకటిగా వేగనిచ్చిత తాలింపుని చిగురుతో పాటు అన్నంలో కలిపితే సరి.

## కొబ్బరి పచ్చడి..

**కావలసినవి :** చింతచిగురు- కప్పు, తాజా కొబ్బరి ముక్కలు-కప్పు, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినత, పచ్చిమిర్చి-అయిదు, ఎండుమిర్చి-ఏడు, ఆవాలు-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతులు-కొద్దిగా, ఇంగువ- చిటికెడు, నూనె- మూడు చెంచాలు. **తాలింపు కోసం:** ఆవాలు, జీలకర్ర, మినపప్పు- చెంచా చొప్పున, కరివేపాకు- రెండు రెమ్మలు, ఎండుమిర్చి- ఒకటి.



**తయారీ :** బాణలిలో నూనె పోసి కాగాక చింత చిగురు, కొబ్బరి ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తప్ప మిగిలినవన్నీ వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. అవి చల్లారాక మిక్సీలో వేసి ఓసారి తిప్పాలి. ఈ మిశ్రమానికి మిగిలిన పదార్థాలు కూడా చేర్చి మెత్తగా రుబ్బు కోవాలి. దీనికి చివరగా తాలింపు వేస్తే పచ్చడి తయారవుతుంది. అన్నంలోకి ఈ పచ్చడి చాలా బాగుంటుంది.

## చిన్న చేపలతో ..

**కావలసినవి :** చిన్న చేపలు-అరకిలో, చింత చిగురు-పావు కప్పు, ఉప్పు-రుచికి సరిపడా, ధనియాలపొడి-చెంచా, పసుపు కొద్దిగా, కారం-మూడు చెంచాలు, టొమాటో- చిన్నది, ఉల్లి పాయలు-మూడు, పచ్చి మర్చి-నాలుగు, కరివేపాకు-రెండు రెబ్బలు.



**తయారీ :** ముందుగా చేపల్ని శుభ్రంగా కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు చింతాకుని చేత్తో పొడిలా నలిపి అందులోకి వేసుకోవాలి. ఆపై సన్నగా కోసి పెట్టుకున్న ఉల్లిపాయ,పచ్చిమర్చి ముక్కల్ని, ధనియాల పొడి, కారం, ఉప్పు, పసుపు అన్నీ సంగం చొప్పున అందులో వేసి కలిపి మూత పెట్టి ఓ గంట పక్కనుంచాలి. ఈలోగా పొయ్యి వెలిగించి బాణలీలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమర్చి వేయించాలి. అవి రంగు మారాక మిగిలిన ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి వేసి మూతపెట్టేయాలి. కాస్త నూనె పైకి తేలాక కలిపి పెట్టుకున్న చేపల్ని కూడా వేసి గరిటె పెట్టకుండా గిన్నె పైకి ఎతినత కదపాలి. ఇలా చిన్న మంటమీద కాసూపు మగ్గనిచ్చాక నీళ్లు పోసుకోవాలి. అవన్నీ ఆవిరై కూర దగ్గర పడ్డాక కొంచెం కొత్తిమీర చల్లుకకుంటే సరి.

## మటన్ ..

**కావలసినవి :** చింత చిగురు-కప్పు, మటన్-అర కేజీ, ఉల్లిపాయలు-నాలుగు, పచ్చిమర్చి-ఐదు, ఉప్పు, కారం-రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-పెద్ద చెంచా, పసుపు-చిటికెడు, ధనియాల పొడి, గరం మసాలా-రెండు పెద్ద చెంచాల చొప్పున, నూనె-కొద్దిగా, జీలకర్ర-చెంచా, బిర్యానీ ఆకులు-మూడు.



**తయారీ :** మటన్‌ని కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చింత చిగురును శుభ్రం చేసుకుని చేతులతో నలిపి పొడి చేసుకోవాలి. ఇప్పుడు, ఉల్లి,పచ్చిమిర్చిలను సన్నగా కోసి పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనెపోసి కాగాక.. జీలకర్ర, బిర్యానీ ఆకులు, ఉల్లి, పచ్చిమర్చి ముక్కలు వేసి రంగు మారే వరకూ మగనగనివ్వాలి. ఆపై వెల్లుల్లి పేస్తుని చేర్చి పచినచవాసన పోయే వరకూ ఉంచి, తర్వాత మటన్ వేసి మూత పెట్టాలి.ఇది మగ్గాక ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు నిమిషాలాగి ధనియాలపొడి, గరం మసాలా, కొత్తిమీర తరుగు కూడా చల్లి మూత పెట్టాలి. ఇందులో నీళ్లు పోసి నూనె పైకి తేలే వరకూ మంట మధ్యస్థంగా ఉంచి అడుగంటకుండా తిప్పాలి. అప్పుడు కొన్ని నీళ్లు పోసి మూతకు విజిల్ పెట్టి ఆరు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక ముక్క ఉడికిందో లేదో చూసిచ ఇంత చిగురు కలిపి మరో ఆరేడు నిమిషాలు సిమ్‌లో ఉంచి ఉడకనివ్వాలి. ఈ కూరను వేడి వేడి అన్నంలోకి తింటే భలే రుచిగా ఉంటుంది.


## చికెన్ ఫ్రై ..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్-అరకేజీ, చింతచిగురు-ఒకటింపావు కప్పు, కొబ్బరి తురుము-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమర్చి-మూడు, పసుపు-పావుచెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు, దాల్చినచెక్క-రెండు ముక్కలు, అవంగాలు-మూడు.

**తయారీ :** చింత చిగురును శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె పోయాలి. అదికాగాక దాల్చినచెక్క, లవంగాలు వేసి వేయించుకోవాలి. అందులోనే ఉల్లిపాయముక్కలు, పచ్చిమర్చి తరుగు వేయాలి. అవి బాగా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద,చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టేయాలి. అయిదు నిమిషాల య్యాక పసుపు, కారం, తగినంత ఉప్పు, ధనియాలపొడి, కొబ్బరి తురుము, గరంమసాలా వేసి బాగా కలిపి మూత పెట్టాలి. చికెన్ పూర్తిగా ఉడికాక చింతచిగురు వేసి బాగా కలపాలి. ఇప్పుడు స్టౌవ్ సిమ్‌లో పెట్టి మధ్య మధ్య కలుపుతూ ఉంటే కాసేపటికి కూర పొడిపొడిగా అవుతుంది. అప్పుడు దింపేయాలి. □

# గ్లాస్ రిన్సర్



వంట చేసిన పాత్రలన్నింటి నీ సింకులో వేసి, డిష్‌వాషర్‌తో తోమి శుభ్రం చేస్తాం. గ్లాసులు, బాటిళ్ల విషయానికొస్తే వాటిని తోమాల్సిన అవసరం ఉండదు. కేవలం నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. అందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన పరికరమే గ్లాస్ రిన్సర్ పరికరం. దీన్ని సింకు పక్కనే అమర్చుకో వచ్చు. గుండ్రంగా, వెడల్పుగా ఉండే ఈ పరికరంపై గ్లాసును ఉంచి ఒత్తితే చాలు. నీళ్లు వేగంగా వచ్చి గ్లాసు లోపలి భాగాల్ని శుభ్రం చేస్తాయి. ఇది కేవలం గ్లాసుల కోసమే కాదు.. బాటిళ్లు, సీసాల మూతలు శుభ్రం చేయడానికీ ఉపయోగపడుతుంది. □

## 'కుబేర' నాగార్జున డబ్బింగ్ పూర్తి

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారా గణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. కుబేర మూవీ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా కింగ్ నాగార్జున కుబేరకు తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో నాగార్జున, శేఖర్ కమ్ముల, నిర్మాత పుష్కర్ రామోహన్ కలిసి మాట్లాడుతున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోష నల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. ప్రమోష నల్ కంటెంట్‌తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చి దిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తు న్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## 'మై లవ్' విడియో సాంగ్ గ్రాండ్ లాంచ్

ప్రతిష్టాత్మక మెగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ సమర్పణలో కిషోర్ తేజా, సాత్విక లీడ్ రోల్స్‌లో నటించిన మై లవ్ ఆల్బమ్ సాంగ్ గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఎస్‌కెటి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో వాకాడ అప్పా రావు నిర్మించిన ఈ ఆల్బమ్ ప్రేక్షకుల మనసులను హత్తుకునే భావోద్వే గంతో కూడిన సంగీతం, రిఫ్రెషింగ్ విజు వల్స్‌తో అదిరిపోయింది. ఈ సాంగ్ కి సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించగా, క్రాంతి ఆచార్య మనసుని కదిలించే సంగీతాన్ని అందించారు. కపిల్ కపిలన్ అద్భుతంగా ఆలపించిన ఈ పాట మ్యూజికల్ లవర్స్‌ని మెస్మరైజ్ చేసింది. కిషోర్ తేజా, సాత్విక కెమిస్ట్రీ లవ్లీగా వుంది. రామ్ రెడ్డి పన్నాలా కాన్సెప్ట్, డైరెక్షన్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. జయపాల్ రెడ్డి నిమ్మల సినిమాటోగ్రఫీ విజువల్స్ ట్రీట్ ని అందించాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా వైరల్ అయ్యింది. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కిషోర్ తేజ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా డైరెక్టర్ రామ్ రెడ్డి ఈ పాట కోసం సినిమా స్థాయిలో కష్ట పడ్డారు. చాలా అద్భుతంగా చేశారు. మా డీవోపీ జయపాల్ రెడ్డి చాలా హార్డ్ వర్క్ చేసి అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. మేమంతా ఒక టీంగా ఈ సాంగ్‌ని చేయడం జరిగింది. అందుకే ఇంత అద్భుతంగా వచ్చింది. ఈ పాట తెలుగు తమిళ్ హిందీ మూడు భాషల్లో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. క్రాంతి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాట చూసి ఎలా ఉందోఆడియన్స్ డిసైడ్ చేయాలి. మా టీంకి మీడియా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత వాకాడ అప్పారావు చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్‌తోనే సాంగ్ ఇంత అద్భుతంగా వచ్చింది. చాలా మంచి సాంగ్ ఇది. ఆడియన్స్ అందరూ చూసి లైక్ షేర్ సబ్స్క్రైబ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. యాక్టర్ రమణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. కిషోర్‌ని వెండితెరపై మీద హీరోగా చూడాలనిపిస్తుంది. ఆయన అవకాశం ఇస్తే ఆయన హీరోగా నేను విలన్‌గా చేస్తాను. ఇది సాంగ్ లాగా లేదు. ఒక సినిమా లాగా ఉంది. కథంతా ఈ సాంగ్‌లో చూపించారు. మ్యూజిక్ కెమెరా ఎడి టింగ్ అన్ని అద్భుతంగా ఉన్నాయి. పాటని హిట్ చేసి టీమ్ అందర్నీ ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు డైరెక్టర్ తరుణ్ భాస్కర్



మదర్ గీత మాట్లాడుతూ, అందరికి నమస్కారం. పాట చాలా మెలోడీస్‌గా ఉంది. అద్భుతమైన ఎమోషన్ ఉంది. సాత్విక కిషోర్ వండర్ఫుల్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ పాట వినండి. వింటూనే ఉంటారు అన్నారు. దివి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కాన్సెప్ట్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంది. సాత్విక తేజ చాలా బ్యూటి ఫుల్‌గా ఉన్నారు. తప్పకుండా అందరూ సాంగ్ వినండి అన్నారు. సాత్విక మాట్లాడుతూ, అందరికి నమస్కారం. స్క్రీన్ మీద నన్ను నేను చూసుకోవడం ఫస్ట్ టైం. మా టీంకి థాంక్యూ అన్నారు.

## నేడు 'డకాయిట్' క్రూషియల్ షెడ్యూల్ షురూ

అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియన్ థ్రిల్లర్ డకాయిట్. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్‌తో అదిరిపోయింది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. తాజాగా అడివి శేష్ డకాయిట్ కోసం డబ్బింగ్ టెస్ట్ పూర్తి చేశారు. దీనికి సంబధించిన ఫోటోని షోషల్ మీడియాలో షేర్ చేశారు. అలాగే టీం జూన్ 8 నుంచి క్రూషియల్ షూటింగ్ షెడ్యూల్‌ని ప్రారభించ నున్నారు. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలని చిత్రీ కరించనున్నారు. ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.



## 'బిగ్‌బాస్' ఫేమ్ శుభశ్రీ నిశ్చితార్థం

ప్రముఖ నిర్మాత అజయ్ మైసూర్, నటి, బిగ్ బాస్ 7 ఫేమ్ శుభశ్రీ నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖల నటులు సాయికుమార్, యువ హీరో సోహైల్, బిగ్ బాస్ షో కంటెస్టెంట్స్‌తో పాటు పలువురు సెలబ్రిటీలు పాల్గొని ఈ నూతన జంటకు శుభాకాం క్షలు తెలియజేశారు. ఎంగేజ్ మెంట్, మెహందీ, సంగీత్, రిసెప్షన్ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకలో అజయ్ మైసూర్, శుభశ్రీ కలిసి చేసిన మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్‌ను లాంచ్ చేశారు. సాయి కుమార్ వాయిస్‌తో ఈ పాట ప్రారంభం కావడం ఆకర్షణగా నిలి చింది. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్‌ను సిద్ధార్థ్ వాట్కిన్స్ స్వరపర్చి సింగర్ సాహితీ చాగంటితో కలిసి



పాడారు. ఈ పాట రూపకల్పన సమయంలోనే వీరి మనసులు కలిసి ప్రేమించుకున్నారు. వైవా హిక జీవితంలోకి అడుగు పెట్టాలని నిశ్చయించుకు న్నారు. జూలైలో అజయ్ మైసూర్, శుభశ్రీ వివాహం ఆస్ట్రేలియాలో జరగ నుంది. ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో సాయి కుమార్ మాట్లాడుతూ, అజయ్ మైసూర్ నాకు మంచి మిత్రులు. మా ఇంటికి వచ్చి వారి ఎంగేజ్ మెంట్ కోసం ఆహ్వానిం చారు. ఈజంట చిరకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా అని శుభాకాంక్షలు అందజేశారు. హీరో సోహైల్, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ ఫ్రెండ్స్, ఇతర సెలబ్రిటీలు ఈ ఎంగేజ్ మెంట్ వేడుకల్లో సందడి చేశారు. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్‌కు పనిచేసిన టీమ్ కూడా ఈ వేడుకల్లో పాల్గొని పాట పాడి వీక్షకులను అలరించారు.ప్రొడ్యూసర్ అజయ్ మైసూర్ అజయ్ మైసూర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై అమ్మరాజ్యంలో కడప బిడ్డలు, టెన్త్ క్లాస్‌డైరీస్ వంటి చిత్రాలతో పాటు పలుషార్ట్‌ఫిలింస్, 50కిపైగా మ్యూజిక్ అల్బమ్స్ లో నటిం చారు.



మెహ్రీన్ నయా లుక్

## 'ఘాటి' కోసం అనుష్క సెంటిమెంట్ బ్రేక్ చేస్తుందా..

టాలీవుడ్ స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఘాటి ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇక ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ అంచనాలను రెట్టింపు చేశాయి.అయితే, ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను కూడా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. జూలై 11న ఘాటి చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. అయితే, ఈ సినిమా ప్రమో షన్స్‌ను నెక్స్ట్ లెవెల్‌లో చేసి సినిమాపై మరింత బజ్ తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మరి ఈ సినిమా కోసం అనుష్క తన సెంటిమెంట్ బ్రేక్ చేస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తన గత చిత్రాలకు అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొన లేదు. ఆమె ఒకట్రెండు ఇంటర్వ్యూలకు మాత్రమే పరిమితం అయ్యేది. మరి ఇప్పుడు ఘాటి చిత్రం ఆమెతో పాటు దర్శకుడు క్రిష్‌కు కూడా చాలా కీల కం. మరిఇలాంటిసినిమాను జనంలోకి తీసుకెళ్లేందుకు ఈ జేజమ్మ బయటకు వచ్చి ప్రమోషన్స్‌లో పాల్గొంటుందా లేదా అనేది చూడాలి.



## 'శంబాల' టీజర్ లాంచ్

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ వంటి వారు నటిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ శంబాల నుంచి వచ్చిన పోస్టర్‌లు, పాత్రల్ని రివీల్ చేస్తున్న తీరు అందరిలోనూ ఆసక్తిని పెంచేసిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే శంబాల మేకింగ్ వీడియోని కూడా రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి.. సైన్స్‌కి సమాధానం దొరకనప్పుడు మూఢ నమ్మకం అంటుంది.. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పదనం అంటుంది. పంచ భూతాలని శాసిస్తోందంటే ఇది సాధారణమైనది కాదు.. దీని ప్రభావం వల్ల మనం ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందో ఊహించలేం.. ఇప్పుడు ఈ రక్కసి క్రీడను ఆపాలంట్తే.. అంటూ వచ్చిన వాయిస్ ఓవర్.. చూపించిన డైలాగ్స్‌తో సినిమా రేంజ్ ఏంటో అందరికీ అర్థం అవుతోంది.ఇందులో ప్రవీణ్ కే బంగారి అందించిన విజువల్స్, శ్రీచరణ్ పాకాల ఇచ్చిన బీజీఎం అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. పాన్ ఇండియన్ మూవీకి సరిపడా సబ్జెక్ట్, కంటెంట్ ఉందని ఈ టీజర్ చెప్పకనే చెప్పేస్తోంది. ఇక ఇందులో అంత రిక్షం నుంచి ఏదో ఒక అతీంద్రయ శక్తి ఉన్న ఉల్క, రాయి లాంటిది ఓ గ్రామంలో పడటం.. దాని ప్రభావంతో ఊర్లోని జనాలు చనిపోవడం, వింతగా ప్రవర్తించడం జరుగుతుంటుంది. దాన్ని ఛేదించేందుకు హీరో రావడం.. ఓ ఊరితో పోరాటం చేయ డం వంటి ఆసక్తికరమైన అంశాలతో శంబాల ను తెరకెక్కిస్తున్నారని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇక ఈ టీజర్‌తో మూవీ మీద ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు. ప్రస్తు తం ఈమూవీకి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## పాన్ ఇండియా చిత్రంలో బాలీవుడ్ క్వీన్ దీపికా

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంతోషంలో మునిగి పోయే బ్లాక్ బస్టర్ ప్రకటన వచ్చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ, ఎంటర్‌టైన్ మెంట్ రంగంలో దిగ్గజ సంస్థ కళానిధి మారన్‌కు చెందిన సన్ పిక్చర్స్ కాంబోలో పాన్ ఇండియా భారీ ఎంటర్‌టైనర్ రూపొందు తోన్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ నుంచే సినిమాపై ఆకాశా న్నంటేలా అంచనాలు ఏర్పడ్డాయి. దీన్ని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేలా బాలీవుడ్ గ్లామరస్ క్వీన్ దీపికా పదుకొనె కూడా ఈ టీమ్ తో జాయిన్ కావటం విశేషం. పాన్ ఇండియా లెవల్లో బిగ్గెస్ట్ బడ్జెట్ విజువల్ వండర్ మూవీగా తెరకెక్క బోతున్న ఈ చిత్రం అద్భుతమైన తారాగణంతో ప్రభంజనం సృష్టించబోతోంది. ఈ భారీ కాంబోను తెలియజేసేలా విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో అభిమాను లను, ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. డైరెక్టర్ అట్లీతో దీపికా పదుకొనె మాట్లాడే సన్నివేశాలతో ప్రారంభమైన ఈ వీడియో ఆమె శక్తివంతమైన పాత్రలోకి మారుతున్న విధానాన్ని చూపించిన తీరు అందరిలో ఉత్కంఠతను రేపుతోంది. హెడ్‌గేర్‌ను ధరించి ఆమె ఫుల్ కాస్ట్యూమ్స్‌తో సెట్లోకి అడుగు పెడుతూ యుద్ధానికి సిద్ధమైంది. మరోసారి క్వీన్ విజయం సాధించనుందనేది దీంతో స్పష్ట మవుతోంది.ఈ చిత్రం కోసం ఇండియన్ సినీ ఇండస్ట్రీని శాసించే నాలుగు శక్తులు ఒక చోటకు చేరుతు న్నాయి. వారెవరో కాదు.. ఒకరేమో పుష్పచిత్రంతో నేషనల్ అవార్డ్ గెలుచుకున్న అల్లుఅర్జున్, జవాన్, తెరి, బిగిల్, మెర్సల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెర కెక్కించిన సెనసేషనల్ డైరెక్టర్ అట్లీ, ఇండియన్ మీడియాలో ఎంతో శక్తి వంతమైన సన్ నెట్ వర్క్‌తో పాటు ఇండి యన్ సినిమాల్లో పవర్ ఫుల్, వెర్స టైల్ స్టార్స్‌లో ఒకరైన దీపికా పదుకొనె కథా నాయికగా జాయిన్ కావటం అనేది సినిమా స్కేల్, ప్రతిష్ట మరో ఎత్తుకు చేరు కుంది.



## ప్రేక్షకులకు వినోదం పంచే 'జోరుగా హుషారుగా షికారు పోదమ'

క్రేజీ యువ కథా నాయకుడు సంతోష్ శోభన్, అందాల భామ, ఫల్గుణి ఖన్నా జంట గా జి.సుభాష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం జోరుగా హుషారుగా షికారు పోదమ. తొలికాపీతో సహా అన్ని కార్యక్రమాలనుపూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైందని త్రిపుర క్రియేషన్స్ అధినేత చిత్రం, వరల్డ్ నెగటివ్ హక్కుదారుడు మురళీకృష్ణ వంకాయలపాటి తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, ఇది మధురమైన రొమాం టిక్ కామెడీగా సాగుతుంది. ఇంకా చెప్పాలంటే... లైట్ హార్టెడ్ ట్రావెల్ మ్యూజికల్ లవ్ స్టోరీ. చూస్తున్నంత సేపు హాయిగా నవ్వుకుంటుంది. ఇండియా మొత్తం చుట్టి వచ్చినట్టుగా ఉంటుంది.. సంతోష్ శోభన్‌కు కెరీర్ పరంగా మరింత మంచి పేరు తెచ్చిపెడుతుంది. కనువిందు చేసే సినిమాటోగ్రఫీ, వీనులవిందైన సంగీతం చిత్రానికి ఓ ఆకర్షణగా నిలుస్తాయి. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: నాగవంశీ, సినిమాటోగ్రఫీ: సాయి సంతోష్.



# మొబైల్ ఛార్జింగ్ పెట్టి మాట్లాడుతుండగా షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు

## యువకుడు సజీవదహనం



సాయి (ఫైల్)

**హైదరాబాద్ (కొంపల్లి), జూన్ 7, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి మాట్లాడుతుండగా విద్యుతు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి యువకుడు సజీవదహనమయ్యాడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం జరిగింది. జగద్గిరిగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట రింగు బస్తీలో నివసించే సాయి(27) తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నాడు. శనివారం ఉదయం తల్లిదండ్రులు గుడికివెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి గది అంతా పొగలతో నిండిపోయి ఉంది. వారి కుమారుడు సాయి శరీరం పూర్తిగా కాలిపోయి శవమై కనిపించాడు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకొని సాయి అక్కడికక్కడే చనిపోయాడు. ఇరుగుపొరుగుని కేకలువేసి సాయి తల్లిదండ్రులు పిలవడంతో వారు వచ్చి చూడగా అప్పటికే సాయి చనిపోయాడు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన ఘటన స్థలానికివచ్చి గది అంతా కలియతిరిగి సాయి మృతదేహాన్ని పరిశీలించారు. సెల్‌ఫోన్ చార్జింగ్‌పెట్టి మాట్లాడుతున్న సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అయి మొబైల్‌ఫోన్ పేలి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని జగద్గిరిగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో చేరడానికి 15 వరకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు గడువును పెంచారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 15 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించినట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వ ర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న 239 విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరేందుకు గడు వును ఈ నెల 15 వరకు పొడిగించినట్టు అలగు వర్షిణి తెలిపారు. మొదటి మెరిట్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థులకు శనివారం చివరితేదీగా ఉండగా.. ఇప్పుడు ఆ గడువును ఈ నెల 15 వరకు గడువు పెంచినట్టు తెలిపారు. గడువు తేదీలోగా వారికి కేటాయించిన కాలేజీల్లో చేరాలని గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి సూచించారు.

# మేయర్ గద్వాల విజయలక్ష్మికి బెదరింపు కాల్

## పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌లు చేసి వేధింపులకు పాల్పడుతూ బెదిరిస్తున్నారని శనివారం ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనతో పాటు తండ్రి కే.కేశవరావును అంతుచూస్తామని అర్ధరాత్రి వేళల్లో కొన్ని రోజులుగా కాల్స్ వస్తున్నాయని పేర్కొన్నారు. అసభ్యకరంగా సంభాషిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అయితే బోరబండలో



జరిగిన ఘటన మేరకు అగంతకులు కాల్స్ చేస్తున్నారని భావిస్తున్నట్లు ఆమె పోలీసులకు వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సెల్ సిగ్నల్స్ ఆధారంగా ఫోన్ నెంబర్‌ను పరిశీలిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# కొరియర్ కంపెనీల పేరిట సైబర్ నేరగాళ్ల కొత్తతరహా మోసాలు

## అన్నివర్గాలు అప్రమత్తంగా ఉండాలి: టిజిసిఎస్‌బి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు కొరియర్ కంపెనీల పేర్లు వాడుతూ అమాయకులను మోసం చేస్తున్న ఘటనలు పెరిగాయని, ఈ తరహా నేరాల పట్ల అన్ని వర్గాల వారు అప్రమత్తంగా వుండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) కోరింది. ఈ మేరకు టిజిసిఎస్ బి డిజి శిఖా గోయల్ శనివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరగాళ్లు ఒక పథకం ప్రకారం కొందరిని టార్గెట్ చేసి తమను తాము కొరియర్ క ంపెనీల ప్రతనిధులుగా చెప్పుకుంటారని, మీ ఇంటికి దగ్గరలోనే వున్నామని, లొకేషన్ షేర్ చేయమని కోరతారని ఆమె తెలిపారు. అనంతరం ఒక మాలిషన్ లిం క్‌పై క్లిక్ చేయమని లేదా 21 ఫోన్ నంబర్ వంటి ప్రత్యేక కోడ్ డయల్ చేయాలని కోరతారని, వీటిని ఎవరైనా నమ్మితే వారి సెల్‌ఫోన్‌లలో కాల్ ఫార్వర్టింగ్ యాక్టివేట్ చేస్తారని, దీని తరువాత నేరగాళ్లు బాధితులకు వచ్చే కాల్స్‌ను హైజాక్ చేసి వెరిఫికేషన్ కోడ్లు అందుకుంటారని టిజిసిఎస్‌బి డిజి తెలిపారు. దీంతో పా టు వాట్సాప్ ఇతర కమ్యూనికేషన్స్ సేవలపైనా అదుపు సాధిస్తారని, దీని వల్ల ఫోన్‌లు బాధితులు తమకు తెలియకుండానే సెల్‌ఫోన్లలోని సమాచారాన్ని నేరగా ళ్లకు చేరినా గమనించే పరిస్థితి వుండదని ఆమె తెలిపారు. ఇదే సమయంలో బాధితులకు తెలియకుండా వారి పేరు చెప్పి ఇతరుల నుంచి డబ్బులు వసూలు చే స్తారని ఆమె తెలిపారు. వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా ఫేక్ డెలివరీ మెసేజ్‌లను ఎవరూ నమ్మవద్దని, కొరియర్ కంపెనీల పేరిట వచ్చే ఫోన్ కాల్స్‌ను గుడ్డి గా నమ్మవద్దని, ఒకటికి పదిమార్లు సరిచూసుకున్న తరువాతే మాట్లాడాలని ఆమె సూచించారు. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 లేదా టిజిసిఎస్‌బికి ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు. మోసగాళ్ల కాల్స్‌ను సేవ్ చేసుకోవాలని ఆమె తెలిపారు.

# బిసిలు ఎదగడం సహించలేకే అగ్రవర్ణాల దాడులు

## కాలుష్యరహిత పరిశ్రమ ఇథనాల్: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 7, ప్రభాతవార్త:** బిసిలు, పేద కులాలు ఆర్థికంగా, పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక అగ్రవర్ణ కులాలు అడ్డుపడుతున్నాయని, కుట్రలు చేస్తున్నాయని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గద్వాల్ జిల్లా రాజోల్ మండలం ధన్‌వాద సమీపంలో ఉన్న బయోడీజిల్ ఇథనాల్ పరిశ్రమపై కొంతమంది నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఈ పరిశ్రమ వల్ల ప్రమాదం వస్తుందని రైతులను, ప్రజలను ఉసిగొల్పి ఆరోపణలు చేయిస్తున్నారని ఆయన విమర్శించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్, భూపేష్‌సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు ప్రజలను, రైతులను రెచ్చగొట్టి పరిశ్రమపై దాడులు చేయించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ పరిశ్రమతో ఎలాంటి సమస్యలు లేవని కాలుష్యం లేదని, కేంద్ర ప్రభుత్వం కాలుష్య రహిత బయోడిజిల్ పరిశ్రమలకు సబ్సీడిలు ఇచ్చి ప్రోత్స హిస్తున్నదని ఆర్.కృష్ణయ్య వివరించారు. సమావేశంలో బిసి నేతలు సి.రాజేందర్, అనంతయ్య, చంద్రశేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు, స్థలాలు విక్రయం

## హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి.గౌతం

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ, హౌసింగ్‌బోర్డు ఫ్లాట్లు, స్థలాలు విక్రయం చేయాలని నిర్ణయించినట్లు హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి.గౌతం తెలిపారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనలకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపిందన్నారు. ఈ నెల 20న ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తి అయిన, పాక్షి కంగా పూర్తి అయిన అపార్ట్‌మెంట్లు ఫ్లాట్లతోపాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్‌ప్లాట్లు, ఖాళీ స్థలాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలులేని భూములు, అందుబాటులో ఉండే ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు ఫ్లాట్లను కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ వి.పి.గౌతం విజ్ఞప్తి చేశారు. ఈ విక్రయాలతో వచ్చి న ఆదాయంతో, ఒఆర్ఆర్ పరిసరాల్లోనూ, ఇతర జిల్లాల్లోనూ సాధారణ ప్రజ లకు అందుబాటులో ఉండేలా హౌసింగ్ పథకాలను చేపట్టాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. వీటిని బహిరంగవేలం ద్వారా విక్రయించేందుకు అధికా రులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాజీవ్ స్వగృహకు సంబంధించినంత వరకు గాజుల రామారం, పోచారం, ఖమ్మం పోలేపల్లి ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టవర్లలో (ఒక్కో దానిలో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు ఉన్న టవర్‌ను యూనిట్‌గా) ఏక మొత్తంగా విక్రయించనున్నారు. బిల్డర్లు, ఒక గ్రూప్‌గా ఏర్పడి కొనుగోలు చేయాలనుకున్న వారితోపాటు, హౌసింగ్ కార్యక్రమాలు నిర్వహించే సంస్థలు, బహుళ అంతస్తుల భవనాల అవసరం ఉన్న సంస్థల, వంటి వారు తీసుకు నేందుకు వీలు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.

వేలం వేయనున్న వాటి వివరాలు రాజీవ్ స్వగృహకు చెందిన వాటి వివరాలు రంగారెడ్డి జిల్లా తొర్రూ రులో 514, కుర్మల్ గూడలో 20, చందానగర్‌లోని 3 ఓపెన్ ఫ్లాట్లు, బండ్ల గూడలో 159 పూర్తిఅయిన ఫ్లాట్లు, మేడ్చల్ మల్కాజ్‌గిరి గాజుల రామారం లోని 5 టవర్లలోని పూర్తికాని కట్టడాలు, పోచారంలోని పూర్తి అయిన 601 ఫ్లాట్లు, అసంపూర్తిగా ఉన్న 6 టవర్లలోని వివిధ రకాల ఫ్లాట్లు, బహదూర్ పల్లిలోని 69 ఓపెన్‌ప్లాట్లు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పోతుల మడుగులో 111, అమిస్తపూర్‌లోని 45 ఓపెన్ ప్లాట్లను విక్రయించడానికి నోటిఫికేషన్ విడుదలచేయనున్నారు. ఖమ్మం జిల్లాలో పోలేపల్లిలో అసం పూర్తిగా ఉన్న 8 టవర్లతోపాటు, 3.38 ఎకరాల ఖాళీ స్థలాన్ని కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు.

హౌసింగ్ బోర్డు స్థలాలు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ (కెపిహెచ్‌బి) 4వ ఫేజ్‌లో ఖాళీగా ఉన్న 7ఎకరాల 33 గుంటల విస్తీర్ణంలో ఖాళీ భూములను, అదే కాలనీలో ఉన్న రెండు ఓపెన్ ప్లాట్లను(4,598 చదరపు గజాల విస్తీర్ణం, 2,420 చదరపు గజాల స్తీర్ణం) ఈ ఆక్షన్ ద్వారా విక్రయించనున్నారు. అలాగే నాంపల్లిలోని 1,148 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఖాళీ స్థలాన్ని, సంజీవరెడ్డినగర్‌లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీహాల్‌కు చెందిన 2,605 చదరపు గజాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సంజీవరెడ్డినగర్‌లోని కమ్యూనిటీహాల్ (సెల్లార్, స్టిల్ట్, జి+1) 22,285 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 37,070 చదరపు అడుగుల పార్కింగ్ స్థలంతో పూర్తయ్యే స్థితిలో ఉన్నది. ఈ భూములను ఫంక్షన్ హాల్ నిర్వహణ కోసమే వేలం

# కాళేశ్వరం ప్రాజెక్టు తప్పు ఇంజినీర్లదే



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణలోపాలకు తప్పు ఇంజినీర్లదేనని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ హయాంలో ఇంజనీర్లు కెసిఆర్ తాన అంటే తందాన అన్నారని అన్నారు. ఎంపి ఈటల రాజేందర్ మాజీ సిఎం కెసిఆర్‌ను ప్రొటెక్ట్ చేశారనే వాదన వంద శాతం తప్పని కుండ బద్దలు కొట్టారు. డిజైనింగ్ చర్చలో ఈటల, హరీశ్‌రావు పాల్గొనలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించ తలపెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఒక అసాధ్యమైందని, దాంతో చేవెళ్ల ప్రాంతానికి చుక్క నీరు కూడా రావని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేవలం మాయమాటలు చెప్పారని అన్నారు. దానిని కెసిఆర్ రద్దు చేస్తారని భావిస్తే ఆయన అంబేద్కర్ పేరు తొలగించి కాళేశ్వరం పేరు పెట్టారని చెప్పారు. ఈ రెండింటిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన డిజైన్ బాగుందని, కెసిఆర్ డిజైన్ బాగా లేదని అన్నారు.

కాళేశ్వరం డిజైనింగ్ చర్చల్లో హరీష్ రావు, ఈటల లేరని అన్నారు. ఈ టోటల్ ఎపిసోడ్‌లో ఈటలది చిన్న పాత్ర మాత్రమేనని చెప్పారు. ఇంత పెద్ద అవినీతి జరిగినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. ఈటల విచారణలో ఏం చెప్పాలో తనకు తెలియదని. అయితే ఇందులో ఆయన పాత్ర జీరో అని అన్నారు. ఈటల రాజేందర్ కెసిఆర్‌ను ప్రొటెక్ట్‌చేశారనడం వంద శాతం తప్పని అన్నారు. తాను ఈటలకు సపోర్ట్ చేసేందుకు మీడియా

> ఎంపి ఈటల కెసిఆర్‌ను ప్రొటెక్ట్ చేశారనేది వందశాతం తప్పు
>
> డిజైనింగ్ చర్చలతో ఈటల, హరీశ్‌లు పాల్గొనలేదు
>
> చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

ముందుకు రాలేదని, నిజాలు చెప్పేందుకు వచ్చానని అన్నారు. గులాబీ జెండా అందరిదీ అన్న ఈటలను తన్ని వెళ్లగొట్టారని, అలాంటి కెసిఆర్‌ను ఈటల ఎందుకు ప్రొటెక్ట్ చేస్తారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును పూర్తిచేసి, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో గొప్పలు చెప్పారని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా చేవెళ్లకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదని ఆయన ఆరోపించారు. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.

# బిజెపిలో బిఆర్‌ఎస్ విలీనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి!

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** బిజెపిలో బిఆర్‌ఎస్ విలీనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రెండు పార్టీల బంధ బలోపేతానికి ఈటల వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈటల, హరీశ్ సమావేశం దేనికి సంకేతమని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్‌కు కాళేశ్వరం ఏటిఎంగా మారిందని బిజెపి నేతలు గతంలో చెప్పారని, ప్రధాని మోడీ, అమిత్ షా వ్యాఖ్యలను ఈటల రాజేందర్ వ్యతిరేకిస్తున్నారా అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై గతంలో చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఇప్పుడు ఎందుకు యూటర్న్‌తీసుకుంది? అని ప్రశ్నించారు ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లు కాషాయపార్టీలో బిఆర్‌ఎస్ విలీనం జరుగుతుందా? ఈ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను దొంగ దెబ్బ తీసే కుట్ర చేశాయని ఎన్నో సార్లు చెప్పామన్నారు. మాజీ సిఎం కెసిఆర్‌ను కాపాడేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. ఈటల, హరీశ్ రావు రహస్య భేటీ నిజమే అన్నారు. వీరిద్దరి సమావేశం దేనికి సంకేతమో ఆలోచించాలి. కాళేశ్వరం నిర్మాణం అంతా కెసిఆర్ ఇష్టానుసారమే జరిగిందని గతంలో ఈటల అన్నారు. కెసిఆర్ రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు మంత్రివర్గం నిర్ణయం ప్రకారమే నిర్మించారని ఎందుకు అంటున్నారు. కాళేశ్వరం అంచనాను రూ.30 వేల కోట్ల నుంచి రూ.లక్ష కోట్లకు ఎందుకు పెంచారు? ఇందులో అవినీతి నుంచి కెసిఆర్ కుటుంబాన్ని బయటపడేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు.

# గోవాలో టి.నాబ్ భారీ ఆపరేషన్.. నాలుగు డ్రగ్స్ ముఠాల అరెస్టు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) గోవాలో భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఈ సందర్భంగా తెలంగాణ లో డ్రగ్స్ అమ్మకాలు సాగిస్తున్న నాలుగు ముఠాలను పట్టుకుంది. పలు రకాల డ్రగ్స్‌తో పాటు కల్తీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలంను ఈ ముఠాలు విక్రయి స్తున్నట్లు తేలింది.

ఈ సందర్భంగా 12 మంది స్మగ్లర్లతో పాటు సుమారు కోటిన్నర రూపాయల విలువచేసే పలు రకాల డ్రగ్స్‌ను, అల్ప్రాజోలంనును జప్తు చేసినట్లు సమాచారం. వీరితో లింకులున్న హైదరాబాద్ వాసులపై ఆరా తీస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఒకటి రెండు రోజుల్లో టి.నాబ్ వెల్లడించే వీలు ంది.

# మావోయిస్టుల మరణాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ పోలీస్ కస్టడీలోని మావోయిస్టు నాయకుల్ని కోర్టులో హాజరు పర్చాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. మావోయిస్టుల మరణాలపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష పార్టీల నేతలు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌లో సమావేశమయ్యాయి. సమావేశానికి సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ అధ్యక్షత వహించారు. సమావేశంలో సిపిఎం నుండి అబ్బాస్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నుండి వేములపల్లి వెంకట్రామయ్య, కె గోవర్ధన్, యంసిపిఐ(యు) నుండి వనం సుధాకర్, ఎస్‌యుసిఐ(సి) నుండి తేజ, ఆర్‌ఎస్‌పి నుండి

> బీజాపూర్ పోలీస్ కస్టడీలో ఉన్న నాయకుల్ని కోర్టులో హాజరుపర్చాలి: వామపక్ష పార్టీల డిమాండ్


జానకి రాములు పాల్గొన్నారు. చతీష్‌ఘడ్ రాష్ట్రంలో కొనసాగుతున్న మావోయిస్టు అగ్రనాయకుల హత్యలు అత్యంత అమానుషంగా కొనసాగుతున్నాయని వామపక్ష పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బీజాపూర్ పోలీస్ కస్టడీలోని మావోయిస్టు నాయకుల్ని ఒక్కొక్కర్ని కాల్చిచంపి.. ఎన్‌కౌంటర్స్‌గా ప్రకటిస్తున్నారని మండిపడ్డారు.

2004 నాటి శాంతి చర్చల ప్రతినిధి సుధాకర్‌తోపాటు, సురేష్‌తోపాటు ఐదుగురి మరణం అనేక ప్రశ్నల్ని లేవనెత్తుతుందని అన్నారు. అంతేగాకుండా 10, 20 మంది నాయకులు ఇంకా వాళ్ళ కస్టడీలో ఉన్నట్లు.. వారందరినీ కూడా ఇదే రీతిలో కాల్చిచంపి ఎన్‌కౌంటర్ మరణాలుగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో బీజాపూర్ పోలీస్ కస్టడీలో ఉన్న వారందర్నీ వెంటనే కోర్టుకు అప్పగించాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. సుధాకర్, సురేష్ హత్యలపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపి వేసి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను ప్రారంభించాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణది ప్రథమ స్థానం

## పోలీస్ కంప్లైట్ అథారిటీ మెంబర్ వర్రె వెంకటేశ్వర్లుయాదవ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 7, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణ, టెక్నికల్ విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలంగాణ పోలీస్ కంప్లైట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ తెలంగాణ పోలీస్ కంప్లైట్ అథారిటీ సభ్యులుగా నియమితులైనందున సన్మానసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ జరిగే శాంతిభద్రతలను పరిశీలించి అక్కడ అమలు చేస్తున్నారని అన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో తన వంతు పాత్రను పోషిస్తానన్నారు. యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చెలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాల్లో జనాభా దమాషా ప్రకారం తమ హక్కులను సాధించు కోవాలన్నారు. యాదవ్‌లకు జనాభా దమాషా ప్రకారం తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ విసి జిఎన్ శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర నాథ్ యాదవ్, యాదవ మహాసభజాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ కంప్లైట్ అథారిటీ మెంబర్ వర్రె వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చెలకాని వెంకట్‌యాదవ్, చిత్రంలో పాలమూరు వర్సిటీ విసి జిఎన్ శ్రీనివాస్‌యాదవ్

# సిఎంకు సిపిఎం రాష్ట్ర క్యాదర్శి జాన్‌వెస్లీ లేఖ

# గౌలిదొడ్డి, అలుగునూరు కాలేజీల్లో ఇంటర్ ఫస్టియర్‌కు 95 శాతం మార్కుల నిబంధనను తొలగించాలి

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న గౌలిదొడ్డి, అలుగునూరు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 95శాతం మార్కుల నిబంధనను తొలగించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గతంలో ఉన్న మాదిరిగానే ద్వితీయ సంవత్సరాన్ని కొనసాగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాన్‌వెస్లీ శనివారం లేఖ రాశారు. ఎస్సీ గురుకులాల్లోనే ప్రతిష్టాత్మకమైనవిగా కొనసాగుతున్న గౌలిదొడ్డి, అలుగునూరు గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు 2024 ఫిబ్రవరి 4, ఫిబ్రవరి 25న జరిగిన గురుకులాల సీవోఈ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.. దాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఐపీఇ 2025 మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో 95 శాతం మార్కులు వస్తేనే ఈ కళాశాలల్లో ద్వితీయ సంవత్సరంలో కొనసాగిస్తామని, లేకుంటే వేరే చోటకు తరలిస్తామని చెప్పడం సరైంది కాదని లేఖలో పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాలల్లో చేరే సమయంలో ఈ నిబంధన లేదని... ప్రస్తుతం కళాశాలకు వస్తున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులను భోజనాలు పెట్టకుండా తిరిగి పంపుతున్నారని.. ఇప్పటికే కొంతమంది బైపీసీ విద్యార్థులను ఏ సౌకర్యాలు లేని చోటకు తరలించారని జాన్‌వెస్లీ సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

గురుకుల సొసైటీ సెక్రటరీ తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభుత్వ ప్రోత్సాహంతో చదుతున్న దళిత, మైనారిటీ, వెనకబడిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతారని వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులంతా 10వ తరగతిలో 10జీపీఏ సాధించినవారేనని.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మార్కుల వల్ల పెద్ద ఉపయోగం లేకపోవడంతో డాక్టరో, ఇంజనీరో కావాలనే లక్ష్యంతో నీట్, ఐఐటీ సాధించడంపైనే దృష్టి పెడతారని అన్నారు. యాజమాన్యంతో పాటు, అధ్యాపకులు కూడా ఇంటర్ మార్కులపై దృష్టి సారించకుండా నీట్, ఐఐటీ లక్ష్యంతోనే బోధిస్తారు కాబట్టి సిఒఇ పరీక్ష ద్వారా రెండు విడతలుగా ప్రిలిమినరీ, మెయిన్స్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణులై అడ్మిషన్లు పొందిన ఈ విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సరం మార్కులతో ముడిపెట్టి ద్వితీయ సంవత్సరం చదువనీయకుండా బయటకు పంపడం సమంజసం కాదన్నారు. తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చలు జరపడంతోపాటు, గతంలో ఉన్న మాదిరిగానే ఆయా కాలేజీల్లో విద్యావిధానాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో జాన్‌వెస్లీ విజ్ఞప్తి చేశారు.



విశ్వంభర అనువాద పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జస్టిస్ జి.రాధారాణి, నిరంజన్‌రెడ్డి, గంగ, చెన్నయ్య, మోహన్ తదితరులు

# సహజ కవివరేణ్యుడు డా. సి.నారాయణరెడ్డి

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి

## వైభవంగా సాహిత్యం, జ్ఞాపకాలు, అనువాదాలతో సినారె సాహిత్యోత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 7, ప్రభాతవార్త :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, డా. సింగిరెడ్డి నారాయణరెడ్డి (సినారె) బిఏ వరకు ఉర్దూలో చదువుకుని తెలుగులో ప్రపంచ ప్రఖ్యాత వహించే స్థానానికి చేరుకోవడానికి ప్రధాన కారణం ఆయనలోని సహజ కవిత్వ లక్షణమేనని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి అన్నారు. శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం దర్బార్‌హాల్లో శనివారం ఉదయం నుండి రాత్రి వరకు రోజంతా వైభవంగా సాహిత్యం, జ్ఞాపకాలు, అనువాదాలతో సాగిన సినారె సాహిత్యోత్సవం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సినారె అగ్రశ్రేణి కవిగా కావ్యాలు రచిస్తూ కలకాలం నిలిచిపోయే ఆణిముత్యాల్లాంటి సుమధుర సినీగీతాలు రచించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అధ్యక్షపన్యాసంలో సర్వసాధారణం ఎవరినైనా సమకాలీనులు మెచ్చరని, కానీ డా. సినారె ప్రతీఒక్కరి మన్ననలు, ప్రశంసలు పొందారని విశదీకరించారు. ఈ సందర్భంగా జస్టిస్ జి.రాధారాణి నిరంజన్‌రెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు డా. సూర్యధనుంజయ్, ట్రస్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.గంగ, డా. జుర్రు చెన్నయ్య, ఎన్‌బిటి దక్షిణ ప్రాంతీయ అధికారి డా. పత్తిపాక మోహన్ తదితరులతో కలిసి విశ్వంభర పంజాబి, మలయాళం అనువాదాలు, ప్రపంచపదులు తమిళ అనువాద పుస్తకాలను ఆవిష్కరించి అనువాదకులను ఘనంగా సత్కరించారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి చెన్నయ్య మాట్లాడుతూ సినారె సాహిత్యోత్సవాన్ని మొదటిసారిగా హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని, ఇకపై ప్రతీ సంవత్సరం జూన్‌లో సినారె జన్మస్థలం హన్మాజిపేటలో నిర్వహిస్తామని తెలిపారు. సమాపనోత్సవానికి ముందు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆచార్య సి.మృణాళిని అధ్యక్షతన డా. సినారె సాహిత్య సమాలోచనలో డా. నందిని సిధారెడ్డి, డా. రెంటాల జయదేవ, ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య శిఖామణి; ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన డా. సినారె లఘుచిత్ర ప్రదర్శన-నిర్మాణం... తెలుగు విశ్వవిద్యాలయం జ్ఞాపకాలుపై ప్రముఖ వక్తలు ఆచార్య పొల్సాయి సుమతీ నరేంద్ర, డా. చింతపల్లి వసుంధరారెడ్డి, డి.ఎ.మిత్ర, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, వింజమూరి విజయదుర్గ తదితరులు ప్రసంగించగా; సాయంత్రం డా. నలిమెల భాస్కర్ అధ్యక్షతన సినారె అనువాదకుల కవితా పఠనంలో హిందీ, తమిళ, పంజాబీ, మలయాళ, కన్నడ అనువాదాలను ఆయా భాషల అనువాదకులు పఠించారు.

# అక్కడక్కడా చెదురుమదురు వర్షాలు

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త :** పశ్చిమ గాలుల ద్రోణి, ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అక్కడక్కడా చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. 83 తూర్పు రేఖాంశం, 20 ఉత్తర అక్షాంశం వద్ద సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి కారణంగా వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్నాయని తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దక్షి ణ ఛత్తీస్‌గఢ్ నుంచి ఈశాన్య బంగ్లాదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో బలహీనపడిన ద్రోణి ఉంది. మరోవైపు వీస్తున్న పశ్చిమ, వాయువ్య దిశల గాలుల కారణంగా రాష్ట్రంలో వర్షాలకు అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రాష్ట్రలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.. గంటకు 30 నుండి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే చాన్స్ ఉందన్నారు. తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.



# గుకేష్ సంచలన ఓటమి

## నార్వే చెస్ టోర్నీలో ఛాంపియన్‌గా కార్ల్‌సన్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక నార్వే చెస్ 2025 టోర్నమెంట్ అత్యంత నాటకీయ పరిణామాల మధ్య ముగిసింది. ప్రపంచ ఛాంపియన్, భారత యువ సంచలనం దొమ్మరాజు గుకేశ్ చివరి రౌండ్లో ఊహించని రీతిలో ఓటమి పాలుకావడంతో ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ మరోసారి టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. మహిళల విభాగంలో ఉక్రెయిన్ గ్రాండ్‌మాస్టర్ అన్నా ముజిచుక్ విజేతగా నిలిచింది. మాగ్నస్ కార్ల్‌సన్ తన హోం టర్ఫ్‌లో మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. చివరి రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగైసితో డ్రా చేసుకోవడం ద్వార 16 పాయింట్లతో టోర్నీలో అగ్రస్థానంలో నిలిచి విజేతగా నిలిచాడు. టోర్నీలో అద్భుతమై ప్రదర్శన కనబరిచిన గుకేశ్ చివరి రౌండ్‌లో అమెరికా గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానా చేతిలో ఓటమి పాలయ్యాడు. టైటిల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే కనీసం డ్రా అయినా చేసుకోవాల్సిన మ్యాచ్‌లో సమయం ఒత్తిడితో గుకేశ్ తీవ్ర తప్పిదం చేసి ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది. దీంతో గుకేశ్ 14.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఈ టోర్నీలో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్‌లలో ఒకటి గుకేశ్, కార్ల్‌సన్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో గుకేశ్ ప్రపంచ నంబర్ వన్ కార్ల్‌సన్‌ను క్లాసికల్ చెస్‌లో తొలిసారి ఓడించి సంచలనం సృష్టించాడు. ఫాబియా కరువానా గుకేశ్‌పై విజయం సాధించడం ద్వారా 15.5 పాయింట్లతో టోర్నీలో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మరో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగైసి టోర్నీలో ఐదో స్థానంలో నిలిచాడు. చివరి రౌండ్‌లో కార్ల్‌సన్‌తో డ్రా చేసుకున్నప్పటికీ.. ఆర్మాగెడాన్ గేమ్‌లో విజయం సాధించి టోర్నమెంట్‌ను మంచి నోట్‌తో ముగించాడు. ఇక మహిళల విభాగంలో ఉక్రెయిన్ గ్రాండ్‌మాస్టర్ అన్నా ముజిచుక్ 16.5 పాయింట్లతో విజేతగా నిలిచింది. భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి మూడో స్థానంలో నిలిచింది.



## స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# లెడికి విజయం

**న్యూఢిల్లీ:** తొమ్మిది సార్లు ఒలింపిక్ ఛాంపియన్ కేటీ లెడెక్కీ యుఎస్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో మరో అద్భుతమైన విజయాన్ని సాధించింది. చికాగోలో శనివారం జరిగిన 400 మీటర్ల ఫ్రీస్టైల్‌ను 3:58.56 సెకన్లలో సాధించి తన 2025 ప్రపంచ ఛాంపియన్‌షిప్ ప్రోగ్రామ్‌కు మరో ఈవెంట్‌ను జోడించింది. సింగపూర్‌లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు 800 మీటర్ల ఫ్రీలో విజయంతో ఇప్పటికే టికెట్ సంపాదించుకున్న లెడెకీ, 200 మీటర్ల మార్కులో ప్రపంచ రికార్డు వేగంతో దూసుకెళ్లింది. అంతేకాకుండా ఈ వారం 200 మీటర్ల ఫ్రీలో లెడెకీని ఒకటిరెండు ముగింపులో నడిపించిన క్లైర్ వైన్‌స్టెయిన్ కంటే 1.49 సెకన్ల ముందు చేరుకుంది. ఇక గత నెలలో ఆమె తన సొంత ప్రపంచ రికార్డు, ఇప్పటివరకు రెండవ అత్యుత్తమ 400 మీటర్ల ఫ్రీ ఈత మరియు 800 మీటర్ల ఫ్రీ ప్రపంచ రికార్డు తర్వాత చరిత్రలో రెండవ వేగవంతమైన 1,500 మీటర్ల ఫ్రీ ఈదింది. చివరి 20 మీటర్లలో కేట్ డగ్లస్ ప్రపంచ రికార్డును అధిగమించి 1:05.79 సమయంలో 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌ను గెలుచుకుంది, మూడుసార్లు ఒలింపిక్ బంగారు పతక విజేత కింగ్ 1:06.02 సమయంలో రెండవ స్థానంలో నిలిచింది. ప్రపంచ రికార్డు కలిగిన రీగన్ స్మిత్ మహిళల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌ను గెలుచుకుంది, రెండవ ల్యాప్‌లో కాథరిన్ బెర్కాఫ్‌ను 57.69 సెకన్లలో అధిగమించింది. మూడు రన్నరప్ స్థానాల్లో నిలిచిన తర్వాత స్మిత్ ఈ వారంలో తన మొదటి విజయాన్ని సాధించింది, బెర్కాఫ్ 58.13 సెకన్లలో రెండవ స్థానంలో నిలిచింది.



## ఫ్రెంచ్ ఓపెన్‌లో..

# ముగిసిన జకోవిచ్ పోరాటం

### ఫైనల్స్‌కు సిన్నర్

**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ ఫేవరెట్లలో ఒకడైన నొవాక్ జకోవిచ్ పోరాటం సెమీ ఫైనల్లోనే ముగిసింది. శనివారం ఉత్కంఠగా సాగిన పోరులో మట్టి కోర్టులో మరో ట్రోఫీ గెలవాలనుకున్న అతడి కలను ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ కల్లలు చేశాడు. కెరియర్లో అత్యధిక గ్రాండ్‌స్లామ్స్‌తో చరిత్ర సృష్టించిన జకోకు సిన్నర్ చెక్ పెట్టాడు. సెర్బియా వీరుడికి చుక్కలు చూపిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లాడీ వరల్డ్ నంబర్ 1. తద్వారా ఓపెన్ ఎరాలో ఈ మెగా టోర్నీ తుది పోరుకు అర్హత సాధించిన రెండో ఇటాలియన్‌గా సిన్నర్ రికార్డు నెలకొల్పాడు. మాజీ వరల్డ్ నంబర్ 1 జకోవిచ్ మరో గ్రాండ్‌స్లామ్ ఆశలపై సిన్నర్ నీళ్లు చల్లాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో టైటిల్ దిశగా సాగుతున్న అతడిని సెమీస్‌లో ఇంటికి పంపాడీ యంగ్‌స్టర్. నువ్వానేన్నా అన్నట్టు సాగిన పోరులో ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా జకోపై పైచేయి సాధించాడీ ఇటలీ సెన్సేషన్. తొలి సెట్ కోల్పోయినప్పటికీ కంగారు పడకుండా.. తన మార్క్ ఆటతో విరుచుకుపడ్డాడు సిన్నర్. బలమైన ఏస్‌లు, పదునైన సర్వ్‌లతో చెలరేగి వరుసగా రెండు సెట్లను 7-5, 7-5 తో గెలుపొందిన అతడు మ్యాచ్ విజేతగా నిలిచాడు. జకో అత్యుత్తమైన ఆటగాడు. అతడిని ఓడించాలంటే సర్వ శక్తులు ఒడ్డాల్సిందే. అందుకే సెమీస్‌లో నేను నా బెస్ట్ గేమ్ ఆడాను. మానసికంగా బలంగా ఉండడంతో పాటు ప్రతి పాయింట్ గెలవాలనే ఉద్దేశంతో ఆడాను. అంతేకాదు జకోకు కౌంటర్ అటాక్ ఇవ్వడం చాలా ముఖ్యం. అది సాధ్యమవ్వాలంటే శ్రద్ధగా ఉండాలి. సో.. సెమీస్‌లో నేను అదే చేశాన్న అని మ్యాచ్ అనంతరం సిన్నర్ తెలిపాడు. టైటిల్ పోరులో అతడు డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ ఢీకొట్టనున్నాడు.



# భారత్ టీం ఫైనల్

## టీమిండియా కెప్టెన్‌గా గిల్

## బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌కు కూర్పు

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఆగస్టులో భారత్, బంగ్లాదేశ్ మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. 2022 తర్వాత టీం ఇండియా తొలిసారి బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటన భారత్ కూడా ప్రత్యేకమైనది. 2022 ప్రారంభంలో, వన్డే సిరీస్ ఆడటానికి బంగ్లాదేశ్ చేరుకున్న టీం ఇండియా ఘోర పరాజయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. అప్పటి కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వంలో, భారతదేశం 1-2 తేడాతో సిరీస్‌ను కోల్పోవలసి వచ్చింది. దీనికి ప్రతీకారం తీర్చుకోవడానికి భారతదేశానికి సువర్ణావకాశం ఉంది. ఈ ఏడాది వన్డే సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమవుతుండగా, రెండో వన్డే అదే నెల 20న మొదలై చివరి వన్డే 23న జరుగుతుంది. ఈ వన్డే సిరీస్ ముగిసిన తర్వాత టీ20 సిరీస్ జరగనుంది. ఇక ఈ పర్యటన కోసం, భారత జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ యువ ఆటగాళ్లపై ఫోకస్ చేస్తున్నాడు. రోహిత్ శర్మ లేకపోవడంతో, ఈ పర్యటనలో భారత్‌కు కొత్త కెప్టెన్ కూడా రావొచ్చు. ఈ సిరీస్ కోసం టీం ఇండియా శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో మైదానంలోకి దిగవచ్చు. వాస్తవానికి, శుభ్‌మాన్ ఇటీవల టెస్ట్ జట్టుకు రెగ్యులర్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. గిల్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న టీం ఇండియాకు వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. అదే సమయంలో, గత ఏడాది కాలంగా కెప్టెన్‌గా ఉన్న శ్రేయాస్ అయ్యర్‌కు బంగ్లాదేశ్ పర్యటనలో కూడా పెద్ద బాధ్యత లభించే అవకాశం ఉంది. దీని అర్థం బీసీసీఐ కూడా గిల్‌ను భారత తదుపరి వన్డే కెప్టెన్‌గా పరిశీలిస్తోంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ పర్యటనలో తన కెప్టెన్సీ నైపుణ్యాలను ప్రదర్శించడానికి అతనికి అవకాశం ఇవ్వవచ్చు. దీంతో పాటు, బోర్డు శ్రేయాస్ అయ్యర్‌కు కీలక బాధ్యతను కూడా ఇవ్వవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా భారత జట్టులో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ పాత్ర చాలా ముఖ్యమైనది. శుభ్‌మాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహించనున్న రోహిత్ శర్మ లేకపోవడంతో, వైస్ కెప్టెన్సీ బాధ్యతను శ్రేయాస్ అయ్యర్ భుజాలపై మోపవచ్చు. దేశవాళీ క్రికెట్‌లో అయ్యర్ ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్‌లో ఉన్నప్పుడు, ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ప్రత్యేకత ఏమిటంటే అయ్యర్ 2024లో కేకేఆర్ తరపున టైటిల్ గెలుచుకున్నాడు. పంజాబ్, ఢిల్లీని ఫైనల్స్‌కు చేరేలా చేశాడు. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, ముఖేష్ కుమార్, అక్షర్ పటేల్, దిగ్వేజ్ రతి, అర్షదీప్ సింగ్‌లను దాదాపు ఖరారు చేశారు.




## తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్‌లో తొలి రోజు

# భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు


### పసిడితో మెరిసిన పూజ, అబూబకర్, జ్యోతి, షిర్సే

**న్యూఢిల్లీ:** తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్ 2025 తొలి రోజు భారత్ అథ్లెట్లు 4 స్వర్ణ పతకాలను సాధించారు. మహిళల 1500 మీటర్ల ఈవెంట్‌లో పూజా స్వర్ణం సాధించడం ద్వారా భారతదేశం తరపున ఖాతా తెరిచింది. శనివారం జరిగిన తైవాన్ ఓపెన్ తొలి రోజు శనివారం జరిగిన ఈ పోటీల్లో ఆమె 4:11.65 సమయంలో పోడియంపై అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గత నెలలో, దక్షిణ కొరియాలోని గుమిలో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఇదే ఈవెంట్‌లో 4:10.83 సమయంతో రజతం గెలుచుకుంది. 22 ఏళ్ల ఆమె పోటీలో 800 మీటర్ల రేసులో కాంస్యం కూడా గెలుచుకుంది. అలాగే పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబకర్ తన మూడవ ప్రయత్నంలో 16.21 మీటర్ల దూరం దూకి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ ఈవెంట్‌లో భారతదేశం తన రెండవ స్వర్ణాన్ని గెలుచుకుంది. ఇక స్ప్రింట్ హార్డిల్స్ నుండి భారతదేశం మరో రెండు బంగారు పతకాలను జోడించింది. మహిళల 100 మీటర్ల హార్డిల్స్ ఈవెంట్‌ను యర్రాజీ జ్యోతి 12.99 సెకన్ల సమయంతో గెలుచుకుంది. భారత హార్డిలర్ రెండవ స్థానంలో వెనుకబడి ఫైనల్ హార్డిల్‌లోకి వెళ్ళిన తర్వాత, విజయం సాధించడానికి తీరని ఫైనల్ పుష్‌పై ఆధారపడింది. అలాగే పురుషుల 110 మీటర్ల హార్డిల్స్ రేసులో తేజస్ షిర్సే సీజన్‌లో అత్యుత్తమ సమయం 13.52 సెకన్లతో స్వర్ణం గెలుచుకోవడం ద్వారా డబుల్ సాధించాడు. రేసులో ఎక్కువ భాగం అతను నియంత్రణలో ఉన్నాడు. మరియు చివరి హార్డిల్‌ను క్లిప్ చేయకపోతే మెరుగైన సమయాన్ని నమోదు చేసుకునేవాడు. కాగా భారత పురుషులు మరియు మహిళల 4100 మీటర్ల రిలే జట్లు ఈ రోజు తరువాత పోటీపడతాయి.

# వాణిజ్యం

# ఐసిటికి గురుదక్షిణగా ముఖేష్ అంబానీ రూ.151 కోట్లు విరాళం

**ముంబై, జూన్ 7:** భారతదేశం, ఆసియాలో అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐసిటి)కి రూ.151 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఇది చరిత్రలో ఇది అతిపెద్ద విరాళం. దేశంలోని అత్యంత విలువైన కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఈ సంస్థ నుండి చదువుకున్నారు. గతంలో యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (యుడిసిటి) అని పిలిచేవారు. దీనిని 1933లో బొంబాయి విశ్వవిద్యాలయం స్థాపించింది. 2008లో దీనికి ఐసీటీ అని పేరు మార్చారు. డీమ్డ్ యూనివర్సిటీ హోదా ఇచ్చారు. అనితా పాటిల్ రాసిన 'ది డివైన్ సైంటిస్ట్' పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా అంబానీ ఐసిటికి ఈ విరాళాన్ని ప్రకటించారు. ఈ పుస్తకం పద్మ విభూషణ్ ప్రొఫెసర్ మన్ మోహన్ శర్మ జీవితం ఆధారంగా రూపొందించారు. చాలా మంది ఆయనను భారతీయ కెమికల్ ఇంజనీరింగ్‌లో గొప్ప గురువుగా భావిస్తారు. గురుదక్షిణ గురించి మాట్లాడుతూ, శర్మ అభ్యర్థన మేరకు అంబానీ ఐసీటీకి రూ.151 కోట్లు విరాళంగా ఇస్తానని ప్రకటించారు. వారు మాకు ఏదైనా చెప్పినప్పుడు, మేము వింటామని అన్నారు. ముఖేష్ మీరు ఐసీటీ కోసం పెద్దగా ఏదైనా చేయాలి అని, అది ప్రొఫెసర్ శర్మ కోసం అని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను అని అంబానీ అన్నారు. యుడిసిటి క్యాంపస్‌ను సందర్శించడం ఎల్లప్పుడూ ఒక పవిత్ర ఆలయాన్ని సందర్శించినట్లు అనిపిస్తుందని అంబానీ అన్నారు. ప్రొఫెసర్ శర్మ, నేను మిమ్మల్ని నా అత్యంత



గౌరవనీయమైన గురువుగా, నా మార్గదర్శిగా, ప్రేరణకు మూలంగా భావిస్తాను.. శర్మ లాంటి గొప్ప వ్యక్తి జీవితాన్ని రాయడం చాలా కష్టమైన పని అని పాటిల్‌ను కూడా ప్రశంసించారు అంబానీ. తాను ఐఐటి - బొంబాయి కంటే యుడిసిటిని ఎంచుకున్నాను అని అంబానీ గుర్తు చేసుకున్నారు.

# ఆరు దేశాల్లో వాట్సాప్ బ్యాన్



**ముంబై, జూన్ 7:** వాట్సాప్ ఇప్పుడు బాగా ప్రాచుర్యం పొందిన ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌గా మారింది. దీనికి పరిచయం అవసరం లేదు. ప్రతిరోజూలక్షలాది మంది యాక్టివ్ యూజర్లు ఈ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు ఎక్కువగా ఉపయోగించే యాప్‌లలో వాట్సాప్ ఒకటి. కానీ వాట్సాప్ ఉపయోగించే చాలా మందికి వాట్సాప్ లాక్ చేయబడిన లేదా నిషేధించబడిన 6 దేశాల గురించి కూడా తెలియదు? ఈ దేశాలు వాట్సాప్‌ను నిషేధించాయి. ప్రపంచంలోని చాలా దేశాలలో వాట్సాప్ ఉపయోగిస్తున్నాయి. కానీ కొన్ని దేశాలు దీనిని నిషేధించాయి. చైనా, ఇరాన్, సిరియా, ఉత్తర కొరియా, ఖతార్, యుఎఇ వంటి దేశాలలో వాట్సాప్ పనిచేయదు. **చైనా:** విస్తృతమైన ఇంటర్నెట్ నియంత్రణలో భాగంగా వాట్సాప్‌ను నిషేధించారు. డేటా విధానాలతో మెరుగ్గా పనిచేసే స్థానికంగా అభివృద్ధి చేయబడిన యాప్‌లను ప్రభుత్వం ఇష్టపడుతుంది. **ఉత్తర కొరియా:** ఉత్తర కొరియాలో ఇంటర్నెట్ చాలా పరిమితం చేయబడింది. చాలా మంది పౌరులకు ఇంటర్నెట్ అందుబాటులో ఉండదు. ఉన్నత స్థాయి అధికారులు మాత్రమే ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తారు. మరికొందరు క్వాంగ్‌మ్యోంగ్ అనే ఇంట్రానెట్‌ను ఉపయోగించాలి. **ఇరాన్:** వాట్సాప్ పై ఇరాన్ వైఖరి కాలక్రమేణా మారిపోయింది. రాజకీయ అశాంతి సమయంలో దీనిని నిషేధించారు. ఇటీవలి నివేదికలు ఆంక్షలు కొంతవరకు సడలింపు ఉన్నట్లు సూచిస్తున్నాయి. కానీ వినియోగదారులు ఇప్పటికీ ప్లాట్‌ఫామ్‌ను యాక్సెస్ చేయడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వాట్సాప్‌ను ఉపయోగించడానికి వినియోగదారులు జుశివిలపై ఆధారపడాలి. **యుఎఇ:** వాట్సాప్ మెసేజింగ్ యుఎఇలో పనిచేస్తుంది. కానీ వాయిస్, వీడియో కాలింగ్ ఫీచర్లు పరిమితంగా చేసింది. ఈ నిర్ణయం ఆ దేశ టెలికమ్యూనికేషన్ విధానాలు, స్థానిక నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ లైసెన్స్ పొందిన యాప్‌లకు సంబంధించినది. **సిరియా:** సిరియా వాట్సాప్ వంటి ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ సాధనాలను నిషేధించింది. **ఖతార్:** ఖతార్‌లో వాట్సాప్ వాయిస్, వీడియో కాలింగ్ ఫీచర్లు పరిమితంగా ఉన్నాయి.


# రికార్డుస్థాయిలో వెండి పరుగులు



**ముంబై, జూన్ 7:** ఇటీవల ఎంసీఎక్స్‌లో వెండి ధరలు రికార్డు గరిష్టాన్ని తాకాయి. దాదాపు 3.5 శాతం పెరిగి కిలోకు రూ. 1,05,000కు చేరుకున్నాయి, అయితే ప్రపంచ ధరలు 12 సంవత్సరాల గరిష్ట స్థాయి అయిన ఔన్సుకు 34.90 డాలర్లకు చేరుకున్నాయి. బలమైన పెట్టుబడిదారుల డిమాండ్, బలహీన పడుతున్న డాలర్, పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఈవీ, సౌర రంగాల నుంచి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ ఈ స్థాయి పెరుగుదలకు కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. జూన్ ప్రారంభంలో బంగారంతో పాటు వెండి కూడా ప్రధాన సాంకేతిక నిరోధక స్థాయిలను అధిగమించడంతో మార్కెట్ సెంటిమెంట్‌లో మార్పు కనిపించిందని వివరిస్తున్నారు. రెండు సంవత్సరాల తర్వాత యూఎస్ డాలర్ కనిష్ట స్థాయికి చేరుకోవడంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పునరుద్ధరించిన వాణిజ్య యుద్ధ ఆందోళనలు కూడా విలువైన లోహాల ర్యాలీకి ఆజ్యం పోస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. బంగారంవెండి నిష్పత్తి 107 నుంచి 95కి బాగా పడిపోయిందని బలమైన వృద్ధి సామర్థ్యంతో సాపేక్షంగా తక్కువ విలువ కలిగిన ఆస్తిగా బంగారం కంటే వెండికి పెట్టుబడిదారులు ప్రాధాన్యత పెరుగుతున్నట్లు సూచిస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వెండి ధరలు దీపావళి నాటికి రూ.1,20,000 చేరుకోవచ్చుని వివరిస్తున్నారు. ఆర్థిక అనిశ్చితి పెరగడం, సేవల రంగంలో సంకోచం, మార్చి 2023 తర్వాత అత్యంత నెమ్మదిగా ప్రైవేట్ ఉద్యోగాల వృద్ధి వంటి కారణాలు నేపథ్యంలో గురువారం బంగారం ధరలు కూడా పెరిగాయి. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.91,300 మరియు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.99,600 వద్ద ఉంది. మూడు శాతం జీఎస్టీతో బంగారం ధరలు ముంబైలో 10 గ్రాములకు రూ.1 లక్షను తిరిగి చేరుకుని రూ.1,02,588 వద్ద ఉన్నాయి. గత కొన్ని నెలల్లో అద్భుతమైన పురోగతి తర్వాత బంగారం ధరలు రాబోయే రెండు నెలల్లో 1215 తగ్గవచ్చని వివరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి పెట్టుబడుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

# చోక్సీ బ్యాంకు ఖాతాలను అటాచ్ చేయాలి: సెబి ఆదేశాలు

**ముంబై, జూన్ 7:** గీతాంజలి జెమ్స్ షేర్లలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనలను ఉల్లంఘించిన కేసులో మొత్తం రూ.2.1 కోట్ల బకాయిలను తిరిగి పొందడానికి సెబి కీలక చర్యలు తీసుకుంది. ఆర్థికనేరగాడు, పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బ్యాంకుఖాతాలు, షేర్లు, మ్యూచువల్ ఫండ్ హోల్డింగ్‌లను అటాచ్ చేయాలని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఆదేశించింది. గత నెలలో 15 రోజుల్లోపు చెల్లింపుచేయకపోతే ఆస్తులతోపాటు బ్యాంకు ఖాతాలను అటాచ్ చేస్తామని చోక్సీకి జారీ చేసిన డిమాండ్ నోటీసుల ఆధారంగా సెబి తాజా చర్యలు తీసుకుంది. గీతాంజలి జెమ్స్ లిమిటెడ్ షేర్లలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనలను ఉల్లంఘించిన కేసులో 2022, జనవరిలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) విధించిన జరిమానాను చోక్సీ చెల్లించకపోవడంతో డిమాండ్ నోటీసులు పంపింది. తాజా నోటీసుల్లో పెండింగ్‌లో ఉన్న రూ.2.1 కోట్ల బకాయిలలో రూ.1.5 కోట్లు జరిమానా, రూ.60 లక్షలు వడ్డీ అని సెబి తెలిపింది. కాగా గీతాంజలి జెమ్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ప్రమోటర్ గ్రూప్‌లో భాగమైన మెహుల్ చోక్సీ, నీరవ్ మోడీకి మామ. ఇద్దరూ ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.14వేల కోట్లకుపైగా మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2018 ప్రారంభంలో పిఎన్‌బి కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత చోక్సీ, మోడీ ఇద్దరూ భారత్ నుంచి పారిపోయారు. మెహుల్ చోక్సీ నుంచి బకాయిలను తిరిగి పొందడానికి, సెబి అన్ని బ్యాంకులు, డిపాజిటరీలు, మ్యూచువల్ ఫండ్‌లను చోక్సీ ఖాతాల నుంచి ఎటువంటి డెబిట్‌ను అనుమతించవద్దనికోరింది. అయితే క్రెడిట్‌లను అనుమతిచ్చింది. ఇంకా డిపాజిటర్ వద్ద ఉన్న అన్ని ఖాతాలను, లాకర్లను అటాచ్ చేయాలని సెబి బ్యాంకులను స్పష్టం చేసింది.



# ఇన్ఫోసిస్‌కు జిఎస్‌టి నుంచి క్లీన్ చిట్

**ముంబై, జూన్ 7:** దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్‌కు భారీ ఊరట లభించింది. రూ.32,403 కోట్ల జీఎస్టీ నోటీసుకు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ నుంచి క్లీన్ చిట్ వచ్చింది. ఈ విషయాన్ని ఇన్ఫోసిస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 201819 నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ప్రీ షో కాజ్ నోటీసు ప్రొసీడింగ్స్‌ను మూసివేస్తున్నట్లు డీజీజీఐ నుంచి తమకు సమాచారం అందినట్లు పేర్కొంది. 2017 నుంచి 2022 మధ్య ఇన్ఫోసిస్ విదేశీ శాఖల్లో జరిగిన వ్యయాలకు సంబంధించి రూ.32,403 కోట్ల జీఎస్టీ నోటీసు 2024 జులైలో ఇన్ఫోసిస్ అందుకుంది. ఈ ప్రీషోకాజ్ నోటీసును కర్ణాటక రాష్ట్ర జీఎస్టీ అధికారులు జారీ చేశారు. విదేశీ శాఖల నుంచి దిగుమతి చేసుకున్న సేవలపై రివర్స్ ఛార్జ్ మెకానిజం కింద ఈ నోటీసు పంపారు. ఈ మొత్తం 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయంలో 85 శాతానికి సమానం. డీజీజీఐ జారీ చేసిన నోటీసులపై ఇన్ఫోసిస్ అప్పట్లోనే స్పందించింది. గతంలో తమపై ఉన్న అన్ని జీఎస్టీ బాకీలను చెల్లించామని, కేంద్ర, రాష్ట్ర నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నట్లు తెలిపింది. తాజాగా ఈ నోటీసుకు సంబంధించి ప్రొసీడింగ్స్‌ను మూసివేసినట్లు డీజీజీఐ వెల్లడించడంతో ఆ మేర ఇన్ఫోసిస్‌కు ఊరట లభించింది.




# నార్వే ప్రభుత్వం పౌరులకు నిరుద్యోగ భత్యం

**న్యూఢిల్లీ, జూన్ 7:** ప్రపంచంలోని అనేక దేశాల విధానాలు వారి పౌరులకు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. నార్వేలో అలాంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అమలు అవుతోంది. ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే, అతను ఖాళీగా కూర్చోవలసిన అవసరం లేదు. నార్వే ప్రభుత్వం అటువంటి నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ఎటువంటి ఒత్తిడి లేకుండా వారి తదుపరి ఉద్యోగాన్ని వెతుక్కోవచ్చు. నివేదికల ప్రకారం.. నార్వేజియన్ ప్రభుత్వం తన పౌరులకు నిరుద్యోగ భత్యం, అంటే నిరుద్యోగ భృతిని అందిస్తుంది. దీని అర్థం ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే వారు ప్రతి నెలా ప్రభుత్వం నుండి నిర్ణీత మొత్తంలో డబ్బును అందుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తికి మరొక ఉద్యోగం దొరికే వరకు లేదా ఒక నిర్దిష్ట కాలపరిమితి పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుంది. మీరు మీ మునుపటి ఉద్యోగంలో రూ.లక్ష పొందుతూ ఉంటే నిరుద్యోగంలో కూడా మీరు ప్రభుత్వం నుండి దాదాపురూ.62,000 పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని షరతులు ఉన్నాయి. ఆ వ్యక్తి గత 12 నెలల్లో కనీసం స్థిర ఆదాయాన్ని సంపాదించి ఉండాలి. అతను తన స్వంత ఇష్టానుసారం తన ఉద్యోగాన్ని వదిలి వెళ్ళకూడదు. ఆ వ్యక్తి నిరంతరం కొత్త ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండాలి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.